LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,196 | పేజీలు -12 | మంగళవారం - 11 - ఆగష్టు - 2026 | వెల రూ.2/-

### మెడికో ప్రియాంక మృతి.. నిందితులను కఠినంగా శిక్షించాలన్న తెలంగాణ ప్రభుత్వం



రాజమండ్రిలో కారు ప్రమాదంలో గాయపడిన మెడికో ప్రియాంక మృతి

నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసిన తెలంగాణ

2లో

# రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలి

## రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా జీవించాలి

- దివ్యమైన ఆధ్యాత్మిక వాతావరణంలో కృష్ణా, గోదావరి పరీవాహక ప్రాంతాల్లో సమృద్ధిగా వర్షాలు కురవాలి
- "రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలి. కృష్ణా గోదావరి నదులు నిండుగా ప్రవహించాలి
- వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఎల్ నినో కారణంగా రాష్ట్రంలో ఈసారి వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది



హైదరాబాద్: రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలని దేవీదేవతలను వేడుకుంటూ ప్రభుత్వం నిర్వహించిన మహా వరుణయాగం వేదపండితుల మంత్రోచ్ఛారణలు, వైదిక క్రతువుల మధ్య శాస్త్రోక్తంగా, భక్తిశ్రద్ధలతో సంపూర్ణమైంది. నాగార్జునసాగర్‌లోని విజయ్ విహారం వద్ద కృష్ణా నది ఒడ్డున నిర్వహించిన ఈ పవిత్ర వరుణ యాగంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొని మిగతా 2 లో



2లో

### తమిళ గీతానికే తొలి ప్రాధాన్యం: కేంద్రం ఆదేశాలపై విజయ్ ప్రభుత్వం సంచలన తీర్మానం

- తమిళనాడులో అధికారిక కార్యక్రమాలపై కీలక తీర్మానం
- ఇకపై మొదట రాష్ట్ర గీతం 'తమిళ తాయ్ వాళ్తు'నే ఆలపించాలి
- అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించిన ప్రభుత్వం
- తొలి స్థానం ఇవ్వడం తమ హక్కు అని స్పష్టం చేసిన సీఎం విజయ్
- కేంద్రం మార్గదర్శకాల నేపథ్యంలో ప్రాధాన్యం సంతరించుకున్న తీర్మానం



### నాగార్జునసాగర్‌లో వైభవంగా ప్రారంభమైన 'మహా వరుణ యాగం' పాల్గొన్న మంత్రి ఉత్తమ్ దంపతులు

- విస్తారంగా వర్షాలు కురవాలని తెలంగాణ ప్రభుత్వం వరుణయాగం
- 108 మంది వేద పండితులు, రుత్వికుల ఆధ్వర్యంలో యాగం
- పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం రేవంత్ రెడ్డి

2లో

### 6 వేల కిలోమీటర్లు ప్రయాణించి చైనాను తాకిన ప్రచండ టైఫూన్ 'డాల్ఫిన్'...



2లో

#### 10 లక్షల మందికి పైగా తరలింపు

తూర్పు చైనాను అతలాకుతలం చేస్తున్న డాల్ఫిన్ టైఫూన్

10 లక్షల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు

'ఆ పేరుతోనే తలనొప్పి'.. ప్రధాని మోదీని

### కడుపుబ్బా నవ్వించిన బాక్సర్ నరేందర్..!



2లో

#### ప్రధాని మోదీని కలిసిన బాక్సర్ నరేందర్ బెర్వాల్

2015 మిలిటరీ గేమ్స్ నాటి ఓ ఘటనను పంచుకున్న నరేందర్

పాక్ బాక్సర్‌ను ఓడించిన తర్వాత జరిగిన సరదా సంభాషణ

'నరేంద్ర' అనే పేరుపై పాక్ బాక్సర్ చేసిన ఫన్నీ కామెంట్

ఈ కథ విని ప్రధాని మోదీ పగలబడి నవ్విన వైనం



2లో

### ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు

- పెద్ది సుదర్శన్ రెడ్డి సంస్మరణ సభలో కేటీఆర్
- దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డికి కేటీఆర్ నివాళి



2లో

### విద్యార్థుల నిరసనలపై అమిత్ షా మాట్లాడతారు.. పార్లమెంట్‌లో కేంద్రం హామీ

విద్యార్థులపై పోలీసుల చర్యపై పార్లమెంట్‌లో మాట్లాడనున్న అమిత్ షా

ఈ అంశంపై పూర్తిస్థాయి చర్చకు సిద్ధమైనట్లు ప్రభుత్వం ప్రకటన

ప్రతిపక్షాలు గందరగోళం చేయొద్దని రిజిజు విజ్ఞప్తి

జూన్ 20న ఢిల్లీలో విద్యార్థుల నిరసన

వారిపై పోలీసుల చర్యలను తీవ్రంగా తప్పుబట్టిన ప్రతిపక్షాలు

# నా రాజకీయ జీవితంలో ఇంత దౌర్భాగ్యపు పార్టీని చూడలేదు

## భూ కబ్జాదారుల పెత్తనానికి చరమగీతం పాడతామని హామీ

- కైకలూరులో భూ హక్కు పత్రాలు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు
- వైసీపీ ఒక గొడ్డలి పార్టీ అని, రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తోందని తీవ్ర విమర్శ
- గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను ఉపేక్షించేది లేదని, పోలీసులపై దాడులు సహించబోమని హెచ్చరిక
- ఆక్వా రైతులకు రూ.1.50కే విద్యుత్ అందిస్తామని, 10 ఎకరాల నిబంధన రద్దు చేశామని ప్రకటన



అమరావతి: రాష్ట్రంలో గొడ్డలి పార్టీ అరాచకాలకు, గంజాయి బ్యాచ్‌ల ఆగడాలకు శాశ్వతంగా చరమగీతం పాడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. దశాబ్దాలుగా నలుగుతున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో తాము పనిచేస్తుంటే, ప్రతిపక్ష వైసీపీ మాత్రం శాంతిభద్రతలకు విఘాతం కలిగించి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తోందని ఆయన మండిపడ్డారు. సోమవారం ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలోని మిగతా 2 లో



2లో

### పండుగల ముందు పసిడికి రెక్కలు.. భారీగా పెరిగిన ధరలు

- పండుగల సీజన్ ముందు భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు
- ఎంసీఎక్స్‌లో బంగారం ఫ్యూచర్స్ రూ.1,100కు పైగా పెరుగుదల
- వెండి ఫ్యూచర్స్ రూ.3,700కు పైగా ఎగబాకిన వైనం
- పెరిగిన కొనుగోళ్ల డిమాండ్, అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావం
- ధరల పెరుగుదల కొనసాగవచ్చని మార్కెట్ నిపుణుల అంచనా



### 22-ఏ సమస్యకు తక్షణ పరిష్కారం.. 830 కుటుంబాలకు సీఎం చంద్రబాబు ఊరట

వమైన భూ సమస్యకు ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణ పరిష్కారం చూపారు. సోమవారం ఆయన ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం పరిధిలోని కలిదిండిలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమం కోసం విచ్చేశారు. ఈ సందర్భంగా, తమ భూములు 22-ఏ నిషేధిత జాబితాలో చేరడంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు రైతులు, మాజీ సైనికులు సీఎం దృష్టికి తీసుకురాగా, వాటిని తక్షణమే ఆ జాబితా నుంచి తొలగించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే, సోమవారం కలిదిండి తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన మిగతా 2 లో

# మీ గెలుపు భావితరాలకు స్ఫూర్తి.. కామన్వెల్త్ విజేతలతో ప్రధాని మోదీ

## గ్లాస్గో కామన్వెల్త్ గేమ్స్ పతక విజేతలతో ప్రధాని మోదీ భేటీ

- మీ విజయాలు భావితరాలకు గొప్ప స్ఫూర్తి అని ప్రశంస
- రెజ్లింగ్, షూటింగ్ వంటివి లేకున్నా 39 పతకాలు సాధించిన భారత్
- బాక్సింగ్‌లో 7 స్వర్ణాలతో చరిత్ర సృష్టించిన భారత బాక్సర్లు
- జూడోలో తొలిసారి స్వర్ణాలు సాధించి చారిత్రాత్మక విజయం





ఢిల్లీ: గ్లాస్గోలో జరిగిన కామన్వెల్త్ గేమ్స్ 2026లో అద్భుత ప్రదర్శన కనబరిచిన భారత పతక విజేతలను ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. నిన్న తన నివాసంలో అథ్లెట్లతో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన, వారి విజయాలు దేశానికి గర్వకారణమని, రాబోయే తరాలకు మిగతా 2 లో

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# నా రాజకీయ జీవితంలో ఇంత దౌర్భాగ్యపు పార్టీని చూడలేదు: సీఎం చంద్రబాబు

అమరావతి: రాష్ట్రంలో గొడ్డలి పార్టీ అరాచకాలకు, గంజాయి బ్యాచ్‌ల ఆగడాలకు శాశ్వతంగా చరమగీతం పాడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. దశాబ్దాలుగా నలుగుతున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో తాము పనిచేస్తుంటే, ప్రతిపక్ష వైసీపీ మాత్రం శాంతిభద్రతలకు విఘాతం కలిగించి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తోందని ఆయన మండిపడ్డారు. సోమవారం ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలోని కలిదిండిలో నిర్వహించిన భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రతిపక్షంపై నిప్పులు చెరిగారు.

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రతి నెల 9వ తేదీన భూ సమస్యల పరిష్కారంపై సమీక్ష నిర్వహించి, నేరుగా ప్రజల వద్దకే వచ్చి పట్టాలు అందిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ఇప్పటివరకు 7,450 గ్రామాల్లో 32 లక్షల మందికి పైగా రైతులకు అత్యాధునిక భద్రతా ఫీచర్లతో, బ్లాక్‌చైన్ టెక్నాలజీతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలు అందించామని వెల్లడించారు. గత ప్రభుత్వం తమకు ఇష్టం లేని వారి భూములను 22-ఏ జాబితాలో చేర్చి, వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు. తమ ప్రభుత్వం ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 41 వేల ఎకరాలను 22-ఏ నుంచి విముక్తి చేసి 25 వేల మంది రైతులకు న్యాయం చేసిందని తెలిపారు. కైకలూరులోనే సుమారు 2,838 ఎకరాలను 1,848 మంది రైతులకు అప్పగించామని చెప్పారు. "మీ భూమిపై మీకే హక్కు ఉండాలి. వేరేవాళ్ల పెత్తనం గానీ, వారి ఫొటోలు గానీ ఉండటానికి వీల్లేదు. ఈ సమస్యను పరిష్కరించే వరకు నేను నిద్రపోను," అని చంద్రబాబు స్పష్టం చేశారు.

గొడ్డలి పార్టీపై నిప్పులు

గతంలో తాను నక్సలిజం, ఫ్యాక్షనిజం, మత ఘర్షణలను ఉక్కుపాదంతో అణచివేశానని గుర్తుచేసిన చంద్రబాబు, ఇప్పుడు రాష్ట్రానికి "గొడ్డలి పార్టీ" రూపంలో కొత్త ముప్పు వచ్చిందని అన్నారు. "నా 48 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి దౌర్భాగ్యపు పార్టీని చూడలేదు. బాబాయ్‌ను గొడ్డలితో నరికి చంపి, ఆ నెపాన్ని నాపై వేయాలని చూశారు. 'నారాసుర రక్త చరిత్ర' అంటూ నాపైనే కథనాలు రాయించారు. నేను రౌడీలకు సింహస్వప్నం కానీ, నేను రౌడీయిజం చేయను. హత్య చేసినవాడు కూడా అదే విధంగా పోతాడనేది నా సిద్ధాంతం" అని ఉద్వేగంగా ప్రసంగించారు.

గత ఐదేళ్లలో గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్‌లు పెట్రేగిపోయాయని, ఇప్పుడు కూడా పోలీసులపై దాడులు చేస్తూ, రోడ్లపై విన్యాసాలు చేస్తూ శాంతిభద్రతలకు సవాల్ విసురుతున్నారని మండిపడ్డారు. శ్రీకాకుళంలో బందోబస్తుకు వెళ్లిన ఒక మహిళా పోలీస్ అధికారిణిపై వైసీపీ శ్రేణులు దాడి చేసి, అసభ్యంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండించారు. "ప్రజలను కాపాడే పోలీసులకే రక్షణ లేకపోతే, రాష్ట్రంలోని ఆడబిడ్డల పరిస్థితి ఏంటి? ఇలాంటి అరాచకాలను చూస్తూ ఊరుకోవాలా?" అని ప్రశ్నించారు.

మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన వారిని అభినందించాల్సింది పోయి, నీట్ కుంభకోణంతో ముడిపెట్టి ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్నారని, దీనికి నిరసనగా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులే రోడ్లపైకి వచ్చి వైసీపీకి బుద్ధి చెప్పడం శుభపరిణామమని అన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే మా అజెండా

ఎన్డీయే ప్రభుత్వం డబుల్ ఇంజన్ సర్కార్‌గా సూపర్ స్పీడ్‌తో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని చంద్రబాబు తెలిపారు. ఆక్వా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం, జోన్, నాన్-జోన్, 10 ఎకరాల పరిమితి అనే తేడా లేకుండా అందరికీ యూనిట్ కరెంటును రూ.1.50కే అందిస్తామని, దీనికోసం రూ.1150 కోట్లు ఖర్చయినా వెనుకాడబోమని ప్రకటించారు. కైకలూరు నియోజకవర్గ తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.36 కోట్లు మంజూరు చేశామని, వీలైనంత త్వరగా సిమెంట్ రోడ్లు నిర్మించి శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.

సభా వేదికపైనే వివిధ శాఖల అధికారుల పనితీరును ఐవీఆర్ఎస్ డేటా ఆధారంగా సమీక్షించడం ద్వారా పాలనలో పారదర్శకతకు, జవాబుదారీతనానికి పెద్దపీట వేస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. బాగా పనిచేసిన వారిని అభినందించి, వెనుకబడిన వారిని హెచ్చరించారు. "నేను కష్టపడుతున్నాను, మీరు కూడా కష్టపడాలి. ప్రజలకు సేవ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు" అని అధికారులకు స్పష్టమైన సందేశం ఇచ్చారు.

చివరగా, "ఆగస్టు 15న 80వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ పేరుతో '...అనే నేను' అంటూ దేశాభివృద్ధికి, రాష్ట్రాభివృద్ధికి పునరంకితమవుతామని సంకల్పం తీసుకోవాలి" అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మీ గెలుపు భావితరాలకు స్ఫూర్తి..
## కామన్వెల్త్ విజేతలతో ప్రధాని మోదీ

ఢిల్లీ: గ్లాస్గోలో జరిగిన కామన్వెల్త్ గేమ్స్ 2026లో అద్భుత ప్రదర్శన కనబరిచిన భారత పతక విజేతలను ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. నిన్న తన నివాసంలో అథ్లెట్లతో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన, వారి విజయాలు దేశానికి గర్వకారణమని, రాబోయే తరాలకు గొప్ప స్ఫూర్తినిస్తాయని కొనియాడారు. ఈ విజయం కేవలం క్రీడాకారులది మాత్రమే కాదని, దేశ భవిష్యత్తుకు పునాది వేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ గేమ్స్‌లో భారత్ అద్భుత ప్రతిభ కనబరిచి, మొత్తం 39 పతకాలతో నాలుగో స్థానంలో నిలిచింది. ఇందులో 13 స్వర్ణాలు, 17 రజతాలు, 9 కాంస్య పతకాలు ఉన్నాయి. రెజ్లింగ్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, హాకీ, షూటింగ్ వంటి కీలక క్రీడాంశాలు ఈసారి లేకపోయినా, భారత అథ్లెట్లు ఈ స్థాయిలో రాణించడం విశేషం. ముఖ్యంగా పారా-అథ్లెట్ల ప్రదర్శనను ప్రధాని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "మీరు కేవలం పతకాల సంఖ్యను పెంచలేదు, యావత్ తరాన్ని సిద్ధం చేశారు. పాఠశాలలకు వెళ్లి మనం చెప్పే మాటల కన్నా, మీ పతకాలు పిల్లల్లో ఎక్కువ స్ఫూర్తిని నింపుతాయి" అని అన్నారు.

బాక్సింగ్, జూడోలో చారిత్రక విజయాలు

ఈ గేమ్స్‌లో భారత బాక్సర్లు సంచలనం సృష్టించారు. ఏకంగా 7 స్వర్ణాలు, 3 రజతాలు సాధించి సత్తా చాటారు. ముఖ్యంగా మహిళా బాక్సర్ల ప్రదర్శన అత్యుత్తమంగా నిలిచింది. భారత బాక్సర్ల వీడియోలు చూసి ప్రపంచ బాక్సర్లు ఇప్పుడు మనల్ని చూసి భయపడుతున్నారని మోదీ సరదాగా వ్యాఖ్యానించారు. అలాగే, జూడోలోనూ భారత్ చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. అస్మితా డే, హర్ష్ సింగ్ స్వర్ణాలు గెలిచి కామన్వెల్త్ గేమ్స్ జూడోలో స్వర్ణం సాధించిన తొలి భారత మహిళ, పురుష అథ్లెట్లుగా రికార్డు సృష్టించారు. ఖేలో ఇండియా పథకం ద్వారా వచ్చిన ఈ క్రీడాకారులు దేశానికి గర్వకారణంగా నిలిచారని ప్రధాని అన్నారు. అథ్లెటిక్స్‌లోనూ గుల్వీర్ సింగ్ ఒకే గేమ్స్‌లో రెండు పతకాలు (10,000మీ రజతం, 5,000మీ కాంస్యం) సాధించిన తొలి భారతీయుడిగా చరిత్రకెక్కాడు.

మీరాబాయితో భావోద్వేగ క్షణాలు

ఈ సమావేశంలో వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చానుతో ప్రధాని మోదీ మాట్లాడిన సందర్భం భావోద్వేగంగా మారింది. తన కష్టాలను, పోడియంపై నిల్చున్నప్పుడు కలిగిన అనుభూతిని తలుచుకుని మీరాబాయి కంటతడి పెట్టారు. దీనికి స్పందించిన మోదీ.. "నీ కన్నీటి ప్రతి చుక్కా బంగారు పతకంతో సమానం" అని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ విజయాలు కొనసాగించాలని, మళ్లీ ఇక్కడే కలుద్దామని అథ్లెట్లకు ఆయన ధైర్యం చెప్పారు.

## రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలి

హైదరాబాద్: రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలని దేవీదేవతలను వేడుకుంటూ ప్రభుత్వం నిర్వహించిన మహా వరుణయాగం వేదపండితుల మంత్రోచ్ఛారణలు, వైదిక క్రతువుల మధ్య శాస్త్రోక్తంగా, భక్తిశ్రద్ధలతో సంపూర్ణమైంది. నాగార్జునసాగర్‌లోని విజయ్ విహారం వద్ద కృష్ణా నది ఒడ్డున నిర్వహించిన ఈ పవిత్ర వరుణ యాగంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొని రుత్వికుల మార్గదర్శకత్వంలో యాగక్రతువులను నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయ అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో 108 మంది రుత్వికులతో 11 హోమగుండాలతో వరుణదేవుని అనుగ్రహాన్ని ఆకాంక్షిస్తూ వైదిక విధానంలో హోమక్రతువులు నిర్వహించారు. ఈ పవిత్ర యాగంలో మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. దివ్యమైన ఆధ్యాత్మిక వాతావరణంలో కృష్ణా, గోదావరి పరీవాహక ప్రాంతాల్లో సమృద్ధిగా వర్షాలు కురవాలని ముఖ్యమంత్రి ప్రార్థించారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా జీవించాలన్న సంకల్పంతో ఈ వరుణ యాగం నిర్వహించామని తెలిపారు. భారతీయ సంస్కృతిలో వర్షాలు కురవాలని యాగాలు, యజ్ఞాలు, పూజలు నిర్వహించడం పూర్వీకుల నుంచి వస్తున్న ఆధ్యాత్మిక సంప్రదాయం. ఒకవైపు శాస్త్రీయ అంచనాలు, ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు వెళ్తూనే వర్షం, వ్యవసాయం, ప్రకృతి, మానవ జీవితం పరస్పర సంబంధాన్ని ప్రతిబింబించే సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ ప్రకృతి అనుగ్రహించాలని వేడుకున్నారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఎల్ నినో కారణంగా రాష్ట్రంలో ఈసారి వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ మహా వరుణయాగాన్ని నిర్వహించింది. "రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలి. కృష్ణా గోదావరి నదులు నిండుగా ప్రవహించాలి. శ్రీశైలం, నాగార్జునసాగర్ లతో పాటు అన్ని ప్రాజెక్టులు నిండాలి. రాష్ట్రంలోని ప్రతి చెరువు, ప్రతి కుంట జలకళతో కళకళలాడాలి. భూగర్భ జలాలు పెరగాలి. పంటలు పుష్కలంగా పండాలి. రైతుల ముఖాల్లో చిరునవ్వులు కనిపించాలి. రాష్ట్రం సస్యశ్యామలంగా, సుభిక్షంగా, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలి" అని ముఖ్యమంత్రి గారు వరుణ దేవుడిని ప్రార్థించారు. ఈ పవిత్ర వరుణయాగ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీమతి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారులు శ్రీ కె.కేశవ రావు, శ్రీ పి. సుదర్శన్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీ కె. జానారెడ్డి గారితో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మెడికో ప్రియాంక మృతి.. నిందితులను
## కఠినంగా శిక్షించాలన్న తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరంలో గత వారం మాల్ వద్ద కారుతో ఢీకొట్టిన ఘటనలో తీవ్రంగా గాయపడిన తెలంగాణ మెడికో కె. ప్రియాంక (28) చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ ఘటనకు బాధ్యులైన నిందితులను అత్యంత కఠినంగా శిక్షించాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేసింది. ఇవాళ పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, గాంధీ ఆసుపత్రికి వెళ్లి ప్రియాంక కుటుంబ సభ్యులను పరామర్శించారు. నిందితులకు కఠిన శిక్ష పడేలా చూసేందుకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడతారని ఆయన హామీ ఇచ్చారు.

అసలేం జరిగింది?

తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లా, ఏక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన ప్రియాంక, రాజమహేంద్రవరంలోని జీఎస్ఎల్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ చదువుతున్నారు. ఈ నెల 3వ తేదీ రాత్రి, తన స్నేహితుడు ఉమేశ్‌తో కలిసి స్కూటీపై మాల్ నుంచి బయటకు వస్తుండగా ఈ ఘోరం జరిగింది. మద్యం మత్తులో ఉన్న సురవరపు దశవంత్, ఆంధ్రా ఎడ్వర్డ్ అనే ఇద్దరు వ్యక్తులు మాల్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా, సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో వారితో గొడవకు దిగి, అక్కడి నుంచి కారులో వేగంగా పారిపోయే ప్రయత్నంలో మాల్ గేటు వద్ద ఉన్న ప్రియాంక స్కూటీని ముందుగా ఢీకొట్టారు.

ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రియాంకను మొదట స్థానిక ఆసుపత్రికి, ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న ఆమెను వైద్యులు బ్రెయిన్ డెడ్‌గా ప్రకటించారు. నిన్న ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆమె మృతదేహానికి గాంధీ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి, అంత్యక్రియల నిమిత్తం స్వగ్రామానికి తరలించనున్నారు.

ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించి, ప్రియాంక కుటుంబానికి రూ. 20 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. మొదట నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసిన పోలీసులు, ప్రియాంక మరణంతో ఇప్పుడు ఆ సెక్షన్‌ను హత్యా నేరంగా మార్చే అవకాశం ఉంది. నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలని ప్రియాంక తండ్రి వెంకటేశ్ రాజమహేంద్రవరంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో నిందితులకు కఠిన శిక్ష పడితే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని మంత్రి శ్రీహరి అభిప్రాయపడ్డారు. ప్రియాంక కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

## పండుగల ముందు పసిడికి రెక్కలు..
## భారీగా పెరిగిన ధరలు

ఢిల్లీ: పండుగల సీజన్‌కు ముందు బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. పండుగ కొనుగోళ్లు ఊపందుకోవడం, అంతర్జాతీయ మార్కెట్లో సానుకూల సంకేతాలు వెలువడటంతో ఇవాళ్టి ట్రేడింగ్‌లో ఈ విలువైన లోహాల ధరలు ఒక్కసారిగా ఎగబాకాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో అక్టోబర్ గోల్డ్ ఫ్యూచర్స్ ధర ఏకంగా రూ.1,162 (0.76శాతం) పెరిగి, ఒక దశలో రూ.1,52,982 గరిష్ఠ స్థాయిని తాకింది. చివరికి రూ.1,080 పెరుగుదలతో రూ.1,52,900 వద్ద ట్రేడ్ అయింది. బంగారం కంటే వెండి ధర మరింత వేగంగా పెరిగింది. సెప్టెంబర్ సిల్వర్ ఫ్యూచర్స్ ఏకంగా 1.62శాతం అంటే రూ.3,755 పెరిగి రూ.2,35,221 ఇంట్రాడే గరిష్ఠానికి చేరింది. చివరికి రూ.3,427 లాభంతో రూ.2,34,893 వద్ద కొనసాగింది. పండుగ సీజన్ నేపథ్యంలో నగల కొనుగోళ్లు, పెట్టుబడుల డిమాండ్ పెరగడం ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలు, మార్కెట్లో కొత్తగా లాంగ్ పొజిషన్లు తీసుకోవడం కూడా ధరలకు మద్దతు ఇస్తున్నాయని వారు తెలిపారు. సమీప భవిష్యత్తులో ధరలలో కొంత అస్థిరత ఉన్నప్పటికీ, ఈ పెరుగుదల ధోరణి కొనసాగవచ్చని నిపుణులు భావిస్తున్నారు.

## నాగార్జునసాగర్‌లో వైభవంగా ప్రారంభమైన
## 'మహా వరుణ యాగం': పాల్గొన్న మంత్రి ఉత్తమ్ దంపతులు



హైదరాబాద్: రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి, ప్రాజెక్టులన్నీ జలకళతో నిండాలని కాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్‌లోని విజయ్‌విహార్ ప్రాంగణంలో 'మహా వరుణ యాగం' ప్రారంభించింది. ఈ తెల్లవారుజామున నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి - పద్మావతి దంపతులు ఆదిపూజ నిర్వహించి యాగ క్రతువును శాస్త్రోక్తంగా ప్రారంభించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన 108 మంది వేద పండితులు, రుత్వికుల ఆధ్వర్యంలో 11 హోమగుండాలతో ఈ మహాయాగాన్ని నిర్వహిస్తున్నారు. ఈ యాగం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే పూర్ణాహుతి కార్యక్రమంతో ముగియనుండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా హాజరై పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఈ క్రతువులో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖలతో పాటు స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు. డ్యామ్‌లు, చెరువుల్లో నీటిమట్టాలు పెరిగి రైతాంగం సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఆధ్యాత్మిక మార్గాన్ని ఎంచుకుంది.

## 22-ఏ సమస్యకు తక్షణ పరిష్కారం..
## 830 కుటుంబాలకు సీఎం చంద్రబాబు ఊరట

అమరావతి: ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న తీవ్రమైన భూ సమస్యకు ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణ పరిష్కారం చూపారు. సోమవారం ఆయన ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం పరిధిలోని కలిదిండిలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమం కోసం విచ్చేశారు. ఈ సందర్భంగా, తమ భూములు 22-ఏ నిషేధిత జాబితాలో చేరడంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు రైతులు, మాజీ సైనికులు సీఎం దృష్టికి తీసుకురాగా, వాటిని తక్షణమే ఆ జాబితా నుంచి తొలగించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే, సోమవారం కలిదిండి తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో బాధితులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. తమకు హక్కుగా సంక్రమించిన భూములను 22-ఏ జాబితాలో చేర్చడం వల్ల రిజిస్ట్రేషన్లు చేసుకోలేక, అమ్ముకోలేక తీవ్రంగా నష్టపోతున్నామని ముఖ్యమంత్రికి వివరించారు. వారి సమస్యలను సావధానంగా విన్న చంద్రబాబు, ప్రజలకు మేలు చేసేలా అక్కడికక్కడే నిర్ణయం తీసుకున్నారు. సీఎం ఆదేశాలతో ఉనికిలి, కలిదిండి, వైవాక గ్రామాలకు చెందిన 830 కుటుంబాలకు భారీ ఊరట లభించింది. వారికి సంబంధించిన 2,745 ఎకరాల భూములను 22-ఏ జాబితా నుంచి తొలగించే ప్రక్రియకు మార్గం సుగమమైంది. డీనోటిఫికేషన్ అధికారాలను ఆర్డీఓకు కల్పించాలని కూడా ఈ సందర్భంగా సీఎం సూచించారు. అనంతరం, సమస్య పరిష్కారానికి గుర్తుగా లబ్ధిదారులకు 1-బి అడంగల్ ప్రతులను చంద్రబాబు స్వయంగా అందజేశారు. దశాబ్దాలుగా నలుగుతున్న తమ సమస్యకు ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు వెంటనే పరిష్కారం చూపడంతో రైతులు, బాధితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## 6 వేల కిలోమీటర్లు ప్రయాణించి చైనాను
## తాకిన ప్రచండ టైఫూన్ 'డాల్ఫిన్'...

ఢిల్లీ: ఈ ఏడాది చైనాను తాకిన అత్యంత శక్తివంతమైన టైఫూన్ 'డాల్ఫిన్' తూర్పు తీర ప్రాంతంలో ప్రళయం సృష్టిస్తోంది. ఆదివారం సాయంత్రం తీరం దాటిన ఈ టైఫూన్ కారణంగా భారీ వర్షాలు, వరదలు సంభవిస్తున్నాయి. ముందుజాగ్రత్త చర్యగా అధికారులు 10 లక్షల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. టైఫూన్ ప్రభావంతో రవాణా, పర్యాటక రంగాలు పూర్తిగా స్తంభించిపోయాయి. ఆదివారం సాయంత్రం 5:30 గంటల ప్రాంతంలో జెజియాంగ్ ప్రావిన్స్‌లోని యుహువాన్ నగరం సమీపంలో డాల్ఫిన్ టైఫూన్ తీరాన్ని తాకింది. ఆ సమయంలో గంటకు 151 కిలోమీటర్ల వేగంతో ప్రచండ గాలులు వీచాయి. గంట వ్యవధిలోనే సమీపంలోని వెన్‌జౌ నగరం వద్ద రెండోసారి తీరం దాటింది. దీంతో అధికారులు దేశంలోనే అత్యున్నత స్థాయి 'రెడ్ అలర్ట్' జారీ చేశారు. టైఫూన్ తీరం దాటినప్పటికీ, దాని ప్రభావం కొనసాగుతోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. అధికారులు చేపట్టిన సహాయక చర్యలు మునుపెన్నడూ లేనంత భారీ స్థాయిలో ఉన్నాయి. ఒక్క వెన్‌జౌ నగరంలోనే 9 లక్షల మందిని, తైజౌలో 3.90 లక్షల మందిని, ఫుజియాన్ ప్రావిన్స్‌లో 1.67 లక్షల మందిని, షాంఘైలో 2.15 లక్షల మందికి పైగా ప్రజలను లోతట్టు ప్రాంతాల నుంచి ఖాళీ చేయించారు. ఒక్క వెన్‌జౌ నగరంలోనే 1,500 అత్యవసర పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. టైఫూన్ కారణంగా రవాణా వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తమైంది. ఒక్క షాంఘైలోనే సుమారు 1,500 విమాన సర్వీసులు రద్దయ్యాయి. హ్యాంగ్‌జౌ విమానాశ్రయంలోనూ వందలాది విమానాలు నిలిచిపోయాయి. జెజియాంగ్ ప్రావిన్స్‌లో 686 రోడ్డు మార్గాలు, 658 రైలు సర్వీసులను నిలిపివేశారు. పోర్టులు, ఫెర్రీ సేవలు కూడా మూతపడ్డాయి. షాంఘైలోని ప్రఖ్యాత లెగోలాండ్ రిసార్ట్‌ను తాత్కాలికంగా మూసివేశారు. అలాగే, 234 ప్రధాన పర్యాటక కేంద్రాలను మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. దాదాపు 6,000 కిలోమీటర్లు ప్రయాణించి చైనాను తాకడం ఈ టైఫూన్ ప్రత్యేకత. జులై చివరిలో మార్షల్ దీవుల వద్ద ఏర్పడిన ఈ టైఫూన్, చైనాకు రాకముందు జపాన్‌లోని ఒకినావా, ఫిలిప్పీన్స్ దేశాలపై కూడా తన ప్రభావాన్ని చూపింది. సోమవారం నాటికి టైఫూన్ బలహీనపడినా, ఇది దేశంలోని లోతట్టు ప్రాంతాల వైపు కదులుతోంది. దీనివల్ల రాజధాని బీజింగ్‌తో సహా 10కి పైగా ప్రావిన్సులలో రాబోయే రెండు రోజుల పాటు అతి భారీ వర్షాలు కురుస్తాయని జాతీయ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బీజింగ్‌లో ఇప్పటికే ఆరెంజ్ అలర్ట్ జారీ చేసి, వరద నియంత్రణ చర్యలు చేపట్టారు. నదులు, పర్వత ప్రాంతాలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. జెజియాంగ్‌లో ఒక బాలుడు గల్లంతైనట్లు ప్రాథమిక సమాచారం ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ నష్టం జరిగినట్లు అధికారిక ప్రకటన రాలేదు.

## హైదరాబాద్ వాసులకు గుడ్‌న్యూస్
## సులభం కానున్న బర్త్, డెత్ సర్టిఫికెట్ల జారీ

హైదరాబాద్: జనన, మరణ ధ్రువపత్రాల జారీలో జాప్యాన్ని నివారించి, ఆ ప్రక్రియను మరింత సరళతరం చేసేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) సిద్ధమవుతోంది. నగరవాసుల సౌకర్యార్థం 'సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్' (సీఆర్ఎస్) పేరుతో సరికొత్త ఆన్‌లైన్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురావడానికి ఏర్పాట్లు చేస్తోంది. దీని ద్వారా ప్రజలు ఆన్‌లైన్‌లోనే జనన, మరణాలను సులువుగా నమోదు చేసుకుని, వేగంగా ధ్రువపత్రాలను పొందే వీలుంటుంది. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఇటీవల అధికారులతో ఈ అంశంపై సమీక్ష నిర్వహించారు. జనన, మరణాల నమోదు, సకాలంలో ధ్రువపత్రాల జారీ అనేది జీహెచ్ఎంసీ ప్రాథమిక బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. రాబోయే కొత్త పోర్టల్ పనితీరుతో పాటు జనన, మరణాల నమోదు చట్టంపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ నూతన డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా ప్రజలకు మరింత వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల పార్లమెంట్ ఆమోదించి, రాష్ట్రపతి సంతకంతో అమల్లోకి వచ్చిన జనన, మరణాల నమోదు (సవరణ) చట్టం-2026 నేపథ్యంలో జీహెచ్ఎంసీ తీసుకున్న ఈ నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది. నూతన చట్టం ప్రకారం, జనన లేదా మరణాల నమోదులో జాప్యం జరిగితే కఠినమైన నిబంధనలు వర్తిస్తాయి. ఒకటి నుంచి రెండేళ్లలోపు జాప్యం జరిగితే జిల్లా మేజిస్ట్రేట్ లేదా సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్ నుంచి అనుమతి పొందడం తప్పనిసరి. ఒకవేళ రెండేళ్లు దాటితే మాత్రం ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ నుంచి మాత్రమే ఉత్తర్వులు పొందాల్సి ఉంటుంది. ఈ కఠిన నిబంధనల దృష్ట్యా, పౌరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా చూడటంలో జీహెచ్ఎంసీ ప్రవేశపెట్టనున్న 'సీఆర్ఎస్' పోర్టల్ కీలక పాత్ర పోషించనుంది.

## లండన్ లో మంత్రి నారాయణ బృందం..
## ఐకానిక్ భవనాల తుది డిజైన్లపై కీలక చర్చలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో నిర్మించనున్న ఐకానిక్ భవనాల తుది డిజైన్లపై స్పష్టతనిచ్చేందుకు ఏపీ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం లండన్‌లో పర్యటిస్తోంది. అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం (సెక్రటేరియట్) టవర్ల వెలుపలి డిజైన్ల ముసాయిదాను ఖరారు చేయడంపై ఆర్కిటెక్ట్‌లు, ప్రముఖ కన్సల్టెన్సీ ప్రతినిధులతో మంత్రి నారాయణ కీలక సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఐకానిక్ భవనాల డిజైన్లు రూపొందించిన నార్మన్ అండ్ ఫోస్టర్స్, హాఫీజ్ కాంట్రాక్టర్స్, బ్యూరో హాపోల్డ్ కన్సల్టెన్సీ, ఎల్ అండ్ టీ సంస్థల ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. ముఖ్యంగా అసెంబ్లీ భవనం పైభాగంలో నిర్మించే ఎత్తైన టవర్ డిజైన్‌పై ప్రధానంగా చర్చ జరగనుంది. అమరావతి నగరాన్ని వీక్షించేలా దీనిని ప్రముఖ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. మంత్రి నారాయణతో పాటు సీఆర్డీయే కమిషనర్ విజయరామరాజు, అడిషనల్ కమిషనర్ అభిషేక్ కుమార్, చీఫ్ ఇంజినీర్లు ఈ లండన్ పర్యటనలో పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడ
## పెద్ది సుదర్శన్ రెడ్డి సంస్మరణ సభలో కేటీఆర్

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో సోమవారం నిర్వహించిన సంస్మరణ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సంపేటలో నిర్మించనున్న మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు పెట్టనున్నట్లు కేటీఆర్ కీలక ప్రకటన చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ ఉద్యమాన్ని అగ్రభాగాన నిలిచి నడిపించిన గొప్ప నాయకుడు పెద్ది అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, "ఎంతకాలం జీవించామన్నది ముఖ్యం కాదు, ఎలా జీవించామన్నదే ప్రధానం. పెద్ది సుదర్శన్ రెడ్డి ఒక్క పర్యాయం ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ, ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసేలా పనిచేశారు" అని వ్యాఖ్యానించారు. ఆయన అంత్యక్రియలకు పోటెత్తిన అశేష జనవాహిని, ప్రజల్లో ఆయనకు ఉన్న గౌరవానికి నిదర్శనమని పేర్కొన్నారు. సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకునే బాధ్యతను బీఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని ఈ సందర్భంగా కేటీఆర్ భరోసా ఇచ్చారు. పార్టీ ఆవిర్భావం నుంచి కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉన్న సుదర్శన్ రెడ్డి, జులై 31న గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన గతంలో జడ్పీటీసీ సభ్యుడిగా, జిల్లా పార్టీ అధ్యక్షుడిగా, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా సేవలందించడంతో పాటు, 2018-2023 మధ్య కాలంలో నర్సంపేట ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వహించారు. కాగా, నిన్న ఆదివారం నాడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పెద్ది సుదర్శన్ రెడ్డి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ క్రమంలో పార్టీ తరఫున ప్రకటించిన రూ. 2.25 కోట్ల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇందులో సుదర్శన్ రెడ్డి ఇద్దరు పిల్లల పేరున ఒక్కొక్కరికి కోటి రూపాయల చొప్పున, ఆయన తల్లి సంక్షేమం కోసం రూ. 25 లక్షలను కేటాయించారు.

## తమిళ గీతానికే తొలి ప్రాధాన్యం: కేంద్రం ఆదేశాలపై
## విజయ్ ప్రభుత్వం సంచలన తీర్మానం

తమిళనాడు: తమిళనాడులోని అన్ని అధికారిక కార్యక్రమాల్లో ఇకపై రాష్ట్ర గీతం 'తమిళ తాయ్ వాళ్తు'కే ప్రథమ ప్రాధాన్యం లభించనుంది. కార్యక్రమాల ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ఆలపించడాన్ని తప్పనిసరి చేస్తూ సోమవారం తమిళనాడు శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించింది. రాష్ట్రంలోని విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు అన్ని ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు ఈ నిబంధన వర్తిస్తుంది. ముఖ్యమంత్రి విజయ్ సభలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, డీఎంకే, అన్నాడీఎంకే, కాంగ్రెస్‌తో సహా అన్ని రాజకీయ పార్టీలు దీనికి సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. స్పీకర్ జె.సి.డి. ప్రభాకర్ వాయిస్ ఓటు ద్వారా ఈ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి విజయ్ మాట్లాడుతూ, తమిళ భాష తమ రాష్ట్రానికి ప్రాణనాడి, భావోద్వేగం, అస్తిత్వమని అభివర్ణించారు. "తమిళం మన గర్వం, తమిళం మన శక్తి. 'తమిళం' అన్న పదం యావత్ తమిళనాడును ఏకతాటిపైకి తెస్తుంది. తమిళ తాయ్ వాళ్తుకు రాష్ట్రంలో ప్రథమ స్థానం ఉండాలి, దానికి అగ్రపీఠం వేయడం మా హక్కు" అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర భాషా, సాంస్కృతిక హక్కుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, తమిళ భాషాభిమానం దేశభక్తి పరస్పర విరుద్ధం కావని ఆయన పేర్కొన్నారు. అధికారిక కార్యక్రమాల్లో జాతీయ గీతానికి ముందు జాతీయ గేయం 'వందేమాతరం' ఆలపించాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఇటీవల ఒక సూచన చేసింది. రాష్ట్ర గీతంతో పాటు జాతీయ గీతం లేదా గేయం ఆలపించాల్సి వస్తే, జాతీయ గేయానికే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్రం పేర్కొంది. ఈ నేపథ్యంలోనే తమిళనాడు ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర సాంస్కృతిక మూలాలను పరిరక్షించేందుకు ఈ తీర్మానం చేశామని, ఇది రాజ్యాంగం కల్పించిన భాషా, సాంస్కృతిక హక్కులకు అనుగుణంగానే ఉందని ప్రభుత్వం వివరించింది. ఈ నూతన తీర్మానంతో, కార్యక్రమాల ప్రారంభంలో రాష్ట్ర గీతం, ముగింపులో జాతీయ గీతం ఆలపించే సంప్రదాయం ఇకపై చట్టబద్ధంగా అమలుకానుంది.

## విద్యార్థుల నిరసనలపై అమిత్ షా మాట్లాడతారు..
## పార్లమెంట్‌లో కేంద్రం హామీ

ఢిల్లీ: ఢిల్లీలో విద్యార్థులపై పోలీసుల చర్యలపై పార్లమెంట్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా సమాధానం ఇవ్వనున్నారు. ఈ అంశంపై ప్రభుత్వం పూర్తిస్థాయి చర్చకు సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు సోమవారం ప్రకటించారు. దీంతో కొన్నిరోజులుగా కొనసాగుతున్న పార్లమెంట్ ప్రతిష్ఠంభనకు తెరపడే అవకాశం కనిపిస్తోంది. విద్యార్థుల ఆందోళనకు సంబంధించిన అన్ని అంశాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రిజిజు తెలిపారు. ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశానికీ ప్రభుత్వం సమాధానం ఇస్తుందని చెప్పారు. ముఖ్యంగా హోంమంత్రి అమిత్ షా సభలో ఈ అంశంపై స్పందిస్తారని స్పష్టం చేశారు. అయితే అమిత్ షా ప్రకటన సమయంలో ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించకూడదని రిజిజు కోరారు. హోంమంత్రి సమాధానాన్ని పూర్తిగా వినాలని సూచించారు. చర్చ మొదలైన తర్వాత ప్రతి అంశంపైనా విస్తృతంగా మాట్లాడవచ్చని చెప్పారు. జూన్ 20న ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థుల నిరసనపై పోలీసులు తీసుకున్న చర్యలను ప్రతిపక్షాలు తప్పుబడుతున్నాయి. విద్యార్థులపై పోలీసులు అతిగా వ్యవహరించారని ఆరోపిస్తున్నాయి. పెల్లెట్ గన్స్ వాడినట్లు వచ్చిన వార్తలపైనా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఈ చర్యలు అమిత్ షా ఆదేశాలతో జరిగాయని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అమిత్ షా నుంచి సమాధానం కోరుతూ ప్రతిపక్ష ఎంపీలు లోక్‌సభ, రాజ్యసభలో వరుసగా నిరసనలు చేపడుతున్నారు. సభ ప్రారంభమైన కొద్దిసేపటికే నినాదాలతో కార్యకలాపాలకు అడ్డంకులు ఏర్పడుతున్నాయి. పార్లమెంట్ గేట్ల వద్ద కూడా ప్రతిపక్షాల నిరసనలు కొనసాగుతున్నాయి.

## 'ఆ పేరుతోనే తలనొప్పి'.. ప్రధాని మోదీని
## కడుపుబ్బా నవ్వించిన బాక్సర్ నరేందర్..!

ఢిల్లీ: క్రీడారంగంలో మైదానంలో జరిగే పోటీలే కాదు, మైదానం బయట జరిగే కొన్ని సంఘటనలు కూడా దశాబ్దాల పాటు గుర్తుండిపోతాయి. అలాంటి ఓ సరదా సంఘటనను భారత బాక్సర్ నరేందర్ బెర్వాల్, ప్రధాని నరేంద్ర మోదీతో పంచుకున్నారు. కామన్వెల్త్ గేమ్స్‌లో రజత పతకం గెలిచిన క్రీడాకారులను అభినందించేందుకు ప్రధాని తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ఆసక్తికర సంభాషణ జరిగింది. నరేందర్ చెప్పిన కథ విని ప్రధాని మోదీ సైతం పగలబడి నవ్వారు. 2015లో జరిగిన వరల్డ్ మిలిటరీ గేమ్స్‌లో తన తొలి బౌట్ పాకిస్థాన్ బాక్సర్‌తో జరిగిందని నరేందర్ గుర్తుచేసుకున్నారు. అది మిలిటరీ గేమ్స్ కావడం, ఇరు దేశాల మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు ఉండటంతో.. పాకిస్థాన్‌పై ఎట్టిపరిస్థితుల్లోనూ ఓడిపోవద్దని తనకు సైనిక అధికారుల నుంచి ఫోన్లు వచ్చాయని ఆయన వెల్లడించారు. ఆ మ్యాచ్‌లో తాను 4-1, 3-2 తేడాతో గెలిచానని, అయితే ఇద్దరికీ గాయాలయ్యాయని తెలిపారు. దీంతో కుట్లు వేయించుకోవడానికి ఇద్దరూ కలిసి ఆసుపత్రికి వెళ్లినట్లు చెప్పారు. ఆసుపత్రిలో జరిగిన సంభాషణను నరేందర్ వివరిస్తూ, "2014లో మీరు (మోదీ) తొలిసారి ప్రధాని అయ్యారు. మాతో ఉన్న ఆర్మీ కోచ్ పేరు నరేంద్ర రాణా. నా పేరు నరేందర్. ఈ విషయాలను గమనించిన పాక్ బాక్సర్ నా దగ్గరకు వచ్చి 'సోదరా, ఒక మాట చెప్పనా?' అని అడిగాడు. చెప్పమని అన్నాను" అని తెలిపారు. అప్పుడు ఆ పాక్ బాక్సర్.. "నీ పేరు నరేందర్, నీ కోచ్ పేరు నరేందర్, మీ ప్రధాని పేరు కూడా నరేంద్ర. నాకు ఈ నరేంద్ర అనే పేరు వింటేనే ద్వేషం వచ్చేస్తోంది" అని అన్నాడని నరేందర్ చెప్పగానే ప్రధాని మోదీ ఒక్కసారిగా పగలబడి నవ్వారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ పలువురు క్రీడాకారులతో ప్రత్యేకంగా మాట్లాడి, భారత క్రీడారంగానికి వారు అందిస్తున్న సేవలను అభినందించారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## కుల, మత, రాజకీయాలకు అతీతంగా.. ప్రజాసేవే ధ్యేయం!

రాధా రంగా మిత్ర మండలి ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా షరీఫ్ రంగా

సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తా.. బాధ్యతకు పూర్తి న్యాయం చేస్తానని వెల్లడి



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగష్టు 10 : హైదరాబాద్‌లో నిర్వహించిన ఆంధ్ర--తెలంగాణ రాధా రంగా మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సింగరేణి మండలం పేరుపల్లి గ్రామానికి చెందిన షేక్ షరీఫ్ పాషా (షరీఫ్ రంగా) పాల్గొన్నారు. రాధా రంగా మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా షేక్ షరీఫ్ పాషా (షరీఫ్ రంగా) నియమితులయ్యారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కాళ్లపాలెం బుజ్జి నియామక పత్రాన్ని షరీఫ్ రంగాకు అందజేశారు. అనంతరం వంగవీటి వారసులు, వంగవీటి శాంతన్ కుమార్ తనయుడు వంగవీటి జూనియర్ మోహన రంగా షరీఫ్ రంగాను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా షరీఫ్ రంగా మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కాళ్లపాలెం బుజ్జితో పాటు ట్రస్ట్ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన పదవికి అన్ని విధాలుగా న్యాయం చేస్తానని అన్నారు. కులం, మతం, రాజకీయ పార్టీలకు అతీతంగా ట్రస్ట్ సేవలను ప్రజలకు చేరువ చేయడమే తన ప్రధాన లక్ష్యమని షరీఫ్ రంగా స్పష్టం చేశారు. ట్రస్ట్ నియమ నిబంధనలను పాటిస్తూ ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను చేపడతానని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ట్రస్ట్ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేసి, నిరుపేదలు, ఆపదలో ఉన్నవారు, అవసరమైన వారికి అండగా నిలిచేలా తన వంతు కృషి చేస్తానని షరీఫ్ రంగా పేర్కొన్నారు. బాధ్యతలు స్వీకరించిన షరీఫ్ రంగాకు పలువురు ట్రస్ట్ సభ్యులు, అభిమానులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

## నాగార్జునసాగర్ విజయ విహార్‌లో కృష్ణానది ఒడ్డున వరుణ యాగం ప్రారంభం .

రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, సమృద్ధిగా వర్షాలు కురిసి రాష్ట్రశ్యామలంగా ఉండాలి.

రాష్ట్ర నీటిపారుదల, పౌరసరపాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ కుమార్ రెడ్డి, పద్మావతి రెడ్డి దంపతులు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, సమృద్ధిగా వర్షాలు కురిసి రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ నిర్వహిస్తున్న వరుణ యాగాన్ని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, పద్మావతి రెడ్డి దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, యాదగిరిగుట్ట ఈఓ భవాని శంకర్, డిప్యూటీ ఈఓతో పాటు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.యాగ ప్రారంభంలో ఋత్వికులు గోపూజ, విశ్వక్సేన పూజ నిర్వహించి, యాగశాల ప్రవేశ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

## ప్రశాంతంగా బోనాల బందోబస్తు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 10:- బోనాల ఉత్సవాల సందర్భంగా మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో చేపట్టిన బందోబస్తు ప్రశాంతంగా ముగిసింది. పోలీసుల పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు, భక్తుల సహకారంతో ఉత్సవాలు, అమ్మవారి ఊరేగింపులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సజావుగా సాగాయి.ఉత్సవాల సందర్భంగా రద్దీ ప్రాంతాలు, ఆలయాలు, ఊరేగింపు మార్గాల్లో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నియంత్రణతో పాటు భక్తుల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టారు. పోలీసు సిబ్బంది సమన్వయంతో బందోబస్తు విధులు నిర్వహించారు.భక్తుల సహకారంతోనే ప్రశాంత వాతావరణంలో బోనాల ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయని పోలీసులు తెలిపారు. "మీ భద్రత మా బాధ్యత.. మీ నమ్మకమే మా బలం" అని మల్కాజిగిరి పోలీసులు పేర్కొన్నారు.

## క్విట్ ఇండియా స్ఫూర్తితో జైల్ భరో విజయవంతం కార్పొరేట్ అనుకూల విధానాలను తిప్పికొట్టాలి

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు రద్దు చేయాలి.. రైతు, కార్మికుల హక్కులు కాపాడాలి




ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 10 : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం కారేపల్లి మండల కేంద్రంలో క్విట్ ఇండియా స్ఫూర్తితో జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసించారు.వ్యవసాయ రంగాన్ని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు అప్పగించేలా చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను తక్షణమే రద్దు చేయాలని, రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, ఉద్యోగులు, విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకులు భూక్య శివ నాయక్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా, రైతులు, కార్మికులు, సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా అమలు చేస్తున్న విధానాల వల్ల దేశంలో పేదరికం, ఆర్థిక అసమానతలు మరింత పెరుగుతున్నాయని అన్నారు.రైతుల రుణాలను పూర్తిస్థాయిలో మాఫీ చేయడంతో పాటు కొత్త పంట రుణాలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ కల్పించాలని, పంటల బీమాను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు.ఉద్యోగ నియామక క్యాలెండర్ ప్రకటించాలికేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించేందుకు తక్షణమే ఉద్యోగ నియామక క్యాలెండర్‌ను ప్రకటించాలని భూక్య శివ నాయక్ డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.అదేవిధంగా విద్యుత్ సవరణ చట్టం--2025ను రద్దు చేయాలని, విత్తన చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, రైతులకు నష్టం కలిగించే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.క్విట్ ఇండియా స్ఫూర్తితో కార్పొరేట్ విధానాలపై పోరాటం1942లో బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నేడు కార్పొరేట్ సంస్థల ఆధిపత్యానికి వ్యతిరేకంగా రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, విద్యార్థులు, యువత ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని భూక్య శివ నాయక్ అన్నారు.దేశ సంపదను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికుల జీవించే హక్కులను కాపాడేందుకు ప్రభుత్వాలు ప్రజా అనుకూల విధానాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.క్విట్ ఇండియా ఉద్యమానికి 84 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆగస్టు 10న నిర్వహించిన జైల్ భరో కార్యక్రమంలో ప్రజలు, రైతులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, పీడీఎస్‌యూ, ప్రగతిశీల యువజన సంఘం నాయకులు కార్తీక్, దినేష్, ప్రకాష్, అభిరామ్, కళ్యాణ్, ప్రసాద్, నాగేష్, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులకు సాగునీరు.. రైతులకు భరోసా!

చీమలవారిగూడెం కట్టు నుంచి అనంతారం, గేట్ కారేపల్లి చెరువులకు నీరు అందించేలా ప్రణాళిక

ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు వివరించిన కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమలరావు



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగష్టు 10 : రైతుల సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమలరావు చొరవ తీసుకున్నారు. చీమలవారిగూడెం కట్టు నుంచి అనంతారం, గేట్ కారేపల్లి చెరువులకు సాగునీరు అందించేలా చేపట్టాల్సిన నీటి ప్రణాళికను స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ను కలిసి వివరించారు.చెరువులకు నీరు అందుబాటులోకి వస్తే పరిసర ప్రాంతాల్లోని రైతులకు సాగునీటి ఇబ్బందులు తగ్గడంతో పాటు వ్యవసాయానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని తిరుమలరావు తెలిపారు. వర్షాలపై ఆధారపడే రైతులకు సాగునీటి భరోసా కల్పించేలా ఈ ప్రణాళికను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యేను కోరారు.రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ సాగునీటి వసతుల మెరుగుదలకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు, రైతుల సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్తున్న గుడిపూడి తిరుమలరావుకు రైతులు అభినందనలు తెలిపారు. ఈ ప్రణాళిక కార్యరూపం దాల్చితే ప్రాంతంలోని రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఉప్పల్ విద్యార్థులకు ఫీజు రాయితీపై ఎమ్మెల్యేల సమావేశం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 10:-ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకుర మల్లారెడ్డిని కలిసి, మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలల్లో ఉప్పల్ నియోజకవర్గ విద్యార్థులకు ఫీజు రాయితీ కల్పించే అంశంపై చర్చించారు.ఈ సందర్భంగా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఫీజు రాయితీ కల్పించి, వారు ఉన్నత విద్యను నిరాటంకంగా కొనసాగించేందుకు సహకరించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు.ఉప్పల్ నియోజకవర్గ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ కట్టంగూరు మండల శాఖ నూతన ప్రధాన కార్యదర్శిగా శ్రీ పెండెం శ్రీనివాసులు ఏకగ్రీవ ఎన్నిక.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టి ఆర్ టి ఎఫ్) కట్టంగూరు మండల నూతన ప్రధాన కార్యదర్శిగా పెండెం శ్రీనివాసులు, స్కూల్ అసిస్టెంట్ (హిందీ), జడ్పీహెచ్ఎస్ పరడ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైనది. సోమవారం జరిగిన మండల సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. కట్టంగూరు మండలంలో టి ఆర్ టి ఎఫ్ సంఘ బలోపేతానికి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన ప్రధాన కార్యదర్శి పెండెం శ్రీనివాసులు అన్నారు.కట్టంగూరు మండల శాఖ అధ్యక్షులు చిట్టబోయిన లింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తరాల పరమేశ్ యాదవ్, రాష్ట్ర గౌరవ సలహాదారులు ముప్పిడి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల నుంచే రహదారి భద్రతపై అవగాహన




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 10:రహదారి భద్రతా నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు తిరుమలగిరి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆర్‌కే పురంలోని తిరుమలగిరి ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 'అరైవ్ అలైవ్--తెలంగాణలో సురక్షిత రహదారులు' ప్రచారంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి తిరుమలగిరి ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ జి.శంకర్‌రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కారులో ప్రయాణించేవారు సీటుబెల్ట్ ధరించాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నళ్లను పాటించడం, లేన్ క్రమశిక్షణతో వాహనాలు నడపడం, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించకపోవడం వంటి నిబంధనలను వివరించారు. 18 ఏళ్లలోపు మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని సూచించారు.చిన్ననాటి నుంచే రహదారి భద్రతపై అవగాహన పెంపొందిస్తే భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయినులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మికుల ధర్నాకు మద్దతుగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్,ఆగస్టు 10:- బాలానగర్‌లోని ఎంటీఏఆర్ (మీరూ=) టెక్నాలజీస్ ఎయిర్ స్పేస్ కంపెనీలో కార్మికుల డిమాండ్ల పరిష్కారం కోసం చేపట్టిన ధర్నా కార్యక్రమానికి మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. కంపెనీ ఆవరణ సమీపంలో చెట్ల నీడలో పెద్ద సంఖ్యలో కూర్చున్న కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ కార్మికులకు తన సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ, వారి సమస్యలను ఓపికగా విన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు తాము వెంట ఉంటామని, కంపెనీ యాజమాన్యంతో చర్చించి సమస్యలకు పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్మిక సంఘం ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. కార్మికుల డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు స్పష్టం చేశారు.

## 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ దళిత క్రైస్తవులకు జరిగిన అన్యాయం .

మతం పేరుతో దళిత క్రైస్తవుల ఎస్సీ రిజర్వేషన్ హక్కులను రద్దు చేయడం రాజ్యాంగ విరుద్ధం .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ - ను వ్యతిరేకిస్తూ సోమవారం నల్లగొండ లో నీ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది .ముఖ్య అతిథిగా యు డి సి ఎఫ్ ప్రెసిడెంట్,ప్రధాన కార్యదర్శి లు డి ఐ శాంసన్,పెదమాము డేవిడ్ రాజు లు అంబేద్కర్ విగ్రహాన్నికి పూల మాల వేసి, వినతి పత్రం సమర్పించారు ఆ నంతరం వారు మాట్లాడుతూ. ఈ రోజు ను దళిత క్రైస్తవుల బ్లాక్ డే గా పరిగణిస్తూ. దళిత క్రైస్తవులకు వాజ హోదా కల్పించాలి. 1950 రాష్ట్ర పతి ఉత్తర్వులు నిలిపివేసి, దళితులకు అందరి లాగే సమాన న్యాయం కల్పించాలి అని కోరడం జరిగింది. ఈ 1950 లో తెచ్చిన చట్టానికి వ్యతిరేకంగా దాని తొలగించే వరకు పోరాడతాము.అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూ డీ సీ ఎఫ్ జిల్లా కమిటీ టి ఎస్ కిస్టఫర్, ఆదిమల్ల ప్రభుదాస్, దుబ్బ ఎబినేజరు, డి ఐ రాజు, దుబ్బసి ప్రేమ్ కుమార్, టి. ఎలీషా, ప్రవీణ్ పాస్టర్, వరకుమారు పాస్టర్,కమిటీ మెంబెర్స్ లంక ఎలీషా,దుబ్బ డేవిడ్, మద్దెల చంద్ర పాల్, అజార్య నాయక్, సాగర్ నియోజక వర్గ బాధ్యులు ఏపీ ప్రభాకర్ , జాన్ రాజు పాస్టర్, నతనియెలు , సి హెచ్ రాజు, విజయ్ రాజుపాల్గొన్నారు . అన్ని ప్రాంతాల క్రైస్తవ పాస్టర్లు, విశ్వాసులు అందరూ పాల్గొన్నారు.

## కార్మికుడిపై దాడి జరిగితే ఇంత నిర్లక్ష్యమా...

చిన్న ఉమ్మెత్యాల గ్రామంలో పారిశుధ్య కార్మికుడిపై దాడి ఘటనలో పోలీసుల కట్టిన చర్యలేవి

ప్రభుత్వం విధి నిర్వహణలో ఉన్నా కార్మికుల రక్షణ చట్టాలను అమలు చేసేదెప్పుడు

చెన్నగళ్ళ శ్రావణ్ కుమార్ మాదిగ యం ఆర్ పి ఎస్



షాద్ నగర్ నియోజకవర్గ సీనియర్ నేత... లోకల్ గైడ్ న్యూస్ 10 కొందుర్గ్.. చిన్న ఉమెంత్యాల గ్రామంలో గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుడు బ్యాగరి యాదయ్య పై దాడి జరిగి నేటికి ఐదు రోజులవుతున్న పోలీసులు నిందితులపై కట్టిన చర్యలు తీసుకోక పోవటం చాలా అనుమానాలకు జీవం పోస్తుంది బాధితుడు తీవ్ర రక్త గాయాలైనప్పటికి నీ పటిష్ట కట్టిన బాధుత పక్షాన చర్యలేవి గాయాల పాలైనప్పటికీ,ఇప్పటి వరకు ప్రభుత్వం, ప్రతిపక్షం ఎవరు కూడా స్పందించకపోవడం చాలా బాధాకరం దాడిని తీవ్రంగా ఖండించాల్సిన విషయం.ఒక కార్మికుడి ప్రాణాలకు విలువ లేదా.....దాడి చేసిన వారిపై ఇప్పటి వరకు అరెస్టులు ఎందుకు జరగలేదు?లి పోలీసుల నిర్లక్ష్యానికి కారణం ఏమిటి....?లి ప్రజల ఆరోగ్యం కోసం, గ్రామ పారిశుధ్యం కోసం కష్టపడుతున్న కార్మికులపై దాడులు జరిగితే చూస్తూ ఊరుకోలేం.కార్మికుడికి న్యాయం జరిగే వరకు ప్రశ్నిస్తూనే ఉంటాం.దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి, బాధిత కార్మికుడికి న్యాయం చేయాలి.లి కార్మికుడి ప్రాణం విలువైనదే --- న్యాయం జరిగే వరకు ప్రజా సౌమ్య బద్ధంగా యం ఆర్ పి ఎస్ న్యాయ పోరాటం కొనసాగుతుంది! అని మీడియాకు తెలిపారు..

## క్విట్ ఇండియా స్ఫూర్తితో కదిలిన రైతు--కార్మిక లోకం

కారేపల్లిలో ఘనంగా "జైల్ భరో" నిరసన.. రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొడతామని నాయకుల ప్రతిజ్ఞ

కనీస మద్దతు ధరకు చట్టబద్ధ హామీ ఇవ్వాలి.. నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేయాలి




ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి) : లోకల్ గైడ్, ఆగస్టు 10 : క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా చేపట్టిన "జైల్ భరో" నిరసన కార్యక్రమం కారేపల్లి మండల కేంద్రంలోని సినిమా సెంటర్‌లో సోమవారం ఉత్సాహభరితంగా, ఘనంగా జరిగింది. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్‌లైన్ అనుబంధ అఖిల భారత ఐక్య రైతు సంఘం, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.1942లో సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ ఆందోళన చేపట్టినట్లు నాయకులు తెలిపారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని వారు ఆరోపించారు.ఈ సందర్భంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం డివిజన్ కార్యదర్శి గుగులోత్ తేజ నాయక్, సీపీఐ (ఎం.ఎల్) మాస్‌లైన్ టేకులగూడెం సర్పంచ్, మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, కార్మిక సంఘం సంయుక్త మండల ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, ధరావత్ సక్రు, ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వి. రాకేష్, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ నాయకుడు రావుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొని మాట్లాడారు.రైతులకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ కల్పించాలని, రైతుల రుణాలను సమగ్రంగా మాఫీ చేసే చట్టాన్ని తక్షణమే తీసుకురావాలని నాయకులు డిమాండ్ చేశారు. అమెరికా, బ్రిటన్, న్యూజిలాండ్ దేశాలతో కుదుర్చుకున్న రైతు వ్యతిరేక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని కోరారు.రైతులపై భారాన్ని మోపే విద్యుత్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని, కార్మికుల హక్కులను హరించే నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు నిజమైన ప్రయోజనం చేకూరే విధంగా పంటల బీమా పథకాన్ని పునర్నిర్మించాలని కోరారు.అదేవిధంగా 2013 భూసేకరణ చట్టం, 2006 అటవీ హక్కుల చట్టం, పోడు భూముల హక్కులు, 2011 కౌలుదారుల చట్టాలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేసి రైతులు, ఆదివాసీలకు న్యాయం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ సామాన్య ప్రజలు, రైతులు, కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీస్తున్నాయని నాయకులు విమర్శించారు. రైతు--కార్మికుల హక్కుల కోసం సాగుతున్న పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గుగ్గిల రాము, గుమ్మడి ఎర్రయ్య, గుమ్మడి కిరణ్, గుమ్మడి కళ్యాణ్ తదితర ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని "జైల్ భరో" కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ సర్కారులో పేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 10 (లోకల్ గైడ్ )పెద్దపల్లి పట్టణంలోని శాంతినగర్ లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నూతన రేషన్ షాపును స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన ప్రభుత్వవిప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అనంతరం ఆషాఢ మాస బోనాల పండుగ మహోత్సవం సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా ప్రధాన రోడ్డులో గల శ్రీ కల్యాణమస్తు షాపింగ్ మాల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోనాల మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ హయంలో పేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని నిరుపేదలకు గత ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు మంజూరు చేయక వారిని మోసం చేశారని కానీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్లో అర్హులైన పేదలందరికీ నూతనంగా రేషన్ కార్డులు మంజూరు చేసి వారందరికీ సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలు సుఖంగా ఉన్నారని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆషాఢ మాసంలో ఘనంగా నిర్వహించే బోనాల పండుగ మన రాష్టానికే ప్రతీకగా నిలిచి మన సంస్కృతి సాంప్రదాయాలను మరింతగా ఉట్టిపడేలా జరుగుతున్నాయని మన బోనాల పండుగను మరింతగా ప్రోత్సహిస్తూ రాష్ట ప్రభుత్వం ఆర్థిక సహాయ సహకారాలు మరియు గుర్తింపును కలిగిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 10 (లోకల్ గైడ్)కేంద్రంలోని ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దతించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సిపిఐ ప్రజా చైతన్య యాత్ర సుల్తానాబాద్ లో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం ప్రారంభించారు.దేశవ్యాప్తంగా బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి, యువజన, మహిళ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి భారత కమ్యూనిస్టు పార్టీ తీసుకున్న దేశవ్యాప్త నిరసన ఉద్యమంలో భాగంగా ప్రజా చైతన్య యాత్ర సుల్తానాబాద్ మండల కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సధానందం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ తో కలసి ప్రారంభించారు.అనంతరం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ దేశంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని విద్యార్థులకు చదువుకునే హక్కు లేకుండా పేపర్ లీకేజీల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును చెలగాటం ఆడుతున్నదని, మతతత్వాన్ని పోషిస్తూ కుల మతాల మధ్య చిచ్చు పెడుతూ దేశంలో అశాంతికి కారణమవుతుందని, ధరల పెరుగుదలతో సామాన్యుల బతుకులు ఆగం చేస్తూ, దేశ సంపదను బడా బాబులకు ధారతత్వం చేస్తుందని అందుకే సిపిఐ ఆధ్వర్యంలో బిజెపి హటావో దేశ్ కి బచావో అనే నినాదంతో సెప్టెంబర్ 1న ఢిల్లీ రాజధానిగా రామ్ లీలా మైదాన్ భారీ బహిరంగ సభ సిపిఐ ఆధ్వర్యంలో జరగబోతుందని దీనిని జయప్రదం కోసం దేశవ్యాప్తంగా ప్రజా చైతన్య యాత్ర సిపిఐ ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రాష్ట్ర నాయకులు గౌతమ్ గోవర్ధన్, గోశికమోహన్, కే కనకరాజు, రామగుండం నగర సిపిఐ కార్పొరేటర్ మార్కాపురీ సూర్య, కోడం స్వామి, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ, తాళ్లపల్లి మల్లయ్య, ఎం ఎల్లయ్య, ఎజ్జ రాజయ్య, ఓదమ్మ ,పూసల రమేష్, ప్రీతం ,శనిగరపు చంద్రశేఖర్, తోడేటి లావణ్య, రచన, ఏం తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి, గట్టయ్యప్రజానాట్యమండలి కళాకారులు తదితరులు సిపిఐ ప్రచార జాత కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరించిన బీజేపీ

మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 10 (లోకల్ గైడ్ )హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ జాతీయ, రాష్ట్ర శాఖల పిలుపు మేరకు ఈరోజు సుల్తానాబాద్ మండల కేంద్రంలో బీజేపీ సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి భారతీయుడిలో దేశభక్తి, జాతీయతా భావాన్ని మరింత బలోపేతం చేయడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు.ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశ సమైక్యత, సమగ్రత,సార్వభౌమత్వాన్ని చాటాలని ఆయన పిలుపునిచ్చారు. దేశం కోసం త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ, జాతీయ జెండాకు గౌరవం ఇవ్వడం ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్,హర్ ఘర్ తిరంగా జిల్లా కో కన్వీనర్ ఉషణ అన్వేష్, కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్ కుమార్,లంక శంకర్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మెండే శంకరయ్య, బండారి లత,మల్కా భాగ్యలక్ష్మి,దాసరి వెంకటేష్,పెరక రమేష్, దొంగల శ్రీనివాస్ రెడ్డి, మనోహర్,వలస సాయి కిరణ్, కొత్తూరి సంపత్,గుర్రం రమేష్,మెంగాని కుమార్, మనుపటి బాలకృష్ణ, ప్రశాంత్, ఈశ్వర్, సుబ్బని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి పెన్షన్ పథకం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 10 (లోకల్ గైడ్)సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టినటువంటి పెన్షన్ పథకాన్ని నిరుపేదలైనటువంటి అర్హులైనటువంటి వారు ఆగస్టు (15) నుండి పెన్షన్లు ఇచ్చేందుకుగాను 11వార్డులో అర్హులైనవారి ఇంటికి ప్రత్యేకంగా వెళ్లి ఫార్మ్స్ నింపుతున్న మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ కల్వల శంకరమ్మ ఓదేలు మున్సిపల్ సిబ్బంది.నోట్: పెన్షన్ కు అర్హులు ఎవరెవరు అంటే ఒంటరి మహిళలు , వికలాంగులు పుట్టుకతో అంగవైకల్యం కలిగినవారు, గీతా కార్మికులు, నేత కార్మికులు మాత్రమే అర్హులు. వృద్ధులకు మాత్రం తర్వాత ఇవ్వబడును దయచేసి ప్రజలు గమనించగలరు.

# పోలీస్ ఉద్యోగార్థులకు ఐక్యత ఫౌండేషన్ అండ

కల్వకుర్తిలో ఆగస్టు 16 నుంచి , కానిస్టేబుల్ ఉచిత శిక్షణ రెండో బ్యాచ్ ప్రారంభం



లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 10:నియోజకవర్గ గ్రామీణ ప్రాంత యువతకు ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో చేయూత అందించాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ మరో ముందడుగు వేసింది. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఈవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గ యువత కోసం నిర్వహిస్తున్న ఎస్సై, కానిస్టేబుల్ ఉచిత శిక్షణ తరగతుల రెండో బ్యాచ్ ఈ నెల 16వ తేదీ ఆదివారం నుంచి ప్రారంభం కానుంది.నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి యువతకు అందుబాటులో ఉండేలా నిర్వహించిన మొదటి బ్యాచ్ విజయవంతంగా పూర్తికాగా, అదే అనుభవంతో రెండో బ్యాచ్‌ను మరింత మెరుగైన ప్రణాళికతో ప్రారంభించేందుకు ఫౌండేషన్ ఏర్పాట్లు పూర్తి చేసింది.కల్వకుర్తిలోని ఓల్డ్ కృష్ణవేణి జూనియర్ కాలేజ్ బిల్డింగ్, ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా ఈ ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. పోలీస్ శాఖలో ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో ఉన్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ నిర్వాహకులు కోరారు.శిక్షణలో ప్రత్యేకతలురాష్ట్రస్థాయిలో అత్యుత్తమ అధ్యాపక బృందంతో శిక్షణ అందించడంతో పాటు ప్రతిరోజూ 9 గంటల పాటు ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నారు. విద్యార్థుల ప్రగతిని నిరంతరం అంచనా వేసేందుకు రోజువారీ టెస్టులతో పాటు ప్రతి వారం గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తారు. తాజా సిలబస్‌కు అనుగుణంగా పాఠ్యాంశాలను బోధించడంతో పాటు నాన్-మ్యాథ్స్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోనున్నారు.ఈ శిక్షణ పూర్తిగా ఉచితంగా అందించడం విశేషం. గ్రామీణ ప్రాంత యువతకు ఆర్థిక భారం లేకుండా నాణ్యమైన శిక్షణ అందించి, పోలీస్ ఉద్యోగాల సాధనకు అవసరమైన పోటీ పరీక్షలపై అవగాహన, ప్రణాళికాబద్ధమైన సిద్ధత కల్పించడమే తమ లక్ష్యమని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.రిజిస్ట్రేషన్ వివరాలుఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు 6300553467 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉన్న నియోజకవర్గ యువత ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, పట్టుదలతో సాధన చేసి ఉద్యోగాలను సాధించాలని ఐక్యత ఫౌండేషన్ ఆకాంక్షించింది.

# పక్కవారి భూమితో అక్రమ రిజిస్ట్రేషన్లు.. మనోవేదనతో వేముల వెంకటాద్రి మృతి!

కేసముద్రంలో కబ్జాకోరుల హల్‌చల్.

...మా నాన్న వారి వల్లన్నే చనిపోయాడు :సోషకండ్ల రాధిక, రజిత మాట్లాడుతూ

పసుపు-కుంకుమ భూమిపై కన్నేసి ప్రాణాలు తీశారని కుమార్తెల ఆవేదన....

కుంచాల పుల్లయ్య, వేముల శ్రీనివాస్ రెడ్డిల వేధింపులతోనే మా నాన్న మరణం!

పసుపు కుంకు భూమిని ఆక్రమించిన అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి..




లోకల్ గైడ్ ఆగస్టు 10 మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం లో ధరణి లోపాలు, నకిలీ రిజిస్ట్రేషన్లతో హక్కుల కాలరాత పక్కవారి భూమిని చూపి అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వేముల శ్రీనివాస్ రెడ్డి, చేసిన కుంచాల పుల్లయ్యమానసిక, ఆర్థిక వేధింపులు తట్టుకోలేక మృతి చెందిన వేముల వెంకటాద్రిశ్రీనివాస్ రెడ్డి పై ఇదివరకే సైనికుని కుటుంభం భూమి కబ్జా పై ఆరోపణలు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ ప్రభుత్వం యంత్రాంగంలో ఉన్న సాంకేతిక లోపాలను, అప్పటి అధికారుల నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకుని అక్రమ భూ ఆక్రమణలకు పాల్పడుతూ, అమాయక రైతులను మానసిక నరకానికి గురిచేసి ప్రాణాలు తీస్తున్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. వివరలోకి వెళితే కేసముద్రం రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 262/36/1 లో కుంచాల పుల్లయ్య అనే వ్యక్తికి గతంలో 20 గుంటల భూమి ఉంది. ఇందులో =ఒదీ రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణం నిమిత్తం అప్పటి ప్రభుత్వం 5 గుంటల భూమిని సేకరించి, దానికి సంబంధించిన పరిహారాన్ని కూడా పుల్లయ్యకు చెల్లించింది. అయితే, ధరణి పోర్టల్‌లో ఆ 5 గుంటల భూమి తొలగించకపోవడంతో (15 గుంటలకు బదులుగా 20 గుంటలుగానే చూపిస్తుండటంతో), దానిని ఆసరాగా చేసుకుని కుంచాల పుల్లయ్య మరియు వేముల శ్రీనివాస్ రెడ్డి అక్రమ ప్లాన్ వేశారు.అప్పటి కేసముద్రం ఎమ్మార్వో, అధికారులతో చేతులు కలిపి రోడ్డు కింద పోయిన భూమి విషయం దాచిపెట్టి, పక్కనే ఉన్న వేముల పిచ్చిరెడ్డి గారి వారసులైన వేముల వెంకటాద్రి గారి కుటుంబ భూమి హద్దులను చూపెట్టారు. పరస్పర ఒప్పందంతో 2023 మే 15న కుంచాల పుల్లయ్య నుండి వేముల శ్రీనివాస్ రెడ్డి 5 గుంటల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. భూమి విషయంలో ఏ సమస్య వచ్చినా తాను చూసుకుంటానని శ్రీనివాస్ రెడ్డి, పుల్లయ్యకు ఒక ఒప్పంద పత్రం (అగ్రిమెంట్) కూడా రాసి ఇవ్వడం గమనార్హం.

### మానసిక నరకం.. చివరకు ప్రాణాలర్పణ:

వేముల వెంకటాద్రి గారు తమకు వారసత్వంగా వచ్చిన 10 గుంటల భూమిలో కొంత భాగాన్ని తమ కుమార్తెలకు పసుపు-కుంకుమ కింద రాసివ్వగా, ఆ భూమిపై శ్రీనివాస్ రెడ్డి, అతని అనుచరులు కన్ను వేశారు. 2023 నుండి వెంకటాద్రి కుటుంబ సభ్యులను, ఆయన కుమార్తెలను భూమి మీదకి వచ్చి భయభ్రాంతులకు గురిచేస్తూ, మానసికంగా, ఆర్థికంగా నిరంతరం వేధింపులకు గురిచేశారు.తమ హక్కుగా వచ్చిన భూమి ఆక్రమణకు గురికావడం, నిరంతరం ఎదురవుతున్న బెదిరింపులు, ఆర్థిక నష్టంతో వేముల వెంకటాద్రి గారు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. గత మూడు సంవత్సరాలుగా బాధపడుతున్న ఆయన, ఈ వేధింపుల భారం తాళలేక ఆరోగ్యపరిస్థితి విషమించి 29 జూన్ 2026న మరణించారు.

### ఆక్రమణల పర్వం

### - అక్రమార్కుల వైఖరి:

వేముల శ్రీనివాస్ రెడ్డి అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ నాయకుల వెంట తిరుగుతూ అక్రమ కబ్జాలకు పాల్పడుతున్నాడని బాధిత కుటుంబం ఆరోపించింది. గతంలో కూడా ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి చెందిన 80 గజాల భూమిని, అలాగే ఒక సైనికుడి కుటుంబ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని, వారిపైనే అక్రమ కేసులు బనాయించిన చరిత్ర శ్రీనివాస్ రెడ్డికి ఉందని తెలిపారు. ఈ ఆక్రమణలపై స్థానిక ఎమ్మెల్యేకు మరియు వేం నరేందర్ రెడ్డి గారికి ఇదివరకే పలుమార్లు ఫిర్యాదు చేయడం జరిగిందని బాధితులు తెలిపారు.ఇటువంటి వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలనీ కోరారు.బాధిత కుటుంబం డిమాండ్: సోషకండ్ల రాధిక, నందిగామ రజిత "మా నాన్నగారు మాకు ఎంతో ప్రేమతో 'పసుపు-కుంకుమ' కింద ఇచ్చిన ఆ భూమియే ఈరోజు ఆయన ప్రాణాలను బలిగొంటుందని కలనైనా ఊహించలేదు. రోడ్డు నిర్మాణంలో పోగా మిగిలిన భూమి విషయంలో అబద్ధాలు చెప్పి, ప్రభుత్వం నుండి నష్టపరిహారం పొంది కూడా, కుంచాల పుల్లయ్య మరియు వేముల శ్రీనివాస్ రెడ్డి కుమ్మక్కై మా భూమి హద్దులను చూపి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. మా నాన్నగారు మాకిచ్చిన భూమిని కళ్లముందే కబ్జా చేస్తుంటే, గడచిన మూడేళ్లుగా ఆ అన్యాయాన్ని తట్టుకోలేక ఆయన అనుభవించిన తీవ్రమైన మానసిక వేదన, ఆర్థిక ఇబ్బందులే ఈరోజు మమ్మల్ని అనాథలను చేశాయి. శ్రీనివాస్ రెడ్డి, పుల్లయ్యలు పెట్టిన నరక యాతన భరించలేక జూన్ 29న మా నాన్నగారు మరణించడంతో, ఈరోజు మా ఇల్లు తీరని శోకసముద్రంలో మునిగిపోయింది. మా తండ్రి మరణానికి, మా కుటుంబానికి జరిగిన ఈ ఘోర అన్యాయానికి కారణమైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని , మా 'పసుపు-కుంకుమ' భూమిని మాకు దక్కేలా అధికారులు న్యాయం చేయాలి" అని వెంకటాద్రి కుమార్తెలు రాధిక, రజిత తమ కంటిపాపల నీళ్లతో రోదిస్తూ డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజా చైతన్యమే ఆయుధం

మోదీ పాలనలో కార్పొరేట్లకు వరాలు..

రైతులకు కన్నీళ్లే మిగిలాయి

శ్రీరాముడి పేరుతో రాముడి నిధులకే

టోకరా.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలి:

సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్




ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి):లోకల్ గైడ్, ఆగస్టు 10 : దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదకర పరిస్థితుల్లోకి వెళ్తోందని, ప్రజాస్వామ్య పరిరక్షణకు రాజకీయ మార్పు అత్యవసరమని సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. ప్రజలను చైతన్యవంతులను చేయడమే లక్ష్యంగా సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య యాత్ర సోమవారం సింగరేణి మండలంలోని పలు గ్రామాల్లో కొనసాగింది. మాదారం, కారేపల్లి, కారేపల్లి క్రాస్‌రోడ్ ప్రాంతాల్లో నిర్వహించిన సభల్లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పదేళ్లకు పైగా అధికారంలో ఉన్నప్పటికీ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే చర్యలు చేపట్టకుండా, సామాన్యులపై ఆర్థిక భారాన్ని పెంచుతోందని ఆరోపించారు

### .రైతులకు రుణమాఫీ లేదు.. కార్పొరేట్లకు వేల కోట్ల మాఫీ:

రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాల్సిన కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టిందని సురేష్ విమర్శించారు. ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ పెట్టుబడుల ధరలు భారీగా పెరగడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం.. రైతుల రుణాలను మాత్రం పట్టించుకోకపోవడం వివక్షకు నిదర్శనమన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### 'జై శ్రీరామ్' అంటూ.. రాముడి నిధులకే టోకరా:

అయోధ్య రామాలయానికి సంబంధించిన విరాళాలు, నిధుల వినియోగంపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ డిమాండ్ చేస్తోందని సురేష్ అన్నారు. "జై శ్రీరామ్ అంటూ రాముడి పేరును రాజకీయంగా ఉపయోగించుకుంటూ.. చివరకు శ్రీరాముడి నిధులకే టోకరా వేయడం దారుణం" అని ఆయన వ్యాఖ్యానించారు. మోదీ ప్రభుత్వ విధానాలు కార్పొరేట్ వర్గాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఉన్నాయని, సామాన్య ప్రజలు, రైతులు, కార్మికుల ప్రయోజనాలు విస్మరించబడుతున్నాయని ఆరోపించారు.

### రాష్ట్ర ప్రభుత్వంపైనా విమర్శలు:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో వందలాది హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే వాటిలో కొన్నింటిని మాత్రమే అమలు చేసి మిగిలిన హామీలను విస్మరించిందని దండి సురేష్ విమర్శించారు. ముఖ్యంగా రైతుల రుణమాఫీ విషయంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో సఫలం కాలేదని ఆరోపించారు. రుణమాఫీ అర్హత ఉన్న ప్రతి రైతుకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని, ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరక్షరాస్యులైన రైతులకు యాప్‌ల ఆధారంగా ఎరువుల పంపిణీ చేయడం ఇబ్బందికరంగా మారిందని, మార్కెట్‌లో ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

### ప్రభుత్వ కార్యాలయాల్లో జవాబుదారీతనం ఏది?

ప్రభుత్వ శాఖల్లో జవాబుదారీతనం లోపించిందని సురేష్ అన్నారు. సామాన్య ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే పరిస్థితి లేకుండా పోయిందని విమర్శించారు. ప్రజా సమస్యలపై మంత్రులు, అధికారులు తక్షణమే స్పందించి పరిష్కార మార్గాలు చూపాలని డిమాండ్ చేశారు. దేశంలో అనేక చారిత్రక పోరాటాల ద్వారా ప్రజల హక్కులు, సంక్షేమ పథకాలు సాధించడంలో కమ్యూనిస్టు పార్టీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని సీపీఐ నిరంతరం డిమాండ్ చేస్తోందన్నారు. హామీల అమలులో నిర్లక్ష్యం కొనసాగితే ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని, ప్రభుత్వాలు ప్రజాగ్రహాన్ని ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యాద్రబాబు, ఏపూరి లత తదితరులు ప్రసంగించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు అజ్మీర్ రామ్మూర్తి, రావి శివరామకృష్ణ, పోటు కళావతి, సీహెచ్. సీతామహాలక్ష్మి, యంగళ ఆనందరావు, జిల్లా నాయకులు శ్రావణ్, తాటి నిర్మల, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, తాతా వెంకటేశ్వర్లు, వీరునాయక్, ఉంగరాల సుధాకర్‌రావు, చెన్నంశెట్టి భూసయ్య, దల్‌సింగ్, పుచ్చకాయల శ్రీను, బట్టు సంగయ్య, బొమ్మల కృష్ణ, రాయల రామారావు, అమ్మర్ జానీ తదితరులు పాల్గొన్నారు. మాదారం మాజీ సర్పంచ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు జన చైతన్య యాత్రకు సంఘీభావం తెలిపారు.

# కాంగ్రెస్ బలోపేతానికి కిషన్‌రెడ్డి సేవలు అభినందనీయం

ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడు.. జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రశంసలు



లోకల్ గైడ్ -- ఆమనగల్లు, ఆగస్టు 10:రంగారెడ్డి జిల్లా మాడ్గుల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బట్టు కిషన్‌రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం మాడ్గుల్ మండల కేంద్రంలోని వాసవి ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమనగల్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు అవ్వారి శివలింగంతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బట్టు కిషన్‌రెడ్డిని పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కిషన్‌రెడ్డి సేవలు ప్రశంసనీయంఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. బట్టు కిషన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్న సీనియర్ నాయకుడని, పార్టీ బలోపేతం కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. మాడ్గుల్ మండలంలో పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని కొనియాడారు.కిషన్‌రెడ్డి రాజకీయాల్లో పదవులకంటే ప్రజాసేవకే ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నారని, పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి సమస్యలను తన సమస్యలుగా భావించే నాయకుడిగా గుర్తింపు పొందారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌గా పనిచేసిన సమయంలో రైతులు, వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్యలపై స్పందిస్తూ వారి సంక్షేమానికి కృషి చేశారని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత సేవ చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆకాంక్షించారు.కిషన్‌రెడ్డి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని, ప్రజలకు మరింత సేవ చేసే శక్తి, సామర్థ్యాలు ఆయనకు కలగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.జన్మదిన వేడుకల్లో కల్వకుర్తి నియోజకవర్గంనుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కిషన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కిషన్‌రెడ్డి సేవా దృక్పథాన్ని, కార్యకర్తల పట్ల ఆయన చూపే ఆప్యాయతను కొనియాడారు.కార్యక్రమంలో కొండల్‌రెడ్డి, నాజర్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి ఫరీద్, శ్రీను నాయక్, గోపాల్ నాయక్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మాడ్గుల్ మండల ప్రజలు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## వినాయకుడి నూతన మండప నిర్మాణానికి భూమి పూజ

పాల్గొన్న సర్పంచ్ రాజు నాయక్ జవాన్

ఉప సర్పంచ్ తావు సింగ్ నాయక్ వార్డు సభ్యులు వినాయక కమిటీ సభ్యులు



( లోకల్ గైడ్ షాద్నగర్ )ఫరూక్నగర్ మండలం కడియాల కుంట తండా పరిధిలోని వినాయక మండపాన్ని పునర్నిర్మాణంలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న వినాయక మండపాన్ని సోమవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కడియాలకుంట తండా సర్పంచ్ రాజు నాయక్ చౌహన్ అతిథిగా పాల్గొని పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. త్వరలో వచ్చే వినాయక చవితి వరకు ఈ మండపాన్ని ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాండ సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్ ఉప సర్పంచ్ తావు సింగ్ నాయక్ వార్డు సభ్యులు తావు సింగ్, దేవి రవీందర్, తండా పెద్దలు శంకర్ నాయక్ రాథ్లావత్ రమేష్ వివేక్ రాజు వినాయక కమిటీ మెంబర్స్ రాజేష్ దీప్లా శివ రాజు మరియు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట...కొడంగల్ ఎత్తిపోతల్లో భారీ కుంభ కోణం

భూ నిర్వాసితులకు అన్యాయం చేస్తే సహించేది లేదు

రైతులకు అండగా బిజెపి ఉంటుంది బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావునామాజీ



నారాయణపేట ఆగస్టు 10: నారాయణపేట .కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భారీ అవినీతి కుంభకోణం జరుగుతున్నదని భూ నిర్వాసితుల కు అన్యాయం చేస్తే సహించేది లేదని రైతులకు అండగా బిజెపి నిలబడుతుందని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ స్పష్టం చేశారు.నారాయణపేట మండలం పేరపళ్ళ గ్రామ రైతులతో సోమవారం బిజెపి నాయకులు నాగు రావు నామాజీ,బిజెపి రాష్ట్ర నాయకులు పగుడా కుల శ్రీనివాసు లు,బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, ఉపాధ్యక్షుడు కే.శ్రీనివాసులు,జిల్లా కోశాధికారి సిద్ధి వెంకట్ రాములు జిల్లానాయకులు సాయిబన్న,కిరణ్ ముఖా ముఖి కార్యక్రమం నిర్వ హించారు.బాధిత రైతుల తో మాట్లాడి వారికి జరుగుతున్న అన్యాయంపై తెలుసుకున్నారు.ఈ సంద ర్భంగా వారు జయమ్మ చెరువు ను సైతం పరిశీ లించారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈ ఎత్తిపోతల కింద ఒక్క పేరపళ్ళ గ్రామంలోనే భారీ కుంభకోణం జరిగింద న్నారు.కుంభకోణం ఐదు టిఎంసి తీస్తామని,30 సార్లు సర్వే చేసిన రైతులకు ఎలాంటి లాభం చేకూర్చలే దని అన్నారు. సర్వే నంబర్ 11,92 ,87న భూమిలో ఎవరెవరు కాస్తుల్లో ఉన్నారు. అధికారులు ఏమి పట్టించుకోవడం లేద న్నారు.రైతులు భూమి ఇస్తున్న అధికారులు పెదవి విప్ప డం లేదన్నారు. 100 ఎకరాలకు కొత్త పాసు బుక్కులు వస్తున్నాయని దీంతో అసలైన రైతులకు అన్యాయం జరుగుతుంద న్నారు.ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరిగిన సహించేది లేదని స్పష్టం చేశారు.అన్యాయం జరిగితే బీజేపీ రైతులకు అండగా నిలుస్తుందని ఉద్యమి స్తుందని తెలిపారు.101 సర్వేలో పరిస్థితి ఏమిటి? సీఎం జిల్లా అయినా రైతు లకు పెద్ద ఎత్తున మోసం జరుగుతున్నదన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్ర మే పంట నష్టం ఇస్తున్నా రు.రాజకీయ నాయకుల మాటలు అధికారులు వింటే గతంలో ఆర్డీవోకు పట్టిన గతే పట్టిస్తామని హెచ్చరించారు.ఈ అవినీ తిపై చర్యలు తీసు కోవాల ని,రైతులకు న్యాయం చేయాలని 20 రోజుల్లో అధికారుల్లో చలనం లేకపో తే బిజెపి ఉద్యమానికి శ్రీకారం చుడుతామని స్పష్టం చేశారు.

## బాల్య వివాహాల నిర్మూల నలో మత పెద్దల పాత్ర కీలకం

కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట ఆగస్టు 10:బాల్య వివాహాల నిర్మూల నలో మతపెద్దల పాత్ర కీలకమని నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక ఒక ప్రకటనలో పేర్కొన్నారు.బాల్య వివాహాల నిరోధక చట్టం--2006ను సమర్థవం తంగా అమలు చేయడంతో పాటు, బాల్య వివాహాల నివారణలో మత పెద్దల పాత్రపై అవగాహన కల్పిం చేందుకు పూజారులు, ఖాజీలు, పాస్టర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సదస్సు ఈ నెల12 న ఉదయం 10.00 గంటలకుస్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, సింగారం 'శ' రోడ్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.బాల్య వివాహాల వల్ల కలిగే చట్టపరమైన, సామాజిక, ఆరోగ్యపరమైన దుష్పరిణామాలు, అలాగే బాల్య వివాహాలను అరిక ట్టడంలో మత పెద్దలు పోషించాల్సిన బాధ్యతలు, వారి పాత్రపై ఈ కార్యక్రమం లో ప్రత్యేకంగా అవగాహన కల్పించనున్నారన్నారు.జిల్లాలోని గ్రామ పంచాయ తీల పరిధిలో ఉన్న పూజా రులు, ఖాజీలు, పాస్టర్లను గుర్తించి, వారికి వ్యక్తిగతం గా ఆహ్వానం అందించి, కార్యక్రమానికితప్పనిసరిగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీఅధికారి,మున్సిపల్ కమిషనర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారు లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలె క్టర్ ఆదేశించారు.బాల్య వివాహాల నిర్మూలనకు ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ఈ మత పెద్దలు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## ట్రాన్స్‌ఫార్మర్ నిర్లక్ష్యానికి మూగజీవి బలి..

బాధిత కుటుంబానికి తక్షణమే పరిహారం ఇవ్వాలి: సర్పంచ్ దేవులపల్లి విజయ్ కుమార్

విద్యుత్ భద్రతపై అధికారుల నిర్లక్ష్యం! ప్రమాదకర ట్రాన్స్‌ఫార్మర్లపై తక్షణ చర్యలు తీసుకోవాలి

గేదెను కోల్పోయిన నూకల పోల్ రాజుకు అండగా సర్పంచ్ విజయ్‌కుమార్...



ములుగు జిల్లా శంకరాజుపల్లి, ఏటూరునాగారం : లోకల్ గైడ్ ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం శంకరాజుపల్లి గ్రామంలో విద్యుత్ ప్రమాదం చోటుచేసుకుని నూకల పోల్ రాజుకు చెందిన గేదె మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ప్రమాదకర పరిస్థితుల కారణంగా గేదె విద్యుదాఘాతానికి గురై ప్రాణాలు కోల్పోయింది. ఘటనపై సమాచారం అందుకున్న స్థానిక సర్పంచ్ దేవులపల్లి విజయ్‌కుమార్ వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.



విద్యుత్ ప్రమాదానికి కారణమైన సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే విద్యుత్ సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టారు. గేదెను కోల్పోయిన నూకల పోల్ రాజు కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ విజయ్‌కుమార్ ప్రభుత్వం నుంచి నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందేలా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మూగజీవి ప్రాణం కోల్పోయిన ఈ ఘటనను ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు సీరియస్‌గా తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు, వేలాడుతున్న వైర్లను వెంటనే పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా సాహితి మణిపూసలు పుస్తకావిష్కరణ

కవి రచయిత కోట్ల దయానందం

రచించిన సాహిత్యలు

పాల్గొన్న లోకల్ గైడ్ తెలుగు దినపత్రిక ఎడిటర్ చిలుక మర్రి రామ్ రెడ్డి











( లోకల్ గైడ్ షాద్నగర్ )సాహిత్యం సమాజానికి దర్పణమే కాదు---దిశానిర్దేశం చేసే దీపిక కూడా. అలాంటి సాహిత్య సుగంధాలను వెదజల్లే వేదికగా "సాహితి మణిపూసలు" పుస్తకావిష్కరణ మహోత్సవం షాద్‌నగర్‌లో వైభవంగా, సాహిత్య శోభతో అలరించింది.సాహితి కళాభారతి, అనంత సాహిత్య సాంస్కృతిక సంయుక్త వేదికల ఆధ్వర్యంలో ఆదివారంషాద్‌నగర్‌లోని పెన్షనర్ భవన్ సాహితీప్రియుల సందడితో కళకళలాడింది. కవి హృదయాల స్పందనలు, సాహితీ మిత్రుల ఆత్మీయ పలకరింపులు, మణిపూసల పరిమళాలతో ఆ ప్రాంగణం ఒక సాహిత్య నందనవనాన్ని తలపించింది.హరీష్ శర్మఈ సభకు అధ్యక్షత వహించగా, ప్రముఖ సాహితీవేత్తలు, కవులు, ఉపాధ్యాయులు, సాహితీప్రియులు విశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి వన్నె తెచ్చారు.సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన శతావధాని ఐతగోని వెంకటేశ్వర్లు తన విలక్షణమైన పద్యధారతో సభికులను ఆకట్టుకున్నారు. తెలుగు సాహిత్యంలో మణిపూసల ప్రక్రియకు ఉన్న విశిష్టతను, నిర్మాణ సౌందర్యాన్ని, భావవ్యక్తీకరణలో ప్రత్యేకతను వివరించి సాహిత్యాభిమానులను అలరించారు. అనంతరం ఆవిష్కర్త వెల్దండ రామారావు "సాహితి మణిపూసలు" గ్రంథాన్ని ఆవిష్కరించారు. పుస్తకాన్ని ఆవిష్కరించి రచయిత సాహిత్య ప్రయాణంలో ఇది ఒక మైలురాయిగా నిలిచిందన్నారు.కోట్ల దయానందంని అభినందిస్తూ, ఆయన సాహిత్య కృషి మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. విశిష్ట అతిథి వంగూరి గంగిరెడ్డి మణిపూసల విశిష్టతను సోదాహరణంగా వివరించారు. గౌరవ అతిథి అనంత సాహిత్య వేదిక అధ్యక్షులు ఆశీర్వాదం మణిపూసల గానంతో రంజింపజేసారు. ప్రత్యేక అతిథి అష్టావధాని కమలేష్ ఇంతింతై వటుడింతై అన్నట్లుగా సాగిన మణిపూసల విస్తృతి కళ్లకు కట్టారు. "మణిపూసల" సాహిత్య ప్రక్రియ రూపకర్త, ఆత్మీయ అతిథి వడిచర్ల సత్యం మణిపూసల ప్రక్రియ సృష్టి నేపథ్యాన్ని సమగ్రంగా వివరించి మణిపూసల ప్రత్యేకతను విశ్లేషించారు.కోట్ల దయానందం రచనా వైవిధ్యం, అంత్యప్రాసల ఎంపికలోని నైపుణ్యం, భావవ్యక్తీకరణలోని సహజత్వం, సమాజం పట్ల ఆయనకున్న బాధ్యత, సాహిత్యం పట్ల ఆయనకున్న అంకితభావం వక్తల ప్రసంగాల్లో ప్రత్యేకంగా ప్రతిధ్వనించాయి. భావసౌందర్యానికి అద్దం పట్టిన గ్రంథ సమీక్షమరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది గ్రంథ సమీక్ష. ప్రముఖ పుస్తక సమీక్షకులు, తెలుగు ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి "సాహితి మణిపూసలు" గ్రంథంలోని కవితలను లోతుగా పరిశీలిస్తూ, వాటిలోని భావసౌందర్యం, భాషా పటిమ, శిల్ప నైపుణ్యం, సామాజిక స్పృహ, నైతిక విలువలు వంటి అంశాలను సభికుల ముందుంచారు.కవి తన చుట్టూ ఉన్న సమాజాన్ని ఎంత సున్నితంగా పరిశీలించాడో, ఆ అనుభవాలను ఎంత సహజమైన భాషలో కవిత్వంగా మలిచాడో ఆయన విశ్లేషించారు. సభ సమన్వయకర్తగా దత్తాత్రేయులు వారికి తోడుగా కృష్ణయ్య నర్సింహులు అంజమ్మ వ్యవహరించారుగ్రంథకర్త కోట్ల దయానందం మాట్లాడుతూ.. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. గురువుకు సన్మానం ఈ సందర్భంగా తనకు ప్రాథమిక విద్యా సమయంలోనే తెలుగు పట్ల మక్కువ కలిగేలా ప్రోత్సహించడంవలననే తాను తెలుగు జర్నలిస్టును అయ్యి అంచెలంచెలుగా ఎదిగి " తెలంగాణ లోకల్ గైడ్" దినపత్రిక ఎడిటర్ స్థాయికి చేరుకున్నానని సి హెచ్ రామిరెడ్డి గురువులు దయానందం ను ఈ సందర్భంగా సన్మానిస్తూ తన అభిప్రాయాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సుధీర్ మాజీ కౌన్సిలర్ వెంకట్రామిరెడ్డి కవులు వెన్నెల సత్యం నరేందర్ రవిందర్ మరియు రచయిత బందువులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## మత్స్యకారులకు సామాజి క భద్రత ...తెలంగాణ ప్రభుత్వ భరోసా

4.21 లక్షలకుపైగా మత్స్యకారులకు గ్రూప్ ప్రమాద బీమా

ప్రమాదవశాత్తు మర ణం, వికలాంగతకు రూ.5 లక్షల వరకు బీమా రక్షణ మంత్రి వాకిటి శ్రీహరి



నారాయణపేట ఆగస్టు 10:2026-27 ఆర్థిక సంవత్స రానికి రాష్ట్రంలోని 4,21, 767 మంది నమోదిత మత్స్యకారులకు గ్రూప్ ప్రమాద బీమా పథకం అమలు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపిందని రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీ సులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఒక ప్రకటన లో తెలిపారు. మత్స్యకారు ల సంక్షేమం, జీవనోపాధి భద్రత, సామాజిక రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. ప్రమా దవశాత్తు మరణం లేదా శాశ్వత వైకల్యానికి గురైన మత్స్యకారుల కుటుంబాల కు ఆర్థిక భరోసా కల్పించా లనే ఉద్దేశంతో ఈ గ్రూప్ ప్రమాద బీమా పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలి పారు.2026-27 సంవత్స రంలో 18 నుంచి 70 సంవత్సరాల వయస్సు గల 4,21,767 మంది నమో దిత మత్స్యకారులు ఈ పథకం పరిధిలోకి వస్తారని మంత్రి వెల్లడించారు. ఒక్కో లబ్ధిదారునికి రూ.79.96 బీమా ప్రీమియం ఉండగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో ప్రీమి యం భరిస్తాయని తెలిపా రు. రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగారూ.21,34,79,673 చెల్లిస్తుందని, తద్వారా అర్హులైన మత్స్యకారులపై ఎలాంటి ఆర్థిక భారం ఉండ దని స్పష్టం చేశారు.బీమా పథకం ద్వారా అందే ప్రయోజనాలుప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే -- రూ.5.00 లక్షలు,శాశ్వత సంపూర్ణ వైకల్యానికి -- రూ.5.00 లక్షలు,శాశ్వత పాక్షిక వైకల్యానికి -- రూ.2.50 లక్షలు, ప్రమాదవశాత్తు ఆసుపత్రిలో చికిత్స పొంది తే -- గరిష్ఠంగారూ.25,000 వరకు వైద్య సహాయం2026 జూన్ 1 నుంచి అమల్లోకి వచ్చే పాలసీ కాలంలో అర్హులైన ప్రతి నమోదిత మత్స్యకారుడికి నిరంతర బీమా రక్షణ అందేలా మత్స్యశాఖ అన్ని చర్యలు చేపట్టిందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.మత్స్యకారుల కుటుంబా లకు ప్రమాద సమయంలో అండగా నిలవడంతో పాటు, వారి భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న అనేక కార్య క్రమాల్లో భాగంగా గ్రూప్ ప్రమాద బీమా పథకం కీలక మైనదని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నమోదిత మత్స్యకారులు, వారి కుటుంబాలకు సమగ్ర సామాజిక భద్రత, ఆర్థిక రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.

## ఇంటిపై జాతీయ పతాకా న్ని ఆవిష్కరించిన కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్.



నారాయణపేట ఆగస్టు 10:ఘర్ ఘర్ తిరంగా హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన సందర్భంగా సోమవారం నారాయణ పేట లో తన ఇంటిపై కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం స్వతంత్ర ఉద్యమం నాటికి దేశంలో దాదాపు 10 కోట్ల మంది భారతీయులు తమ తమ ఇళ్లపై 15 ఆగస్టు నాడు మరి అంతకు ముందు మూడు రోజులు జాతీయ జెండాను ఆవిష్కరించి కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలబడ్డరని అన్నారు.ఆ పిలుపుకు కొనసాగింపుగా ఈ సంవత్సరము ""1942 ఆగస్టు 9న జరిగిన క్విట్ ఇండియా ఉద్యమం"" స్ఫూర్తితో ఆగస్టు 9 నుండి 17 ఆగస్టు వరకు దేశవ్యా ప్తంగా ప్రతి ఊరిలో ప్రతి ఇంటి పై భారత జాతీయ జెండాను ఎగురవేసి జాతీ య స్ఫూర్తిని పెంపొందించా లని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఆగస్టు 10వ తేదీ నుండి 15 ఆగస్టు వరకు ప్రతి ఒక్కరూ ఈ ""పూర్వ జెండా ప్రతి ఇంటి పై జెండా"" ఎగరాలని కోరారు.ఇదే స్ఫూర్తితో నారాయణపేట జిల్లా కేంద్రంతో పాటు ప్రతి పల్లెలో ప్రతి ఇంటి పైన జెండాను ఎగుర వేయవల సిందిగా భారతీయులం దరినీ కోరినారు.ఈ పిలుపును అమలు చేసి దేశద్రోహుల ఆట కట్టివే యాలని ప్రతి ఒక్కరిలో జాతీయ జెండాపై భక్తిని పెంచాలని దేశభక్తిని రగి లించాలని జాతి పునర్ నిర్మాణంలో భాగస్వా ములు కావాలని రాజకీ యాలకు అతీతంగా ప్రతి భారతీయుడు ఈ స్వాతం త్ర దినోత్సవ శుభాకాంక్షలు జాతీయ జెండాలు ఎగుర వేసి మరొకసారి దేశభక్తి చాటుకోవాలని పిలుపునిచ్చారు.

## గ్రామానికి వెలుగు వస్తే ప్రజలకు భద్రత ఉంటుంది

మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి

ప్రజలకు ఉపయోగపడే పనులే నిజమైన అభివృద్ధి

మల్లాపూర్ సర్పంచ్ చిట్టేడి నరసింహారెడ్డిసొంత నిధులతో మల్లాపూర్ లో 04 ఐమాక్స్ లైట్స్ ఏర్పాటు

హర్షం వ్యక్తం చేస్తున్న వివిధ గ్రామాల ప్రజలు



కొత్తూరు ఆగస్టు 10 (లోకల్ గైడ్)గ్రామానికి వెలుగు వస్తే ప్రజలకు భద్రత ఉంటుందని మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు. కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామంలో సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 4 ఐమాక్స్ లైట్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాత్రి విధులు ముగించుకొని ఇళ్లకు వెళ్లే రైతులు,కార్మికులు, వ్యాపారులు అత్యవసర పనుల కోసం బయటకు వచ్చే ప్రజలకు కూడా ఈ లైటింగ్ ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా మల్లాపూర్ సర్పంచ్ నరసింహ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ నిధుల కోసం ఎదురు చూడకుండా సొంత నిధులతో గ్రామానికి అవసరమైన లైటింగ్ సదుపాయం కల్పించడం అభినందనీయమని మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి అన్నారు. ఐమాక్స్ లైట్స్ కేవలం విద్యుత్ దీపాలు మాత్రమే కాకుండా.. రాత్రి వేళల్లో ప్రజలకు భద్రతకు ప్రతికగా నిలుస్తాయని గ్రామస్తులు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచులు రాములు గౌడ్,శంకర్ నాయక్, వార్డ్ సభ్యులు పవిత్ర జయేందర్ రెడ్డి,స్వాతి రాజేష్,జార్జ్ రెడ్డి,మాజీ సర్పంచులు రాజు,రవి నాయక్,నాయకులు పాపిరెడ్డి,దయానంద్ రెడ్డి, దామోదర్ రెడ్డి,పిన్నింటి సుభాష్ రెడ్డి,శేఖర్ రెడ్డి,కృష్ణ రెడ్డి,అంజి రెడ్డి,మురళీధర్ రెడ్డి, ఎస్ శేఖర్ రెడ్డి,నరేంద్ర రెడ్డి, జితేందర్ రెడ్డి,అక్బర్ పాషా, మహాత్మా రెడ్డి,పెంట రెడ్డి,చిర్రా రాజు,చిర్ర సుధాకర్,బోకుల రాజు,కాట్న శీను,సుధాకర్,చిర్ర దర్శన్,బైండ్ల దర్శన్, కృష్ణ,చిన్న,రఘు,చింటూ, సురేష్,శ్రీశైలం,శ్రీను,లింగం గౌడ్,పెండ్లిమడుగు రాజు గౌడ్, పీ మోహన్ నాయక్,ఆర్ మోహన్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ'కు బోనాలు..జగతికి భాగ్యాలు

మల్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ పిన్నింటి హరిత మధుసూదన్ రెడ్డి

అమ్మవారికి బోనమెత్తిన పిన్నింటి హరిత



కొత్తూరు ఆగస్టు 10 (లోకల్ గ్రైడ్)ప్రకృతిని శక్తిస్వరూపిణిగా, జగన్మాతగా కొలవడం భారతీయ సంప్రదాయం అని ప్రకృతిశక్తుల విభిన్న కళలే గ్రామదేవతలని దేవీ భాగవతం అని ఆమె పేర్కొన్నారు. కొత్తూరు మండలం లోని మల్లాపూర్ గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ పిన్నింటి హరిత మధుసూదన్ రెడ్డి అమ్మవారికి బోనం ఎత్తి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..అమ్మవారికి భక్తితో సమర్పించే పప్పు అన్నాన్ని బోనం అంటారు.ఇది భోజనం అనే మాట నుంచి వచ్చింది. 'భోజనం' ప్రకృతి కాగా, 'బోనం' వికృతి అని చెబుతారు.వేకువజామునే తలస్నానం చేసి పరిశుభ్రమైన దుస్తులు ధరించి కొత్తకుండలో బియ్యం,పాలు,నెయ్యి,చక్కెర కలిపి నైవేద్యం తయారు చేస్తారు.మట్టి లేక రాగి పాత్రలో వండుతారు.ఈ పదార్థాలతో కూడిన నైవేద్యంతో పాటు భక్తులు తమ మొక్కుబడులకు అనుగుణంగా కూడా ప్రసాదాలు తయారు చేసి అమ్మవారికి పెడుతారు అని ఆమె అన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## వీరనాగమ్మ ఆలయ అభివృద్ధికి రూ.1.80 లక్షల సహకారం

దొడ్లపహాడ్‌లో మండల పూజా కార్యక్రమంలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



లోకల్ గైడ్ -- ఆమనగల్లు, ఆగస్టు 10:మాడుగుల మండలం దొడ్లపహాడ్ గ్రామంలో నూతనంగా విగ్రహ ప్రతిష్ఠాపన పూర్తిచేసుకున్న వీరనాగమ్మ దేవత ఆలయంలో 41 రోజుల పూజా కార్యక్రమాల ముగింపు సందర్భంగా నిర్వహించిన మండల పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి ఓ ఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అభివృద్ధికి అండగా..గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తున్న వీరనాగమ్మ దేవత ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారంగా రూ.1,80,000లతో పెయింటింగ్ పనులు పూర్తి చేయించారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన రాఘవేందర్ రెడ్డికి గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లోని ఆలయాలు ప్రజల విశ్వాసాలు, సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఆలయాల అభివృద్ధి కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా గ్రామ ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఐక్యతను పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. వీరనాగమ్మ దేవత ఆలయంలో నిర్వహించిన మండల పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. దొడ్లపహాడ్ గ్రామ ప్రజలపై వీరనాగమ్మ దేవత అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మట్ట నాగయ్య, మట్ట యాదయ్య, అర్జున్, మల్లేష్, శ్రీను, శంకర్, రాజు, నాగరాజు, వెంకటేష్, సురేష్, సత్తయ్య, యాదగిరి, నాగేష్ తదితర ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధికి రూ.1.80 లక్షలతో పెయింటింగ్ పనులు పూర్తి చేసి సహకరించిన రాఘవేందర్ రెడ్డికి గ్రామస్థులు, ఆలయ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో . జైల్ బరో జయప్రదం

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్. వైరా




ఈరోజు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ న్ వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వైరా విక్రమ్ భవనం నుండి వైరా రింగ్ రోడ్ వరకు ప్రదర్శనగా వెళ్లి. రాస్తారోకో చేయడం జరిగింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను మరింత వేగంగా అమలు చేస్తుందని. అమెరికా. బ్రిటన్. న్యూజిలాండ్. మరో 32 దేశాలతో వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులు జీరో శాతం చేయటాన్ని. కార్మిక 29 చట్టాలను నాలుగు లేబర్ కోర్ట్ గా చేయటానికి రైతు వ్యతిరేక నల చట్టాలను వెనక్కి తీసుకోవాలని. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తీసివేయటం వికసిత భారత్ రాంజీ అనే పేరు మార్చటాని. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను కనీసం పట్టించుకోనటువంటి మోడీ మొండి వైఖరి విధానాలకు వ్యతిరేకంగా ఈరోజు దేశవ్యాప్తంగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఎస్ కే యం పిలుపులో భాగంగా వైరాలో రాస్తారోకో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కార్యదర్శి ఎస్కె లాల్ మియా పాశం అప్పారావు వెలదండి బాబు కే దర్గయ్య ఎస్కె జానీ గుగులోతు శివ గోగుల సోములు రాపోలు కృష్ణ గండికోట లక్ష్మణ్ గండికోట రమేష్ మేడికొండలరావ్ రమేష్ శీను రవి రాప్స్ సునీత సుజాత తిరపమ్మ మంగమ్మ జోజి అశోక్ బద్రి తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలపై కారేపల్లిలో సమరశంఖం

జైల్‌భరోతో హోరెత్తిన కారేపల్లి.. ప్రదర్శన, రాస్తారోకో.. నాయకుల అరెస్టు




ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 10: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఖమ్మం జిల్లా సింగరేణి (కారేపల్లి) మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జైల్‌భరో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ ప్రదర్శన అనంతరం ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టడంతో కారేపల్లి హోరెత్తింది. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తూ రైతులు, కార్మికులు, పేదలు, వ్యవసాయ కార్మికుల



ప్రయోజనాలను విస్మరిస్తోందని నాయకులు తీవ్రంగా విమర్శించారు. వీబీజీ రాంజీ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని, గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యలను తక్షణమే నిలిపివేయాలని కోరారు. ఉపాధి హామీ పథకంలో ప్రస్తుతం ఉన్న 100 రోజుల పనిదినాలను 200 రోజులకు పెంచాలని, రోజువారీ కూలీని రూ.600కు పెంచాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, వ్యవసాయ కార్మికులకు నిరంతర ఉపాధి, మెరుగైన వేతనాలు అందించాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, కార్మిక హక్కులను దెబ్బతీసే విధానాలను అవలంబించడం సరికాదని మండిపడ్డారు. ప్రజలపై భారాలు మోపే విధానాలను విడనాడి రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. జైల్‌భరో కార్యక్రమంలో భాగంగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీపీఎం జిల్లా నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల నాయకులు కే. నరేంద్ర, ఐద్వా నాయకురాలు కొండబోయిన ఉమావతి తదితరులను పోలీసులు అరెస్టు చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ ఓ సి పత్రాల పంపిణీ.. దశదినకర్మ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



లోకల్ గైడ్ -- ఆమనగల్లు, ఆగస్టు 10:ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో వివిధ




మండలాలకు చెందిన ముఖ్య నాయకుల సమక్షంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులు, ఎల్ఓసీ (ఎల్ ఓ సి) పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకునే పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. లబ్ధిదారులు ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. దశదినకర్మకు హాజరై కుటుంబానికి పరామర్శ తలకొండపల్లి మండలంలోని దేవకి గార్డెన్స్‌లో చంద్రధన మాజీ ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి తల్లి దశదినకర్మ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమాల్లో వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట ఆగస్టు 10:నారాయణపేట జిల్లాలో మహిళలు, యువతులు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ షీ టీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ యూనిట్లు నిరంతరం పనిచేస్తున్నాయని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు, బాలికలు ఆకతాయిల వేధింపులు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గృహహింస, లైంగిక వేధింపులు లేదా ఇతర ఏ విధమైన అన్యాయాలకు గురైనప్పుడు భయపడ కుండా ధైర్యంగా పోలీసుల ను సంప్రదించాలని ఆయ న కోరారు. విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థిను లు బస్టాండ్లు, పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, కాలనీలు వంటి ప్రాంతాల్లో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్‌కు గురైనప్పటికీ, ఉద్యోగ మహిళలు తమ కార్యాల యాల్లో వేధింపులకు గురైనప్పటికీ వెంటనే షీ టీమ్ పోలీసులకు సమా చారం అందించాలని సూచించారు. మహిళలు మరియు బాలికలపై జరిగే వేధింపుల విషయంలో ఎలాంటి రాజీ లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గృహహింసకు గురవుతున్న మహిళలు కూడా మౌనంగా బాధపడ కుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, బాధితులకు అవసరమైన న్యాయం అందించేందుకు పోలీసు శాఖ పూర్తి సహ కారం అందిస్తుందని తెలిపారు. మహిళల ఫిర్యాదులపై సత్వర స్పందనతో పాటు నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొ న్నారు. జిల్లా వ్యాప్తంగా షీ టీమ్స్ ఆధ్వర్యంలో గ్రామా లు, పట్టణాల్లో మహిళా భద్రత, సైబర్ నేరాల నివారణ, సామాజిక మాధ్యమాల వినియో గంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ తదితర సోషల్ మీడియా వేదికలను ఉపయోగించే సమయంలో అపరిచితు లతో వ్యక్తిగత సమాచా రాన్ని పంచుకోవద్దని, ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించా రు. మైనర్ బాలికలను వేధించడం, లైంగికంగా వేధించడం వంటి ఘటనల్లో సంబంధిత నిందితులపై పోక్సో చట్టం కింద కఠిన కేసులు నమోదు చేసి చట్టప్రకారం శిక్షించేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయలేని మహిళలు, బాలికలు లేదా వారి కుటుంబ సభ్యులు షీ టీమ్ ఫోన్ నెంబర్ 87126 70398 లేదా డయల్ 100 కు సమాచారం అందించా లని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుం టామని ఎస్పీ తెలిపారు .

## ఆప్త మిత్రుని కుటుంబానికి పూర్వవిద్యార్థుల ఆపన్న హస్తం



నారాయణపేట, ఆగస్టు 10 చిన్ననాటి స్నేహం.. ఒకే తరగతి గదిలో చదువుకు న్న అనుబంధం.. కాలం గడిచినా చెదరని ఆత్మీయ త.. ఆపద సమయంలో ఆ స్నేహబంధం మరోసారి వెలుగుచూసింది. తమతో కలిసి చదువుకున్న బాల్య మిత్రుడు అనారోగ్యంతో మృతి చెందడంతో అతడి కుటుంబాన్ని ఆదుకునేం దుకు పూర్వ విద్యార్థులం తా ఒక్కటై మానవత్వాన్ని చాటుకున్నారు. నారాయ ణపేట జిల్లాలోని నారా యణపేట మండలం జాజా పూర్ గ్రామానికి చెందిన జీరీ ప్రకాష్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తూ గత వారం రోజుల క్రితం మృతి చెందాడు. ప్రకాష్ మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న ఆయన చిన్న నాటి మిత్రులు, పూర్వ విద్యార్థులు సోమవారం జాజాపూర్ గ్రామానికి చేరు కుని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఈ సందర్భంగా ప్రకాష్‌తో తమకున్న చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తుచే సుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం పూర్వ విద్యార్థులంతా కలిసి తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలుస్తామని, ఎలాంటి అవసరం వచ్చినా తమకు తెలియజేయాలని కుటుంబ సభ్యులకు భరో సా కల్పించారు. స్నేహం అంటే సంతోషాల్లోనే కాదు.. కష్టాల్లోనూ తోడుగా నిలవడమేనని పూర్వ విద్యార్థులు తమ చర్య ద్వారా చాటిచెప్పారు. ఆపదలో ఉన్న మిత్రుడి కుటుంబానికి ఆర్థికంగా, మానసికంగా అండగా నిలిచిన పూర్వ విద్యార్థు లను గ్రామస్థులు అభినం దించారు.

## ఎలిగేడు మండలం మార్పస్ , మ్సప్ అనుబంధ సంఘాల సమావేశం



పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు10 (లోకల్ గైడ్)ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎలిగేడు మండలం ఇన్చార్జి తిప్పరాపు లక్మన్ మాదిగ,బసంపెల్లి వినోద్, న్యాతరి పోషన్న మాదిగ, ఆధ్వర్యంలో మండల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి చెన్నూరి శ్రీనివాస్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎలిగేడు మండలంలోని అన్ని గ్రామాల నూతన కమిటీలు మండల కమిటీ జండా గద్దల నిర్మాణం సెప్టెంబర్ 9న వరంగల్ లో జరిగే జాతీయ కార్యవర్గ సమావేశం విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశానికి సీనియర్ నాయకులు అంబాల రాజేందర్ మాదిగ,న్యాతరి పోశాలు, జల్లి రమేష్ మాదిగ ఇరుగురాల సదానందం మాదిగ,ఉట్ల నర్సయ్య మాదిగ తదితరులు పాల్గొనడం జరిగినది.

## బాధితులకు భరోసా.. మెరుగైన వైద్యం అందించాలి

రోడ్డు ప్రమాదంలో గాయపడిన దంపతులు, పాముకాటుకు గురైన బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



లోకల్ గైడ్ -- ఆమనగల్లు, ఆగస్టు 10:ఆపదలో ఉన్న బాధితులకు అండగా నిలుస్తూ, వారి ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న కల్వకుర్తి ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడిన దంపతులతో పాటు పాముకాటుకు గురైన బాధితుడిని పరామర్శించారు. తలకొండపల్లి మండలం చౌదర్పల్లి గ్రామానికి చెందిన శివ రాజా, పద్మమ్మ నాగమణి బైక్‌పై ప్రయాణిస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం, అవసరమైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం యేన్నం హాస్పిటల్‌లో పాముకాటుకు గురై చికిత్స పొందుతున్న దొడ్లపాడు గ్రామానికి చెందిన కంబాలపల్లి బుచ్చయ్యను ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. బుచ్చయ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యేన్నం హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ హరికాంత్ రెడ్డి, ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేడారం సమ్మక్క--సారలమ్మ వనదేవతలను దర్శించుకున మంత్రి ధనసరి అనసూయ సీతక్క

అనంతరం ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.



ములుగు జిల్లా తాడ్వాయి (లోకల్ గైడ్ ) మేడారంఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి అనసూయ సీతక్క, ఆలయ పీటీ బీమ్స్, క్యూ లైన్లు, మీడియా టవర్లు, గ్రానైట్ పనులతో పాటు ఆలయ ప్రాంగణం వెనుక భాగంలో ఏర్పాటు చేయనున్న నూతన క్యూ లైన్



ఏర్పాటుకు అవసరమైన అంశాలను పరిశీలించారు. ఈవో కార్యాలయ పరిసరాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జీ, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, డీపీఓ వెంకయ్య, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు,ఆత్మ కమిటీ జిల్లా డైరెక్టర్ జక్కుల రేవంత్ యాదవ్, ఆలయ ఈవో, సంబంధిత జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విమలక్క 50 ఏళ్ల ప్రజా సంస్కృతిక ఉద్యమం 50 గంటల పాటు ఆట.. పాట.. మాటల ప్రస్థానం

సెప్టెంబర్ 26న ఉదయం పది గంటల నుంచి ప్రజా కళా జాతర ప్రారంభం

విలేకరుల సమావేశంలో విమలక్క




ఖమ్మం ఆగస్టు 10 : లోకల్ గైడ్:అరుణోదయం విమలక్క 50 ఏళ్ల ప్రజా సంస్కృతిక ప్రస్థానాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 26న ఉదయం పదిగంటల నుంచి సెప్టెంబర్ 28 మధ్యాహ్నం 12: గంటల వరకు ఏకధాటిగా 50గంటల పాటు ఆట.. పాట.. మాటలతో ప్రజా కళా జాతర కార్యక్రమం హైదరాబాదులో నిర్వహిస్తున్నట్లు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క వెల్లడించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. విప్లవోద్యమాల నుండే విప్లవకారులు పుడతారు. ప్రజా ఉద్యమాల నుండి ప్రజా కళాకారులు ఉద్భవిస్తారు. తన జీవితకాలం విప్లవ ప్రజా సంస్కృతిక ఉద్యమాలలో 50 ఏళ్ల మైలురాయిని అధిగమించిన తన ప్రస్థానంలో 50 గంటల పాటు ఏకధాటిగా ఆట,పాట, మాటలతో ప్రజాకళ జాతరను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బహుళ ప్రజా కళలు, జానపద కళారూపాలు , ప్రజా కళా జాతర, మనువాదంగా సంస్కృతి మూడత్వమై, సామ్రాజ్యవాద సంస్కృతి సాగుతున్న దాడికి ప్రత్యామ్నాయ ప్రజా సంస్కృతి నిర్మాణంలో భాగమై సంస్థలను, శక్తులను, వ్యక్తులందరినీ సాదరంగా ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. విమలక్క ఒక వ్యక్తి కాదు అని, సామూహిక శక్తి అని 1974 ఆగస్టులో అరుణోదయ సంస్కృతిక సమైక్య ఉస్మానియాలో పురుడు పోసుకునేటప్పటికీ బాల గాయనిగా వెలుగులోకి వచ్చిన విషయం ప్రతి ఒక్కరికి తెలుసునని అన్నారు. అనేక కష్ట నష్టాలను ఎదుర్కొని జైలు జీవితాన్ని అనుభవించి ప్రజా ఉద్యమాలే ఆయుధంగా ఎంచుకొని అరుణోదయ సంస్కృతిక విప్లవంలో పాటల ప్రస్థానం ఒక మరుపురాని ఘట్టం అన్నారు. తన జీవితం ప్రజలకు అంకితంగా భావిస్తూ తన స్వభావం కలిగిన కార్యకర్తలను కళాకారులను ప్రేమ పూర్వకంగా 50 గంటల పాటు సాగే ప్రజా కల జాతర నిర్వహణలో స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విమలక్క పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో అరుణోదయ సంస్కృతిక సమైక్య రాష్ట్ర అధ్యక్షులు మల్సూర్, ప్రధాన కార్యదర్శి పోతుల రమేష్, ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, వర్ష సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్, టిపి జెఎసి జిల్లా కన్వీనర్ విజయ్, అరుణోదయ సంస్కృతిక సమైక్య సహకార దర్శి రాకేష్, ఉపాధ్యక్షులు అనిత తదితరులు పాల్గొన్నారు.

## లింగందాన గ్రామ రైతులను పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

ప్రమాదవశాత్తు గడ్డివాములు తగలబడడంతో నష్టపోయిన రైతులు

రైతులకు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్నగర్ ) కేశంపేట మండల పరిధిలోని లింగందన్న గ్రామంలో ప్రమాదవశాత్తు గడ్డివాములు తగలబడి తీవ్రంగా నష్టపోయిన నాగిళ్ళ కృష్ణ,నాగిళ్ళ నర్సిమ,నాగిళ్ళ జంగయ్య తదితర రైతులకు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అండగా నిలిచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గ్రామాన్ని సందర్శించి,బాధితులను పరామర్శించారు.ప్రమాదం జరిగిన తీరును,నష్టపోయిన వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కష్టాల్లో ఉన్న రైతు కుటుంబాలకు తన వంతు సహాయంగా తక్షణ ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో లింగెడన సర్పంచ్ నాగిళ్ళ వెంకట్,ఇప్పలపల్లి సర్పంచ్ మంద మంజుల జంగయ్య,పోమాల్ పల్లి స్వప్న భూపాల్ రెడ్డి,తుపుగడ్డ తండా సర్పంచ్ ఠాగ్య,మాజీ సర్పంచులు తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,యూరం శేఖర్ రెడ్డి,ఇంజనేయులు యాదవ్,క్రిష్టయ్య,మధుసూదన్ గౌడ్ ,మాజీ ఎంపీటీసి యాదయ్య,బీఆర్ఎస్ నాయకులు రామ్ రెడ్డి,సుదర్శన్ గుప్త, తిరిపతి,సహదేవ్,భైర్యాస్ పల్లి సర్పంచ్ తనయుడు శివ యాదవ్,ఉప సర్పంచ్ మధు సుధన్ గౌడ్, సుదర్శన్ గుప్త,చిన్న రామస్వామి,కృష్ణయ్య, జంగయ్య నర్సింలు,గుత్తి పండు సుకుమార్ రెడ్డి, గోపాల్ గౌడ్ బాలావామి మంగలి శ్రీను, భరత్,నరేష్ హరీష్ అంజయ్య, శ్రీశైలంయువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

- వర్షాలు కురవాలని సాగర్ లో అధికారికంగా వరుణ యాగం
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి దంపతులు
- 108 మంది రుత్వికులు అర్చకులతో వరుణ యాగం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ :దేశ, రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, మంచి వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ నాగార్జునసాగర్ వద్ద కృష్ణా నది ఒడ్డున రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన వరుణ యాగం ప్రశాంతంగా ముగిసింది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని నలుమూలల నుండి వచ్చిన 108 మంది రుత్వికులు, అర్చకుల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 4 గంటల 5 నిమిషాలకు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా వరుణ యాగం ప్రారంభమైంది. ఈ వరుణ యాగం సోమవారం సాయంత్రం 3 గంటల 24 నిమిషాలకు పూర్ణాహుతి తో ముగిసింది. ఋత్వికులు, అర్చకులు గోపూజతో యాగాన్ని ప్రారంభించి, యాగ ప్రదక్షిణము, పుణ్యా వచనం, అంకురార్పణం,ఋష్యశృంగ పూజ, తదితర పూజలతో వేదమంత్రాల మధ్య సాగిన వరుణయాగం వర్షాలు సమృద్ధిగా కురవాలని నిర్వహించడం జరిగింది. కృష్ణా నది ఒడ్డున చతుర్విధ పారాయణం తో నిర్వహించిన ఈ యాగం లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి దంపతులు పూర్ణాహుతి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దంపతులకు పూర్ణకుంభంతో, యాగశాల వద్దకు మేళా తాళాల తో ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి దంపతులు వరుణ యాగం లో పాల్గొని పూర్ణాహుతి గావించి యాగాన్ని ముగించారు. అంతకుముందు సాగర్ చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి బిసి సంక్షేమ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ లు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. ఈ వరుణ యాగంలో రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, ప్రభుత్వ విప్ బబీర్ల ఐలయ్య, విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు శంకర్ నాయక్, రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి ,ప్రభుత్వ సలహాదారులు కే. కేశవ రావు, సుదర్శన్ రెడ్డి, మాజీ మంత్రి జనా రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్,ఎస్ పి శరత్ చంద్ర పవార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, నాగార్జున సాగర్ ఎంఎల్ఏ కుందూరు జయవీర్ రెడ్డి, శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేలు, బత్తుల లక్ష్మారెడ్డి, బాలునాయక్, కార్పొరేషన్ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, పలువురు ప్రజాప్రతినిధులు, మిర్యాలగూడ ఆర్ డి ఓ రమణా రెడ్డి, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## గోవా గవర్నర్ శ్రీ పుసపాటి అశోక్ గజపతి రాజును కలిసిన డా. కడవెండి వేణుగోపాల్

ప్లాస్టిక్ రహిత భారత్ , పర్యావరణ పరిరక్షణపై చర్చ



ఖమ్మం ఆగస్టు10: లోకల్ గైడ్:ఖమ్మం ప్రాంతానికి చెందిన ఎకో - క్లబ్ ఎన్విరాన్మెంటల్ సొసైటీ వ్యవస్థాపకులు ఉ అధ్యక్షులు డా. కడవెండి వేణుగోపాల్ తన సతీమణి శ్రీమతి అరుణ కడవెండితో కలిసి గోవా గవర్నర్ శ్రీ పుసపాటి అశోక్ గజపతి రాజును లోక్ భవన్ (రాజ్ భవన్) గోవాలో కలిశారు . దాదాపు ఒక గంట పాటు జరిగిన ఈ సమావేశంలో వివిధ పర్యావరణ సమస్యలపై చర్చించి , పర్యావరణ పరిరక్షణను మరింత బలోపేతం చేయడం , ప్లాస్టిక్ రహిత భారత్ సాధనను ప్రోత్సహించడంపై తన దృష్టికోణాన్ని గవర్నర్‌కు వివరించారు . ఎకో - క్లబ్ ఎన్విరాన్మెంటల్ సొసైటీ చేపడుతున్న కార్యక్రమాల గురించి ఆయన వివరించారు . ప్రజల్లో పర్యావరణ అవగాహన కార్యక్రమాలు , ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు ప్రచారాలు , పర్యావరణ విద్య , విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలు , వాతావరణ మార్పులపై అవగాహన , సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణహితమైన ప్రత్యామ్నాయాల వినియోగాన్ని ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలను వివరించారు . అలాగే పర్యావరణ కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు , పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం నుంచి మద్దతు , ప్రోత్సాహం కల్పించాలని కోరుతూ డా. కడవెండి వేణుగోపాల్ గవర్నర్‌కు రిప్రెసెంటేషన్ (పత్రాన్ని) సమర్పించారు . ఈ సమావేశంలో ముఖ్యమైన ఘట్టంగా గౌరవనీయ గవర్నర్ శ్రీ పుసపాటి అశోక్ గజపతి రాజు "ప్లాస్టిక్ రహిత భారత్" బ్యానర్‌ను ఆవిష్కరించారు . ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టేందుకు సమిష్టి చర్యలు అవసరమని , భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందనే సందేశాన్ని ఈ కార్యక్రమం ప్రతిబింబించింది . ఈ సందర్భంగా డా. కడవెండి వేణుగోపాల్ మరియు శ్రీమతి అరుణ కడవెండి గౌరవనీయ గవర్నర్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు . పర్యావరణ బాధ్యత , సుస్థిర అభివృద్ధి , ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు , పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం వంటి అంశాలపై జరిగిన ఈ సమావేశం ఫలవంతంగా మరియు ప్రోత్సాహకరంగా సాగింది . ప్లాస్టిక్ రహిత భారత్ కార్యక్రమానికి గౌరవనీయ గవర్నర్ అందించిన ప్రోత్సాహానికి డా. కడవెండి వేణుగోపాల్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు .

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగస్టు 10 : జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ వి.భుజంగరావు సోమవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ సీళ్లను, పోలీసు బందోబస్తును పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, సిబ్బంది సాత్విక్, విజయేందర్ రెడ్డి, అగ్నిమాపక శాఖ అధికారి శంకర్ తదితరులు ఉన్నారు.

## వర్షం నీటిని ఒడిడిపట్టాలి కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు



నారాయణపేట ఆగస్టు 10 :ప్రతి ఒక్కరు వర్షం నీటిని ఒడిదిపట్టాలని కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ ఒక ప్రకటనలో కోరారు.నీటి పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం జలసిరి పథకం తీసుకు వచ్చిందన్నారు. జల సిరి కార్యక్రమంలో భాగంగా వి బి జి రాంజీ పథకం కింద గ్రామాల్లో ఇంకుడు గుంతలు, ఊటకుంటలు, బోర్ రీఛార్జ్ గుంతల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. వర్షపు నీటిని భూగర్భ జలాల్లోకి ఇంకించి నీటి నిల్వలను పెంచడం, భూగర్భ జలమట్టాన్ని మెరుగుపరచడం ఈ కార్య క్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ప్రతి గ్రామస్థ డు ఈ కార్యక్రమాన్ని సద్వి నియోగం చేసుకుని నీటి సంరక్షణలోభాగస్వాములు కావాలని కోరారు.

## పేటలో వామ పక్షాల జైల్ భరో



నారాయణపేట ఆగస్టు 10:,,కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నారాయణపే టలో సోమవారం వామ పక్షాల నాయకులు జైల్ భరో కార్యక్రమం నిర్వహిం చారు.వ్యతిరేక విధానాలు మానుకోవాలని కార్మిక -రైతు సంఘాల నాయకు లు డిమాండ్ చేశారు.కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు రైతులు స్థానిక మున్సిపల్ పార్కు దగ్గర సభ నిర్వహించి అనంతరం పాత బస్టాండ్, నర్సిరెడ్డి చౌరస్తా, కొత్త బస్టాండ్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ కేంద్రం అనునిత్యం కార్మికులకు, రైతులకు వ్యతిరేకంగా, కార్పొరేట్స్ కు అనుకూలం గా తమ విధానాలు కొనసాగి స్తున్ననీ అన్నారు. కార్పొరేట్లకు పదహారు లక్షల కోట్ల రూపాయలు రుణాలు రద్దు చేసిన మోడీ యువతకు ఉద్యోగాలు, రైతులకు రుణమాఫీ, కార్మికులకు కనీస వేతనాలు, విద్యార్థులకు ఫీజు రెంబర్స్మెంట్ స్కాలర్షిప్, ఇవ్వడంలో వివక్షత చూపుతున్న దన్నారు.దేశ ప్రజలకు వ్యతిరేకంగా ఉంటూ సామ్రాజ్యవాద అమెరికాకు లొంగిపోయి తమ విధానాలు కొనసాగిస్తు నందన్నారు. జాతీయోద్య మ స్ఫూర్తితో పోరాడాలని, అందులో భాగంగానే కార్మికులు రైతులు తమ హక్కులను సాధించుకో బడతారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటి యు జిల్లా కార్యదర్శి బలరాం, జిల్లా ఉపాధ్యక్షు లు వెంకట్రాంరెడ్డి, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి బోయిన్ బోయిన్పల్లి రాము, జిల్లా ఉపాధ్యక్షులు కాశీనాథ్, బి నరసింహ, ఏఐయుకేఎస్ జిల్లా కార్యదర్శి యాదగిరి, నాయకులు ఛన్నా రెడ్డి, ఏ ఐ పీ కే ఎం ఎస్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కర్రెగుట్టల ప్రాంతాన్ని మావోయిస్టు రహిత ప్రాంతంగా ప్రకటించిన డీజీపీ ఆనంద్ ..



వాజేడు,లోకల్ గైడ్ ప్రతినిధి :- కర్రెగుట్టల ప్రాంతాన్ని మావోయిస్టు రహిత ప్రాంతంగా ప్రకటించిన డీజీపీ ఆనంద్ తెలిపారు. సోమవారం నాడు ములుగు జిల్లా వెంకటాపురం సర్కిల్ పరిధిలో గల పామునూరు సిఆర్పిఎఫ్ బేస్ క్యాంపను ఆయన సందర్శించారు. పామునూరు నుండి సత్తిస్గడ్ వరకు చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు అనంతరం కర్రగుట్టలో పోలీసు జెండాను ఎగరవేసి శాంతికి చిహ్నంగా పావురాలను ఎగరవేశారు. సుమారు 50-60 ఏళ్ల గా మావోయిస్టు ప్రభల్యం ప్రాంతంగా ఉన్న కర్రగుట్టలో మావోయిస్టుల ఏరివేత అనంతరం ప్రస్తుతం ప్రశాంత వాతావరణంలో నెలకొందని డీజీపీ సివి ఆనంద్ పేర్కొన్నారు. పామునూరు బేస్ క్యాంపు నుంచి సత్తిష్ ఘడ్ వరకు రహదారి నిర్మాణ పనులు మంజూరు అయ్యాయని వాటిని త్వరత గతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాంతాన్ని ప్రజా రవాణాకు అనుకూలంగా తీర్చిదిద్దుకోవడంతోపాటు పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.పూర్తయిన రహదారి చివరి భాగం వరకు వెళ్లి పనులను ఆయన పరిశీలించారు. పామునూరులో నివసిస్తున్న గ్రామస్తులకు డిజిపి ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు, దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు ఆదివాసి గ్రామాల ప్రజలకు పోలీసు శాఖ తరపున పూర్తిస్థాయి సహాయము సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఇంకా మావోయిస్టు కార్యకర్తల్లో ఉన్నవారు ఎక్కడ ఉన్నా పోలీసులు ఎదుట లొంగిపోవాలని డిజిపి పిలుపునిచ్చారు లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరపున పునరావాసం అవసరమైన సహాయాన్ని అందిస్తామని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో అడిషనల్ డీజీపీ ఐజి ములుగు జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్ అటు విశాఖ ఉన్నతాధికారులు సిఆర్పి ఎఫ్ అధికారులు జిల్లా పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వట్టి నాగులపల్లి లో ప్రమాదకరంగా మారిన రోడ్డు... కనీస మరమ్మతలను చేపట్టండి

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దార మహేందర్



గండిపేట్, ఆగస్టు 9 (లోకల్ గైడ్),: 100 ఫీట్ల రోడ్డు గత కొన్ని సంవత్సరాలుగా శిథిలావస్థలో ఉన్న ఎవరు పట్టించుకోవడంలేదని స్థానిక టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దార మహేందర్ ఆరోపించారు. గ్రామ ప్రజలు వాహనదారులు... వట్టినాగులపల్లి లో 100 ఫీట్ల రోడ్డు సంవత్సరాలుగా రోడ్డు పూర్తిగా శిథిలావస్థలోకి మారిందని నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ప్రాంతంలో ఎన్నో ప్రమాదాలు జరిగాయని గుంతల మయంగా మారి అస్తవ్యస్తంగా రోడ్డు ఉండడంతో రాకపోకలు సాగించడం చాలా కష్టంగా మారిందని దీనికి తోడు ప్రమాదాలు నెలకొంటున్నాయని



ఆయన వాపో తున్నారు. అయితే గత ప్రభుత్వం ఉన్నప్పుడు వన్ సైడ్ రోడ్డు వేశారు. మరి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయినప్పటికీ ఈ రోడ్డు వైపు ఇక్కడి పరిస్థితుల వైపు కన్నెత్తి చూడడం లేదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ఎన్నోసార్లు ఈ సమస్యను వివరించామని ఆయన ఇప్పటివరకు పట్టింపు లేదని, కనీసం మరమ్మత్తులు చేపట్టకుండా ఈ రోడ్డున ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్న అటు అధికారులు ఇటు ప్రజాప్రతినిధుల్లో ఎలాంటి స్పందన లేకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ఈ రోడ్డు సమస్య పరిష్కరించకపోతే గ్రామ ప్రజలందరీ ఆధ్వర్యంలో పెద్ద ధర్నా అయిన చేస్తామని ఈ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో వెనక్కి తగ్గే లేదని హెచ్చరిస్తున్నామన్నారు.

## క్విట్ ఇండియా ఉద్యమ ప్రేరణతో లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

పల్లా దేవేందర్ రెడ్డి ఏఐటీయూసీ కార్యదర్శి పిలుపు.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తి తో లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా ఉద్యమించాలనీ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి పిలుపు ఇచ్చారు. జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు నేడు దేవరకొండలో నిరసన కార్యక్రమం చేయటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసి 44 కార్మిక చట్టాలను సాధించుకుంటే 13 సంవత్సరాల క్రితం అధికారానికి వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు మేలు చేసేందుకు 47 కోట్ల కార్మికులకు నష్టం జరిగే విధంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లని తెచ్చారని అన్నారు.దేశంలో 90శాతం కార్మికవర్గానికి సామాజిక భద్రత లేకపోవటమే కాక, వారికి కనీస జీవన ప్రమాణాలను కూడా దూరం చేస్తూ సామాజిక భద్రత ప్రయోజనాలను రద్దు చేశారు . క్విట్ ఇండియా ప్రేరణతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని క్విట్ బిజెపి నినాదంతో పోరాడాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం తన మొండివైఖరి తో కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలలో భాగంగా కార్మిక చట్టాలను, రైతు చట్టాలను రద్దు చేయకుండా, రైతుల, కార్మిక హక్కులను కాలరాస్తుంది. కార్మికులు యూనియన్‌గా ఏర్పడటం, 8 గంటల పనిదినం, పని ప్రదేశంలో సామాజిక భద్రత, సమ్మె చేసే హక్కు, బేరసారాలడే హక్కులను బిజెపి ప్రభుత్వం నిర్ధాక్షిణ్యంగా అనిచివేస్తుంది.విద్యుత్ సవరణ బిల్లు 2025ను వెనక్కు తీసుకోవాలని విద్యుత్ ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష ధోరణితో నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నదని, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం విబిజి రామ్ జీ చట్టాన్ని తెచ్చి గ్రామాలలో పనిచేస్తున్న వారికి చెల్లించే కూలీ రేట్లను, పని దినాలను పెంచి అమలు చేయాలని డిమాండ్ చేసారు. కొత్త పెన్షన్ చట్టాన్ని రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రజా, రైతు, కార్మిక, దేశవ్యతిరేక విధానాలతో కార్పొరేట్ శక్తులకు, ప్రభుత్వాలకు అనుకూలంగా వ్యవహరించే విధానాన్ని తీవ్రంగా ఖండించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లా రంగా రెడ్డి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి అలమోని మల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మొగుళ్ళ వెంగలయ్య,మండల కార్యదర్శి కిన్నెర బారీములు, చంద్రయ్య, మహేష్,సైదులు దేవీలాల్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బేడ బుడగ జంగాల సంఘ రాష్ట్ర అధ్యక్షునికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు10(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,తెలంగాణ రాష్ట్రంలో బేడ బుడగ జంగం సమాజ అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న బుడగ జంగం జనసంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణుకి తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవిని కల్పించాలని వరంగల్ జిల్లా అధ్యక్షుడు సిరిగిరి జంపయ్య కోరారు. సోమవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జంపయ్య మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బేడ బుడగ జంగం సమాజం తరఫున గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో విస్తృత ప్రచారం నిర్వహించి, పార్టీ విజయానికి తమ వంతు కృషి చేసినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2024లో ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు సానుకూల తీర్పు వెలువడిన అనంతరం, తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన వెంటనే, రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు యుద్ధ ప్రాతిపదికన రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 26 జిల్లాల్లో విలేకరుల సమావేశాలు నిర్వహించి, బేడ బుడగ జంగం సమాజాన్ని మాల, మాదిగలతో కలపకుండా ప్రత్యేక ఉపవర్గంగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఉద్యమాన్ని ముందుకు నడిపారని,అంతేకాకుండా, రాష్ట్ర మంత్రులను పలుమార్లు కలిసి వినతిపత్రాలు సమర్పించి, బేడ బుడగ జంగం సమాజానికి ప్రత్యేక గుర్తింపు కల్పించాలని విజ్ఞప్తి చేశారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణలో భాగంగా బేడ బుడగ జంగాలను ప్రత్యేకంగా గుర్తించి కుల ధ్రువీకరణ పత్రాలు కేటాయించడంలో కృషి కృషి చేశారని,గతంలో ఉన్న నాయకత్వంతో పోల్చితే సమాజాన్ని సంఘటితం చేయడం, హక్కుల సాధన కోసం పోరాడడం, ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవడం వంటి అంశాల్లో సిరిపాటి వేణు నాయకత్వం విశేషంగా నిలిచిందని, ఆయన నాయకత్వంలో పనిచేయడానికి వరంగల్ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలో మాల, మాదిగల తరువాత జనాభా పరంగా మూడవ అతిపెద్ద ఎస్సీ వర్గంగా ఉన్న బేడ బుడగ జంగం సమాజానికి ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడా తగిన రాజకీయ గుర్తింపు గాని, ఉన్నత పదవులు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం, సామాజిక న్యాయం, రాజకీయ సమానత్వం కోసం తీసుకుంటున్న చర్యలను జిల్లా కమిటీ హృదయపూర్వకంగా అభినందిస్తోందని,ఈ నేపథ్యంలో సమాజ సేవ, ఉద్యమ నిబద్ధత, నాయకత్వ సామర్థ్యం, ప్రభుత్వంతో సమర్థవంతమైన సమన్వయం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని వేణుకి ఎస్సీ కార్పొరేషన్ పదవి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగాల నాయకులు కత్తి మల్లయ్య,సోమయ్య,రాజు,జగన్ తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లా:రాజమండ్రి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మెడికో ప్రియాంక మృతి



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ )ఆగస్టు 10అయిజ మండలం ఎక్లాస్‌పురం గ్రామానికి చెందిన మెడికో విద్యార్థిని ప్రియాంక రాజమండ్రిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది.ప్రమాదం అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రియాంక.. పరిస్థితి విషమించడంతో మృతి చెందింది.మృతదేహాన్ని కిమ్స్ ఆసుపత్రి నుంచి పోస్టుమార్టం నిమిత్తం సోమవారం ఉదయం గాంధీ ఆసుపత్రికి తరలించారు.పోస్టుమార్టం అనంతరం



మృతదేహాన్ని స్వగ్రామమైన ఎక్లాస్‌పురానికి మధ్యాహ్నం 3 గంటల సమయంలో తీసుకురానున్నట్లు ప్రియాంక తండ్రి వెంకటేష్ బంధువులకు సమాచారం అందించారు.మెడికో ప్రియాంక పోస్టుమార్టం అనంతరం.. అయిజ పట్టణానికి చేరుకున్న పార్థివ దేహం..అయిజ లో పెద్ద ఎత్తున అంతిమయాత్ర ర్యాలీ పాల్గొన్న కుటుంబ సభ్యులు.. బంధుమిత్రులు..అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్..ప్రియాంక మృతితో ఎక్లాస్‌పురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 'అన్నదానం'



నారాయణపేట, ఆగస్టు 10 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట ఆధ్వర్యం లో ఏడాది పాటు నిర్వహి స్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగం గా సోమవారం నారా యణపే ట పట్టణంలోని సత్యనారా యణ చౌరస్తా లో బాటసా రులకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు రవికుమార్ గౌడ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సంద ర్భంగా పట్టణానికి వివిధ పనుల కోసం వచ్చిన వారికి,పేదలకు భోజనం వడ్డించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ సమాజంలో అవసరమైన వారికి అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలి పారు. ఈ కార్యక్రమానికి రైతులు, ప్రజల నుంచి విశే ష స్పందన లభించింద న్నారు..ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ మోహన్ కుమార్ కోనా, సభ్యులు లయన్ కన్నా జగదీష్ పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.

# సమృద్ధిగా వర్షాలు కురవాలని వరుణ యాగం

నాగార్జునసాగర్ విజయ విహార్‌లో ఘనంగా వరుణ యాగం



( లోకల్ గైడ్ షాద్నగర్ )తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు పండాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ నాగార్జునసాగర్ విజయ విహార్‌లో వరుణ యాగం నిర్వహించారు.



ఇరిగేషన్, సివిల్ సప్లైస్ శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ , పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రకృతి కరుణించి మంచి వర్షాలు కురిసి రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు ఆకాంక్షించారు.

# కార్మిక--రైతు పోరాటానికి డీవైఎఫ్ఐ మద్దతు

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి: ఆదేర్ల వినయ్ కుమార్



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 10: కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కారేపల్లిలో చేపట్టిన జైల్‌భరో కార్యక్రమానికి భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) సింగరేణి మండల కమిటీ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి ఆదేర్ల వినయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. కార్మిక చట్టాలను బలహీనపరుస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం ద్వారా కార్మిక శ్రమను దోపిడీ చేసేందుకు మార్గం సుగమం చేస్తున్నారని ఆరోపించారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే వీబీజ రాంజీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేసి 200 రోజుల పనిదినాలు, రోజుకు రూ.600 కూలీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. ఆదివాసీలు, పేదలు, రైతులకు అందుతున్న విద్యుత్ సౌకర్యాలను దూరం చేసే విద్యుత్ సవరణ చట్టాన్ని వ్యతిరేకించాలని, ప్రజలపై అదనపు భారాలు మోపే విధానాలను తిప్పికొట్టాలని అన్నారు. యువతకు తగిన ఉపాధి అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగాన్ని పెంచుతున్న ప్రభుత్వ విధానాలపై కూడా ఆయన తీవ్రంగా విమర్శించారు. కార్మికులు, రైతులు, యువత హక్కుల పరిరక్షణ కోసం యువత పెద్ద ఎత్తున ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని ఆదేర్ల వినయ్ కుమార్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గాదె నరేష్, చిలుముల భరత్, కాకాటి వృద్ధి తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి, పెబ్బేర్ సివరేజ్ వ్యవస్థను ఆధునీకరణకు రూ: 29 .20 కోట్లు మంజూరు.

--- సీ ఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి..



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 10:వనపర్తి, పెబ్బేర్ మున్సిపాలిటీల్లో సివరేజ్) మురుగు నీటి నిర్వహణ వ్యవస్థను ఆధునీకరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 29. 20 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. వనపర్తి మున్సిపాలిటీకి రూ.20 కోట్లు, పెబ్బేరు పెబ్బేరు మున్సిపాలిటీకి రూ.9.20 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన టెండర్ ప్రక్రియ ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు పట్టణ పారిశుధ్యాన్ని మెరుగుపరిచేలా సివరేజ్ ప్రాజెక్టు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేశారని చెప్పారు. స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్ బీ ఎం) 2.0 కింద, హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ ఏఎం) విధానంలో ఎల్ ఎస్ కాంట్రాక్ట్ సిస్టమ్ ద్వారా చేపట్టనున్న ఈ ప్రాజెక్టులో వనపర్తి మున్సిపాలిటీకి రూ.20 కోట్లు, పెబ్బేరు మున్సిపాలిటీకి రూ.9.20 కోట్లు కేటాయించారని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా పట్టణాల్లో ఇళ్ల నుంచి, వాణిజ్య సముదాయాల నుంచి వెలువడే మురుగునీటిని శాస్త్రీయంగా సేకరించి, సివరేజ్ వ్యవస్థ ద్వారా తరలించి, శుద్ధి చేసి సురక్షితంగా నిర్వహించే సదుపాయాలు అభివృద్ధి చెందనున్నాయని ఆయన తెలిపారు. తద్వారా పట్టణ పారిశుధ్యం మెరుగుపడటంతో పాటు ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ఎంతో మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని, వనపర్తి నియోజకవర్గంలో పట్టణాభివృద్ధికి మరింత ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. నిధుల మంజూరుకు సహకరించిన జిల్లా ఇంచార్జ్ దమోదర్ రాజ నర్సింహ్మ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లు రవి కి ఎమ్మెల్యే మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ.. బాధితులకు భరోసా: బక్కి వెంకటయ్య



దుబ్బాక, ఆగస్టు 10(లోకల్ గైడ్): తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సోమవారం దుబ్బాక నియోజకవర్గంలోని పెద్దచీకోడ్, భూంపల్లి గ్రామాల్లో పర్యటించి మృతుల కుటుంబాలను పరామర్శించారు. అలాగే అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాధితుడిని పరామర్శించి ధైర్యం చెప్పారు.పెద్దచీకోడ్ గ్రామానికి చెందిన జర్నలిస్టు కుంభాల రవీందర్ తల్లి కుంభాల రాజవ్వ మృతి చెందడంతో ఆయన నివాసానికి చేరుకున్న బక్కి వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాజవ్వ కుటుంబం కోసం ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని అండగా నిలిచారని, ఆమె మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. రాజవ్వ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని ఆకాంక్షించారు.అనంతరం భూంపల్లి గ్రామానికి చెందిన ఉసికె బాగవ్వ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుటుంబ సభ్యులను బక్కి వెంకటయ్య పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాగవ్వ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.అదే గ్రామానికి చెందిన భీమ్‌రావు వరికోస్ వీన్స్‌తో బాధపడుతూ చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న చైర్మన్ వెంకటయ్య ఆయనను పరామర్శించారు. వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా చికిత్స తీసుకుంటూ ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పరశ దేవరాజు, కన్వీనర్ గుర్రాల శ్రీనివాస్, సర్పంచ్ జన్నారెడ్డి, వార్డు సభ్యులు కొండల్, కనకయ్య, మాజీ సర్పంచులు తౌడ శ్రీనివాస్, కరికె భాస్కర్, మాజీ ఎంపీటీసీ లచ్చుమ్మగారి రాంరెడ్డి, జర్నలిస్టులు బండ నర్సింలు, కుంభాల రవీందర్‌తో పాటు బొంగురపు బాల్రెడ్డి, పర్వతాలు, కృష్ణమరాజు, బొంగారం వెంకట్‌రెడ్డి, కమ్మరి శ్రీనివాస్, వనం కనకయ్య, మాడ అశోక్, అలుగుల ప్రకాష్, బండ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

- వర్షాలు కురవాలని సాగర్ లో అధికారికంగా వరుణ యాగం
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి దంపతులు
- 108 మంది రుత్వికులు అర్చకులతో వరుణ యాగం.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ :దేశ, రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, మంచి వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ నాగార్జునసాగర్ వద్ద కృష్ణా నది ఒడ్డున రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన వరుణ యాగం ప్రశాంతంగా ముగిసింది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని నలుమూలల నుండి వచ్చిన 108 మంది రుత్వికులు, అర్చకుల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 4 గంటల 5 నిమిషాలకు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా వరుణ యాగం ప్రారంభమైంది. ఈ వరుణ యాగం సోమవారం సాయంత్రం 3 గంటల 24 నిమిషాలకు పూర్ణాహుతి తో ముగిసింది. ఋత్వికులు, అర్చకులు గోపూజతో యాగాన్ని ప్రారంభించి, యాగ ప్రదక్షిణము, పుణ్యా వచనం, అంకురార్పణం,ఋష్యశృంగ పూజ, తదితర పూజలతో వేదమంత్రాల మధ్య సాగిన వరుణయాగం వర్షాలు సమృద్ధిగా కురవాలని నిర్వహించడం జరిగింది. కృష్ణా నది ఒడ్డున చతుర్విధ పారాయణం తో నిర్వహించిన ఈ యాగం లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి దంపతులు పూర్ణాహుతి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దంపతులకు పూర్ణకుంభంతో, యాగశాల వద్దకు మేళా తాళాల తో ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి దంపతులు వరుణ యాగం లో పాల్గొని పూర్ణాహుతి గావించి యాగాన్ని ముగించారు. అంతకుముందు సాగర్ చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి బిసి సంక్షేమ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ లు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. ఈ వరుణ యాగంలో రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, ప్రభుత్వ విప్ బబీర్ల ఐలయ్య, విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు శంకర్ నాయక్, రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి ,ప్రభుత్వ సలహాదారులు కే. కేశవ రావు, సుదర్శన్ రెడ్డి, మాజీ మంత్రి జనా రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్,ఎస్ పి శరత్ చంద్ర పవార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, నాగార్జున సాగర్ ఎంఎల్ఏ కుందూరు జయవీర్ రెడ్డి, శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేలు, బత్తుల లక్ష్మారెడ్డి, బాలునాయక్, కార్పొరేషన్ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, పలువురు ప్రజాప్రతినిధులు, మిర్యాలగూడ ఆర్ డి ఓ రమణా రెడ్డి, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సమరయోధుల పోరాట స్ఫూర్తితో 'హర్ ఘర్ తిరంగా'

ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని అర్బన్ ఎమ్మెల్యే పిలుపు



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగష్టు 10: స్వాతంత్ర్య సమరయోధుల పోరాట స్ఫూర్తితో దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్?పాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని మిర్చి కంపౌండ్?లో గల తన ఇంటిపై జెండాను ఎగురవేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం మాదిరిగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగిందన్నారు. ప్రధాని మోదీ పిలుపు మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో స్వాతంత్ర్య పోరాట యోధుల త్యాగాల స్ఫూర్తిని నేటి తరానికి అందించేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని ఎమ్మెల్యే ధన్?పాల్? అన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

ఈ నెల 15న సంగారెడ్డిలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

సభాస్థలి, హెలిపాడ్ ను పరిశీలించిన జగ్గారెడ్డి, కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్



లోకల్ గైడ్ /సంగారెడ్డి:సంగారెడ్డి జిల్లా కేంద్రానికి ఈ నెల 15వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారు. నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డి లో అధికారికంగా ప్రారంభించనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో పట్టణంలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్‌ను, అంబేద్కర్ స్టేడియంలోని బహిరంగ సభ స్థలిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తో కలిసి పరిశీలించారు. అధికారులకు, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు అరకొరగా మాత్రమే రేషన్ కార్డులు అందాయని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలనే సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా కోటి 5 లక్షల మందికి నూతన స్మార్ట్ రేషన్ కార్డులను అందించబోతున్నామని తెలిపారు. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట కు కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు.ఇది ప్రభుత్వ కార్యక్రమం అయినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంగారెడ్డి గడ్డపై ఘన స్వాగతం పలుకుతామని జగ్గారెడ్డి తెలిపారు. సుమారు 50 వేల మంది జనసమీకరణతో ఈ బహిరంగ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# సిద్దిపేటలో 'కేసీఆర్ ఉచిత శిక్షణా శిబిరం'.. నిరుద్యోగ యువతకు ఉచిత కానిస్టేబుల్ కోచింగ్



సిద్దిపేట ఆగస్ట్ 10(లోకల్ గైడ్): పోలీసు ఉద్యోగాలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆధ్వర్యంలో 'కేసీఆర్ ఉచిత శిక్షణా శిబిరం' ఏర్పాటు చేస్తున్నట్లు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాల సాయిరాం, ఎడ్ల సోమిరెడ్డి తెలిపారు.సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువతకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ఉచిత కానిస్టేబుల్ కోచింగ్ అందించనున్నట్లు చెప్పారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో ఫీజులు చెల్లించలేని విద్యార్థులకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.గతంలో నిర్వహించిన కేసీఆర్ ఉచిత కోచింగ్ సెంటర్ల ద్వారా ఎంతోమంది కానిస్టేబుల్, గ్రూప్స్, ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడ్డారని వారు గుర్తు చేశారు. ప్రస్తుతం పోలీస్ ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ విడుదల కావడంతో యువతకు అవసరమైన శిక్షణ అందించేందుకు ఈ ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.త్వరలో దరఖాస్తులు స్వీకరించి, అర్హత పరీక్ష నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తామని చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.నిరుద్యోగులు, విద్యార్థులు ఉద్యోగాల కోసం ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించిన తర్వాతే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సోయి వచ్చిందని, అందుకే కొంతమేరైనా పోలీస్ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదలం చేశారని వారు విమర్శించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మోహిజ్, పాపయ్య, సిద్దిపేట అర్బన్ మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నరేష్, సర్పంచులు నరేందర్‌రెడ్డి, దేవయ్య, యువజన నాయకులు నరేందర్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

## వర్షాలు కురవాలని సాగర్ లో అధికారికంగా వరుణ యాగం

ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి దంపతులు

108 మంది రుత్వికులు అర్చకులతో వరుణ యాగం.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ :దేశ, రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, మంచి వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ నాగార్జునసాగర్ వద్ద కృష్ణా నది ఒడ్డున రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన వరుణ యాగం ప్రశాంతంగా ముగిసింది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని నలుమూలల నుండి వచ్చిన 108 మంది రుత్వికులు, అర్చకుల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 4 గంటల 5 నిమిషాలకు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా వరుణ యాగం ప్రారంభమైంది. ఈ వరుణ యాగం సోమవారం సాయంత్రం 3 గంటల 24 నిమిషాలకు పూర్ణాహుతి తో ముగిసింది. ఋత్వికులు, అర్చకులు గోపూజతో యాగాన్ని ప్రారంభించి, యాగ ప్రదక్షిణము, పుణ్యా వచనం, అంకురార్పణం,ఋష్యశృంగ పూజ, తదితర పూజలతో వేదమంత్రాల మధ్య సాగిన వరుణయాగం వర్షాలు సమృద్ధిగా కురవాలని నిర్వహించడం జరిగింది. కృష్ణా నది ఒడ్డున చతుర్విధ పారాయణం తో నిర్వహించిన ఈ యాగం లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి దంపతులు పూర్ణాహుతి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దంపతులకు పూర్ణకుంభంతో, యాగశాల వద్దకు మేళా తాళాల తో ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి దంపతులు వరుణ యాగం లో పాల్గొని పూర్ణాహుతి గావించి యాగాన్ని ముగించారు. అంతకుముందు సాగర్ చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి బిసి సంక్షేమ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ లు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. ఈ వరుణ యాగంలో రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు శంకర్ నాయక్, రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి ,ప్రభుత్వ సలహాదారులు కే. కేశవ రావు, సుదర్శన్ రెడ్డి, మాజీ మంత్రి జనా రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్,ఎస్ పి శరత్ చంద్ర పవార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, నాగార్జున సాగర్ ఎంఎల్ఏ కుందూరు జయవీర్ రెడ్డి, శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేలు, బత్తుల లక్ష్మారెడ్డి, బాలునాయక్, కార్పొరేషన్ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, పలువురు ప్రజాప్రతినిధులు, మిర్యాలగూడ ఆర్ డి ఓ రమణా రెడ్డి, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.


# ఒక ఇంచు భూమి కూడా పోనివ్వను - తీన్మార్ మల్లన్న.

ఇప్పటి వరకు ఒకలెక్క - నేనొచ్చాకా ఇంకో లెక్క.ఆపద అంటే అర్ధరాత్రైనా వస్తా- పేదల జోలికొస్తే ఖబడ్దార్. రాజేంద్ర నగర్ పోలీసులకు హెచ్చరిక. పేద ప్రజల జోలికొస్తే మిమ్మల్ని కూడా లోపలేయిస్తా.

రాజేంద్రనగర్ హనుమాన్ నగర్ భూబాధితులకు టీఆర్పీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న భరోసా.



రాజేంద్రనగర్ ఆగస్టు 10, ( లోకల్ గైడ్ ): రాజేంద్రనగర్ నియోజకవర్గం హనుమాన్ నగర్ లో కొన్ని దశాబ్దాలుగా నివసిస్తున్న 300 పేద కుటుంబాలకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అండగా నిలిచారు. తమ భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న రియల్ ఎస్టేట్ మాఫియాకు వత్తాసు పలుకుతున్న పోలీసుల తీరుపై మల్లన్న తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బాధితులకు ధైర్యం చెబుతూ వారి హక్కుల కోసం తాను ఎందాకైనా వెళ్లడానికి వెనుకాడబోనని స్పష్టం చేశారు. సోమవారం అయన టీమ్ తో హనుమాన్ నగర్ ను సందర్శించి పేదలతో మాట్లాడారు. పోలీసులకు సీరియస్ వార్నింగ్: కోర్టు ఆర్డర్ గౌరవించకుంటే బోనులో నిలబెడతాం. సివిల్ వివాదాల్లో పోలీసులు జోక్యం చేసుకోవద్దని హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని మల్లన్న గుర్తు చేశారు. అయినప్పటికీ, రాజేంద్రనగర్ పోలీసులు రియల్ ఎస్టేట్ మాఫియా, పక్కనే ఉన్న విల్లా యజమానుల దగ్గర డబ్బులు తీసుకుని గుండాలతో జతకట్టి పేదలను వేదిస్తే ఊరుకునేది లేదన్నారు. పోలీసులే గుండాలను పెట్టి ప్రజలను కొట్టడం, ఇళ్ల నుంచి తరిమేయడం వంటి కుట్రలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కోర్టు తీర్పును ధిక్కరించి పోలీసులు భూముల్లోకి వస్తే వారి పేర్లను వీడియో తీసి పెట్టాలన్నారు. స్వయంగా తానే వారిపై హైకోర్టులో కేసులు వేయిస్తానని హెచ్చరించారు. ప్రజలను పోలీస్ స్టేషన్‌కు పిలిచి రాజీ పడాలని ఒత్తిడి చేసే అధికారులను రేపు పొద్దున దోషులుగా నిలబెడతామని రాజేంద్రనగర్ పోలీసులను హెచ్చరించారు."ఇంచు భూమి కూడా పోనివ్వను"బాధితులతో ముఖాముఖి మాట్లాడిన మల్లన్న, వారికి కొండంత ధైర్యాన్ని ఇచ్చారు.మీ భూమిలో నుంచి ఇంచు భూమి కూడా పోనివ్వనని,నేను మీకు అండగా ఉన్నానని భరోసా ఇచ్చారు.పోలీసులు లేదా గుండాలు అర్ధరాత్రి వేళ వచ్చినా సరే, ఒక్క ఫోన్ కాల్ చేస్తే తాను రాత్రి 2 గంటలకైనా నేరుగా అక్కడికి చేరుకుంటానని హామీ ఇచ్చారు.ఈ పోరాటంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ సైన్యం కూడా ప్రజలకు తోడుగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని చెప్పారు.గతంలో గౌలిదొడ్డి వద్ద పేదల భూములను కబ్జా చేయడానికి గుండాలు ప్రయత్నించినప్పుడు, తానే స్వయంగా వెళ్లి అక్కడ కట్టిన షీట్లను తన్ని



పడేశానని మల్లన్న గుర్తు చేశారు. నేడు అక్కడ పేదలే రాజసం అనుభవిస్తున్నారని, అదే తరహాలో రాజేంద్రనగర్ పేదలకు కూడా న్యాయం చేస్తానని ఆయన స్పష్టం చేశారు.భూ సమస్యపై సైబరాబాద్ సీపీకి, హోమ్ సెక్రటరీకి మరియు ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదు అందజేస్తున్నట్లు మల్లన్న తెలిపారు. బాధ్యులైన పోలీసులపై మరియు కబ్జాదారులపై చట్టపరమైన పోరాటం చేస్తామని, పేదలకు న్యాయం జరిగే వరకు విశ్రమించబోనని తెలిపారు.

# సర్దార్ మియాను పరామర్శించిన మాజీ మంత్రి శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి .



పరామర్శించిన మాజీ మంత్రి శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 10:కల్వరాల గ్రామానికి చెందిన సర్దార్ మియా ఇటీవల సర్జరీ చేయించుకున్న విషయం తెలుసుకున్న మాజీ వ్యవసాయ శాఖ మంత్రి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం పెబ్బేరు పట్టణంలో ని వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా సర్దార్ మియా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్య సేవలు తీసుకోవాలని ఆయన సూచించారు. వారు త్వరగా పూర్తిగా కోలుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, విశ్వరూపం, రాజశేఖర్, సాయినాధ్ ,ఎల్లారెడ్డి ,వడ్డె రమేష్, సాయిరెడ్డి, సంబురాము, వేణు మూర్తి ,అఖిల్ కుటుంబ సభ్యులు ఉన్నారు.

## కాళేశ్వరం మోటార్లు వెంటనే ఆన్ చేయండి: హరీష్ రావు

### రైతుల ప్రయోజనాల కోసం రాజకీయాలకు అతీతంగా నీటి పంపింగ్ ప్రారంభించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ



సిద్దిపేట ఆగస్టు 10 (లోకల్ గైడ్): కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మోటార్లను వెంటనే ఆన్ చేసి రిజర్వాయర్లను నింపాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రాజకీయాలకు అతీతంగా నీటి పంపింగ్ ప్రారంభించాలని ఆయన లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.ప్రస్తుత వానాకాలం సాగు సీజన్లో ఒకవైపు ఎల్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనగా, మరోవైపు ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో నీటిని సకాలంలో నింపకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని హరీష్ రావు పేర్కొన్నారు. పంటల సాగు ముందుకు సాగేందుకు సాగునీటి కోసం రైతాంగం ఎదురుచూస్తోందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మిడ్ మానేరు నుంచి మోటార్లను ఆన్ చేసి నీటిని పంపింగ్ చేయడం ద్వారా అన్నపూర్ణ (అంతగిరి), రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, నృసింహ (బస్వాపూర్) తదితర రిజర్వాయర్లను నింపాలని కోరారు. వాటి పరిధిలోని చెరువులు, చెక్డ్యామ్లను కూడా నింపి సుమారు 4 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.మిడ్ మానేరు రిజర్వాయర్ పూర్తి నీటి సామర్థ్యం 27 టీఎంసీలు కాగా, ప్రస్తుతం సుమారు 22 టీఎంసీల నీటి లభ్యత ఉందని హరీష్ రావు తెలిపారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరిలో వరద నీటి లభ్యత ఉండగా ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న నీటిని సద్వినియోగం చేసుకుని ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టి రిజర్వాయర్లకు పంపింగ్ చేయాలని కోరారు.అదేవిధంగా లోయర్ మానేరు డ్యామ్ (ఎల్ఎండీ) పూర్తి సామర్థ్యం 24 టీఎంసీలు కాగా, ప్రస్తుతం సుమారు 6.9 టీఎంసీల నీరు మాత్రమే ఉందని తెలిపారు. మిడ్ మానేరు నుంచి ఎల్ఎండీకి నీటిని తరలించి ఎస్ఆర్ఎస్పీ స్టేజ్-2 పరిధిలోని ఆయకట్టుకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.గత యాసంగి సీజన్లో కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని ఎగువ రిజర్వాయర్ల ఆయకట్టు కింద సుమారు 4 లక్షల ఎకరాల్లో సాగు జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ వానాకాలంలో కూడా పంటలకు సాగునీరు అందేలా అన్ని రిజర్వాయర్లు, కాలువలు, చెరువులు, చెక్డ్యామ్లను నింపేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.రైతుల్లో నెలకొన్న ఆందోళనను తొలగించేందుకు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి నీటి పంపింగ్ ప్రారంభించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

## తైక్వాండో క్రీడాకారులను అభినందించిన మంచిర్యాల ఎమ్మెల్యే.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రాష్ట్ర స్థాయి తైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికైన11మంది క్రీడాకారులను మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సోమవారం ఆయన నివాసంలో ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా అత్యుత్తమ శిక్షణతో రాష్ట్ర స్థాయి పథకాల సాధించి జిల్లాకు వన్నె తీసుకురావాలని,క్రీడాకారులకు తనవంతు ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు.క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తుందని క్రీడాకారులు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కార్పొరేటర్ తూముల నరేష్,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ శివకృష్ణకు ఘన సన్మానం

### ప్రజలకు సమన్యాయం అందించాలి: భూక్య సంతోష్ నాయక్




తుర్కపల్లి, ఆగస్టు 10: (లోకల్ గైడ్ )తుర్కపల్లి మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ శివకృష్ణను లంబాడి హక్కుల పోరాట సమితి (లాహూపా) జిల్లా, మండల కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం అందించాలని, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు ముందస్తు చర్యలు చేపట్టి శాంతిభద్రతలను కాపాడాలని కోరారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రమేష్ నాయక్, సర్పంచ్ సుధాకర్ నాయక్, వెంకటేష్ నాయక్, చిన్న నాయక్, హరి నాయక్, వీరు నాయక్, లక్ష్మణ్, బాలు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు ఐక్యత కలిగి ఉండాలి

## మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తమరావు పటేల్



గండిపేట్, ఆగస్టు 10 (లోకల్ గైడ్): తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులు ఐక్యత కలిగి దేశ అత్యున్నత రాజకీయ లలో కీలక భూమిక పోషించాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షుడు పుట్టం పురుషోత్తమరావు పటేల్ అన్నారు. సోమవారం నార్సింగి సర్కిల్ కోకాపేట్ లో మున్నూరు కాపు ఆత్మ గౌరవ భవన ప్రాంగణంలో సామాజిక న్యాయ శిఖరము బహుజన కుల పితామహుడు కీర్తిశేషులు శివశంకర్ 97 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీలకు రిజర్వేషన్లు సాధించిన స్వర్గీయ పుంజల శివశంకర్ విగ్రహాన్ని కూడా నెలకొల్పలేని ప్రభుత్వాల భరతం పడతామని సర్దార్ హెచ్చరించారు. ట్యాంక్ బండ్ పై శివశంకర్ విగ్రహం నెలకొల్పడంతో పాటు నల్సార్ విశ్వవిద్యాలయమునకు ఆయన పేరు పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. సీనియర్ జర్నలిస్ట్ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు రమేష్ హజారి మాట్లాడుతూ ఏది సాధించాలన్న ఐక్యమత్యమే బలమని మున్నూరు కాపులు ఏకతాటిపై వచ్చి అనుకున్నది సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య , పటేల్ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు విష్ణువర్ధన్, పటేల్ గోపాల , గణేష్ పటేల్, ఆవుల రామారావు పటే, ఇందూరి తిరుపతి పటేల్, చేవెళ్ల ప్రసాద్ పటేల్, ఆత్మగౌరవ సేవా అధ్యక్షుడు ఉగ్గే శ్రీనివాస్ పటేల్, కంటే సాయన్న పటేల్, స్వామి వివేక్ పటేల్, మాలి కర్ణాకర్ పటేల్, వీరంపల్లి ప్రభాకర్ పటేల్, మీరంపల్లి సత్యం పటేల్, అనంతుల నవీన్ పటేల్, ఆరే క్రాంతి పటేల్, తోట రాజు పటేల్, చక్రం నాగరాజు పటేల్, అనికేత్ పటేల్, ప్రవీణ్ పటేల్, గోపాల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో ఘనంగా మన్నె సంఘం బోనాల ఉత్సవాలు హాజరైన చింతా సాయినాథ్



లోకల్ గైడ్ సంగారెడ్డి :సంగారెడ్డి పట్టణంలో మన్నె సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోనాల ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఐబీ నుంచి అస్తబల్ వరకు బోనాల ఊరేగింపు వైభవంగా కొనసాగింది. ఊరేగింపులో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించారు. డప్పు చప్పుళ్లు, నృత్యాలతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. చింత సాయినాథ్ చిందులు వేస్తూ సందడి చేశారు.ఈ సందర్భంగా చింత సాయినాథ్ మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొత్తపల్లి శ్రీకాంత్ నాని, నారాయణ, వెంకటేశం, మన్నె సంఘం నాయకులు, మహిళలు, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## తీజ్ పండుగ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగస్టు 10: నిజామాబాద్ జిల్లా కేంద్రంతో పాటు జిల్లా పరిధిలోని వివిధ తాండాలలో ఆషాఢ మాసంలో బంజారా సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించిన తీజ్ పండుగ ఉత్సవాలు తొమ్మిది రోజుల పాటు ఘనంగా కొనసాగి విజయవంతంగా ముగిశాయి.ఈ సందర్భంగా సోమవారం నిర్వహించిన ప్రెస్ మీట్లో జిల్లా తీజ్ కమిటీ బాధ్యులు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ, తీజ్ పండుగను అంగరంగ వైభవంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ జిల్లా తీజ్ కమిటీ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తీజ్ ఉత్సవాల్లో పాల్గొని బంజారా సమాజం యొక్క సంస్కృతి, సంప్రదాయాలకు తమ మద్దతు తెలిపిన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ , నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా : ఆర్. భూపతిరెడ్డి , నగర మేయర్ ఉమారాణి , కార్పొరేటర్లు పంచరెడ్డి లలితాచరణ్ , గంగాధర్ , నాగోళ్ల లక్ష్మీనారాయణ తదితర ప్రజాప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే వివిధ తాండాల నుంచి తరలివచ్చి తొమ్మిది రోజుల పాటు తీజ్ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేసిన అక్కాచెల్లెళ్లు, యువతులు, యువకులు, సమాజ పెద్దలు, తాండా నాయకులు, కారోబారులు, పూజారులు మరియు తీజ్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.నిజామాబాద్ నగరంలో తీజ్ పండుగను ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు సహకరించిన నగర ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసు ఇతర అధికార యంత్రాంగం, నాయకులు, తాండా పెద్దలు, యువతీ యువకులకు జిల్లా తీజ్ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.తీజ్ పండుగ బంజారా సమాజానికి ఎంతో ప్రత్యేకమైన ఆచార, సంప్రదాయ పండుగ అని లక్ష్మణ్ నాయక్ తెలిపారు. ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఈ పండుగలో ముఖ్యంగా పెళ్లికాని యువతులు తీజ్ను భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తూ, తమ భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడం బంజారా సంస్కృతిలో గొప్ప సంప్రదాయమని పేర్కొన్నారు.బంజారా సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు మరియు పండుగల విశిష్టతను భవిష్యత్ తరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా తీజ్ కమిటీ పిలుపునిచ్చింది.ఈ సమావేశంలో తీజ్ కమిటీ సభ్యులు చంద్రు నాయక్, మాజీ కార్పొరేట్ చాంగు బాయి, రమేష్ రాథోడ్, గంగారాం, సర్పంచ్ డా.లాల్ సింగ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.'

## పేదల గొంతుకగా అన్నాభావు సాఠే



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగష్టు 10: పేదల గొంతుకగా అన్నాభావు సాఠే నిలిచారని నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్?పాల్ సూర్యనారాయణ గుప్తా పేర్కొన్నారు. నగరంలోని చంద్రశేఖర్ నగర్ కాలనీ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మాతంగ్ సమాజంలో పుట్టిన అన్నాభావు చిన్నప్పటినుంచి కుల వివక్షను ఎదుర్కొన్నారన్నారు. మిల్లులో పనిచేస్తూ వీధిదీపాల కింద కూర్చొని చదివి గొప్ప రచయిత కవిగా ఎదిగారని గుర్తు చేశారు. సుమారు 35 పుస్తకాలను రాసి ఆదర్శంగా నిలిచారన్నారు. కేవలం రచనలు చేయడమే కాకుండా మహారాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. జై భీమ్- జై భారత్ అనే నినాదంతో అంబేద్కర్? ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లారన్నారు. ప్రధానంగా చదువు ఒక్కటే ఆయుధమని కులం పేరుతో ఎవరిని చిన్నచూపు చూడొద్దని పేర్కొన్నారన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు నాగోళ్ల లక్ష్మీనారాయణ, బెల్లాల్ శశాంక్, బంటు ప్రీతి ప్రవీణ్, అన్నా భావు సాఠే సమాజ్ కమిటీ అధ్యక్షుడు గంగాధర్ గైక్వాడ్ తదితరులు పాల్గొన్నారు.

# రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత శిక్షణ తరగతులు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)పోలీస్ ఉద్యోగాలకు దరఖాస్తుల చేసుకున్న నిరుద్యోగ యువతకు మంచిర్యాల పట్టణంలోని వెంకటేశ్వర్లు థియేటర్ చౌరస్తా వద్ద ఉన్న టీటీడీ మండపంలో ఆగస్టు 20న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి రోజు నుండి కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత శిక్షణ తరగతులు పుస్తకాలు,ఉదయం అల్పాహారం,మధ్యాహ్న భోజనం సదుపాయం కల్పిస్తానని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు.సోమవారం మంచిర్యాల ఎమ్మెల్యే నివాసంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంచిర్యాల శాసనసభ్యులు,మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ లు మాట్లాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూలై నెలలో నిరుద్యోగులకు శుభవార్త తెలుపుతు7,437పోలీస్ ఉద్యోగాల నోటిఫికేషన్ లను విడుదల చేసిన సందర్భంగా ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.మంచిర్యాల జిల్లాకు చెందిన యువత పోలీస్ ఉద్యోగాలకు దరఖాస్తుల ప్రక్రియ కోసం రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ నాగార్జున స్కానర్ రూపంలో ఈనెల 16వరకు ఫామ్ పూర్తి చేసుకోవాలని సూచించారు.2నెలల పాటు ఈ శిక్షణ కొనసాగుతుందని తెలిపారు.అదేవిధంగా మంచిర్యాల కాలేజీ రోడ్డులోని పాత వ్యవసాయ మార్కెట్ యాడ్ లో మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టిఫిన్,మధ్యాహ్న భోజనం అందించేందుకు హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సెంట్రలైజ్డ్ కిచెన్ నిర్మాణ పనులను వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు.విద్యార్థుల కోసం ఇంత మంచి కార్యక్రమం మంచిర్యాల నియోజకవర్గానికి ఇచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.తొలుత టిఫిన్ పంపించడం జరుగుతుందని,ఆ తర్వాత దసరా వరకు మధ్యాహ్న భోజనం పంపిణీ ఉంటుందన్నారు.దసరా తర్వాత చెన్నూర్ లో అమలు చేస్తారని చెప్పారు.ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మినహా పాఠశాల,జూనియర్ కాలేజ్ విద్యార్థులకు ఈ భోజనం,టిఫిన్ పథకం వర్తిస్తుందని తెలిపారు.కాంగ్రెస్ కార్పొరేటర్ లు తనను విడిచి వెళ్తారని ప్రచారంలో వాస్తవం లేదని ఎమ్మెల్యే అన్నారు.పార్టీలో విభేదాలు ఉన్నట్లు ప్రజల్లో అపోహ సృష్టించాలనుకునే బిఆర్ఎస్,బీజేపీ నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.మంగళవారం నుండి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలకు తాగునీరు సరఫరా జరగనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య,మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి,మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పెంట రజిత,పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గజ్జల హేమలత,కార్పొరేటర్లు,యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## పేదల గొంతుకగా అన్నాభావు సాఠే



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగష్టు 10: పేదల గొంతుకగా అన్నాభావు సాఠే నిలిచారని నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్?పాల్ సూర్యనారాయణ గుప్తా పేర్కొన్నారు. నగరంలోని చంద్రశేఖర్ నగర్ కాలనీ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మాతంగ్ సమాజంలో పుట్టిన అన్నాభావు చిన్నప్పటినుంచి కుల వివక్షను ఎదుర్కొన్నారన్నారు. మిల్లులో పనిచేస్తూ వీధిదీపాల కింద కూర్చొని చదివి గొప్ప రచయిత కవిగా ఎదిగారని గుర్తు చేశారు. సుమారు 35 పుస్తకాలను రాసి ఆదర్శంగా నిలిచారన్నారు. కేవలం రచనలు చేయడమే కాకుండా మహారాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. జై భీమ్- జై భారత్ అనే నినాదంతో అంబేద్కర్? ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లారన్నారు. ప్రధానంగా చదువు ఒక్కటే ఆయుధమని కులం పేరుతో ఎవరిని చిన్నచూపు చూడొద్దని పేర్కొన్నారన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు నాగోళ్ల లక్ష్మీనారాయణ, బెల్లాల్ శశాంక్, బంటు ప్రీతి ప్రవీణ్, అన్నా భావు సాఠే సమాజ్ కమిటీ అధ్యక్షుడు గంగాధర్ గైక్వాడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం ఉన్నంతవరకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తోనే.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తమ ప్రాణం ఉన్నంతవరకు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు తోనే తమ ప్రయాణం కొనసాగుతుందని మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య,కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు తూముల నరేష్,కార్పొరేటర్లు బండారి సుధాకర్,తాళ్ల సంపత్ రెడ్డి తదితరులు అన్నారు.సోమవారం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.తాము ఎమ్మెల్యేను విడిచి వెళ్తామని,తమలో అసంతృప్తి ఉందని తప్పుడు ప్రచారాలు చేయడం తగదని బిఆర్ఎస్,బిజెపి నాయకులకు కార్పొరేటర్లు హితవు పలికారు.తాము ఎప్పటికీ ఎమ్మెల్యేను విడిచి వెళ్లే ప్రసక్తి లేదని చెప్పారు.తమలో ప్రాణం ఉన్నంత వరకు తాము ఎమ్మెల్యేతోనె ఉంటామని,ఎవరు ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన మంచిర్యాల నియోజకవర్గ ప్రజలు నమ్మరని అన్నారు.

## అదుపు తప్పి బోల్తాపడ్డ ఆటో.. మహిళ మృతి



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగష్టు 10: అదుపుతప్పిన ఆటో బోల్తా పడగా ఓ మహిళ మృతి చెందింది. ఈ ఘటన నిజామాబాదు జిల్లా ముప్కాల్? నుంచి మెండోరా వెళ్తుండగా చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో ముప్కాల్ నుంచి మెండోరా వైపు ప్యాసింజర్లతో వస్తున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న కోడిచర్ల గ్రామానికి చెందిన వేల్పూర్ దేవాయ్ అనే మహిళ ఘటనాస్థలంలోనే మృతి చెందారు. ఆటోలో ప్రయాణిస్తున్న మరికొందరికి గాయాలు కావడంతో వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఆటోను ముప్కాల్ గ్రామానికి చెందిన సాయికుమార్ నడుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మెండోరా ఎస్సై సుహాసిని తెలిపారు.

# రాహుల్ గాంధీ సభను సక్సెస్ చేసినందుకే నాపై పీడీ యాక్టు పెట్టాలని హరీష్ రావు రాజకీయ కుట్ర చేశాడు




"2017 సంగారెడ్డి లో రాహుల్ గాంధీ సభ సక్సెస్.. పొలిటికల్ టార్గెట్ జగ్గారెడ్డి " అనే కోణంలో పోలీసులతో నాపై, నా బంధువులపై విచారణ జరిపించారుపీడీ యాక్ట్ తో నన్ను ఏడాది పాటు జైలుకు పంపాలని ప్లాన్ చేశారునాకు అప్పులు ఇచ్చినవారితో కరపత్రాలు వేయించాలని ప్రయత్నాలు చేసి విఫలమయ్యారునేను ఇవ్వాల్సిన డబ్బులను తామే చెల్లిస్తామంటూ స్థానిక ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్ నాయకులు హామీ ఇచ్చారుఇన్నాళ్లు ఈ విషయాలను నాలోనే దాచుకున్నాను.. సంగారెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు, మీడియా, ప్రజలకు తెలియాలని బయటపెట్టానుహరీష్ రావును తప్పు పట్టను.. నిందలు వేయను.. సభ సక్సెస్ అయినందుకు కేసీఆర్ సీరియస్ అయితే రాజకీయంగా నన్ను టార్గెట్ చేశాడుఇన్నాళ్లు నా ఆట, పాటలనే చూశారు.. కానీ నా ఆవేదన, బాధలను నేనే అనుభవించాను.. నా భార్యకు సైతం చెప్పలేదుఈ విషయం రాహుల్ గాంధీకి కూడా చెప్పలేదు.. కానీ కార్యకర్తలకు తెలియాలని చెబుతున్నరివెంజ్ పాలిటిక్స్ కు నేను దూరంగా ఉంటాను..

## రియల్ పాలిటిక్స్ చేస్తాసంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ ల ముగింపు సమావేశంలో జగ్గారెడ్డి

లోకల్ గైడ్/ సంగారెడ్డి :2017 లో సంగారెడ్డి లో రాహుల్ గాంధీ సభ విజయవంతం కావడంతో రాజకీయంగా తనను దెబ్బతీసేందుకు హరీష్ రావు కుట్రలు చేశారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆరోపించారు. సంగారెడ్డిలో నిర్వహించిన కాంగ్రెస్ బీఎల్ఏల సమావేశంలో ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు.2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంగారెడ్డికి మెడికల్ కాలేజీ ఏర్పాటు కోసం అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రతిపాదనలు పంపించారని జగ్గారెడ్డి తెలిపారు. అనంతరం ఆ కాలేజీని అప్పటి మంత్రి హరీష్‌రావు సిద్దిపేటకు తరలించారని ఆరోపించారు. సంగారెడ్డికి మెడికల్ కాలేజీ కోసం తాను మూడేళ్లపాటు పోరాటం చేశానని, ఆ ఉద్యమాన్ని అడ్డుకునేందుకు తనపై పోలీసులతో కేసులు పెట్టించే ప్రయత్నాలు జరిగాయని చెప్పారు.2017లో సంగారెడ్డిలో రాహుల్‌గాంధీ సభ నిర్వహించాలని అప్పటి పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తనను కోరారని తెలిపారు. కాంగ్రెస్ నుంచి వలసలను అడ్డుకునేందుకు భారీ సభ నిర్వహించాలని నిర్ణయించి, సుమారు మూడు లక్షల మందితో సభను నిర్వహించామని చెప్పారు. ఇందుకోసం రూ.6.5 కోట్ల అప్పు తీసుకున్నామని, సభ విజయవంతం కావడంతో తనపై రాజకీయ కక్ష మొదలైందని జగ్గారెడ్డి ఆరోపించారు.తనపై అక్రమాస్తులు, భూ వ్యవహారాలకు సంబంధించిన ఆరోపణలపై అప్పటి సిటీ పోలీసు కమిషనర్ మహేందర్ రెడ్డి తో పాటు విజిలెన్స్ విభాగానికి చెందిన ఒక ఐపిఎస్, నలుగురు డీఎస్పీ లు విచారణ జరిపారని, అయితే తన వద్ద అక్రమ ఆస్తులు లేవని విచారణలో తేలిందని చెప్పారు. పటాన్‌చెరులో భూ వ్యవహారాలపై కూడా విచారణ జరిపించారని, ఆ ప్రయత్నాలు కూడా విఫలమయ్యాయని పేర్కొన్నారు.తనపై 40 పిటిషన్లు వేయించి పీడీ యాక్ట్ కింద జైలుకు పంపాలని ప్రయత్నాలు జరిగాయని జగ్గారెడ్డి ఆరోపించారు. తనకు అప్పులు ఇచ్చిన వారితో ఫిర్యాదులు చేయించేందుకు బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నించారని చెప్పారు. అయితే వారు ఫిర్యాదు చేసేందుకు నిరాకరించడం తో ఆ ప్రయత్నం విఫలమైందన్నారు.తనపై ఎలాగైనా పీడీ యాక్ట్ పెట్టాలని అప్పటి హోంమంత్రి మహమూద్ అలీ వద్ద సమావేశం నిర్వహించారని, పోలీసులు కూడా తనపై కేసులు పెట్టడం సాధ్యం కాదని చెప్పడంతో చివరకు పాస్‌పోర్ట్ కేసులో అరెస్టు చేసి జైలుకు పంపారని పేర్కొన్నారు."నేను ఎన్ని కష్టాలు పడ్డానో నాకు మాత్రమే తెలుసు. రివెంజ్ పాలిటిక్స్ నేను చేయను. ఇప్పటికీ హరీష్‌రావును నేను నిందించడం లేదు. ఆయన తన వ్యూహంలో భాగంగా పని చేశారు" అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.తనపై జరిగిన పరిణామాల గురించి రాహుల్‌గాంధీకి పూర్తిగా తెలియకపోవచ్చని, అయితే సంగారెడ్డి ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతోనే ఈ విషయాలను చెబుతున్నానని జగ్గారెడ్డి అన్నారు.

# ఎస్ఐఆర్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తి ఓటర్ల వివరాల ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యత

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి ఆగస్టు 10 లోకల్ గైడ్ భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్) కామారెడ్డి జిల్లాలో విజయవంతంగా పూర్తయిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు.జిల్లాలోని జుక్కల్, యెల్లారెడ్డి, కామారెడ్డి మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 796 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన 6,96,006 మంది ఓటర్లకు ఎన్నికల ఫారాల ముద్రణ, పంపిణీ 100 శాతం పూర్తయిందని కలెక్టర్ వెల్లడించారు. ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, సమగ్రంగా నమోదు చేయడం ద్వారా ఓటర్ల జాబితాను మరింత ఖచ్చితంగా, పారదర్శకంగా రూపొందించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.నియోజకవర్గాల వారీగా వివరాలుజుక్కల్ అసెంబ్లీ నియోజకవర్గం: 2,06,343 మంది ఓటర్లకు ఎన్నికల ఫారాల పంపిణీ 100 శాతం పూర్తయింది. ఇప్పటివరకు 90.27 శాతం వివరాల డిజిటైజేషన్ పూర్తయింది.యెల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం: 2,28,503 మంది ఓటర్లకు ఎన్నికల ఫారాల పంపిణీ 100 శాతం పూర్తయింది. 90.17 శాతం వివరాల డిజిటైజేషన్ పూర్తయింది.కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం: 2,61,160 మంది ఓటర్లకు ఎన్నికల ఫారాల పంపిణీ 100 శాతం పూర్తయింది. 83.96 శాతం వివరాల డిజిటైజేషన్ పూర్తయింది.జిల్లా స్థాయి గణాంకాలుజిల్లా వ్యాప్తంగా మొత్తం 6,96,006 మంది ఓటర్లు ఉండగా, అందరికీ ఎన్నికల ఫారాల ముద్రణ, పంపిణీ 100 శాతం పూర్తయింది. ఇప్పటివరకు 6,11,568 ఎన్నికల ఫారాలు, అంటే 87.87 శాతం డిజిటైజేషన్ పూర్తయినట్లు కలెక్టర్ తెలిపారు. మొత్తం 796 మంది బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమానికి సంబంధించిన శిక్షణను పూర్తిగా పొందారు. 84,438 ధృవీకరణ కాని ఎన్నికల ఫారాలు నమోదు చేసినట్లు తెలిపారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా మరణించిన ఓటర్లు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన వారు, ఇప్పటికే మరోచోట నమోదు అయిన వారు, గైర్హాజరైన ఓటర్లు తదితర వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత వర్గీకరణలను స్పష్టంగా నమోదు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించాలిఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం ప్రతి ఓటరు మరోసారి తమ పేరు, చిరునామా, వయస్సు, ఇతర ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు.తమ వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నా, పేరు లేకపోయినా లేదా ఇతర అభ్యంతరాలు ఉన్నా, నిబంధనల ప్రకారం సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించి సవరణలు, అభ్యంతరాలు నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అర్హులైన ప్రతి ఓటరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా, అనర్హమైన లేదా తప్పుగా నమోదైన వివరాలను నిబంధనల ప్రకారం సరిచేసే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఓటర్లు తమ వివరాలను తప్పనిసరిగా పరిశీలించాలిప్రతి ఓటరు తమ ఓటరు జాబితాలోని పేరు, చిరునామా, ఇతర వివరాలను పరిశీలించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఓటర్ల నుంచి బూత్ స్థాయి అధికారులు సేకరించిన వివరాలను విధివిధానాల ప్రకారం డిజిటైజ్ చేస్తున్నామని తెలిపారు.ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడంలో కృషి చేసిన ఎన్నికల సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఓటర్ల జాబితా ఖచ్చితత్వం, పారదర్శకతను నిర్ధారించడంలో ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..వెల్లడి.



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు10(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, వైద్యులు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. హనుమకొండ లో ప్రముఖ వైద్యులు నరసింగరావు, సుధీర్, రామకృష్ణ, శివకుమార్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇషా హాస్పిటల్ ను ప్రారంభించిన అనంతరం పొంగులేటి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి, అధునాతనమైన టెక్నాలజీ ఉపయోగించి సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. రోగులకు అవగాహన కల్పించి తద్వారా ఆరోగ్యవంతమైనటువంటి సమాజాన్ని నిర్మించాలని అన్నారు. అనంతరం హస్పటల్ ఆవరణలో ఏర్పాటుచేసిన అధునాతనమైన ల్యాబ్, ఐసీయూ తదితర విభాగాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, డిఎంహెచ్వో డాక్టర్.అప్పయ్య, పెసరు విజయ్ చందర్ రెడ్డి, కాళీ ప్రసాద రావు, వైద్యులు అనిల్, సురేష్, రోహిత్,అరుణ, పద్మావతి నితిన్, మాజీ కార్పొరేటర్ బసవరాజు కుమారస్వామి, సంపత్, బసవరాజు శ్రీమాన్, ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కల్వాల ఎల్లమ్మ భోనాల ఉత్సవాలు













చౌదరిగూడెం ఆగస్టు 9, ( లోకల్ గైడ్ ): ఉమ్మడి పద్మారం గ్రామపంచాయతీ పరిధిలోని (ఎలుకగూడెం ) శ్రీ కాల్వాల ఎల్లమ్మ తల్లికి ఆషాడ మాసం బోనాల ఉత్సవాలు ఆదివారం ఎంతో ఘనంగా జరిగాయి. ఎల్క గూడెం సర్పంచ్ చాకలి బందయ్య, పద్మారం సర్పంచ్ వనపపనగారి మోహనచారిల ఆధ్వర్యంలో జరిగిన ఈ బోనాల ఉత్సవాలకు పద్మారం, ఎలుకగూడెం లక్ష్మీదేవి పల్లి గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి బోనాలను సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ బోనాల ఉత్సవాల సందర్భంగా డప్పుల చప్పులు, యువకుల కేరింతలు, భక్తుల ఆటపాటల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి. బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులు కోడిపుంజులు, మేకపోతులను బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా బండ్ల ఊరేగింపు కూడా వైభవోపేతంగా జరిగింది. మహిళా భక్తురాళ్లు ఆయా గ్రామాల నుంచి బోనాలను ఎత్తుకొని అమ్మవారికి సమర్పించేందుకు బారులు తీరారు. బోనాల ఊరేగింపు, భక్తుల ప్రత్యేక పూజలతో ఈ మూడు గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ బోనాల ఉత్సవాల్లోఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చౌదరి గూడెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్త్ ను కూడా ఏర్పాటు చేశారు. ఈ బోనాల ఉత్సవాల్లో మాజీ సర్పంచులు చెనిగారి లక్ష్మీ సుధా నరసింహులు , నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీలు బొమ్మగల మానయ్య, దాని గళ్ళ రాములు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ సాయిబు గారి నారాయణ గౌడ్, ఆయా గ్రామాల పెద్దలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సాహితి మణిపూసలు --- సాహిత్య సౌరభాన్ని వెదజల్లిన పుస్తకావిష్కరణ మహోత్సవం !




రంగారెడ్డి జిల్లా బ్యూరో ఆగస్టు 10, ( లోకల్ గైడ్ ): సాహిత్యం సమాజానికి దర్పణమే కాదు---దిశానిర్దేశం చేసే దీపిక కూడా. అలాంటి సాహిత్య సుగంధాలను వెదజల్లే వేదికగా "సాహితి మణిపూసలు" పుస్తకావిష్కరణ మహోత్సవం షాద్‌నగర్‌లో వైభవోపేతంగా, సాహిత్య శోభతో అలరించింది. శ్రీ సాహితి కళాభారతి, శ్రీ అనంత సాహిత్య సాంస్కృతిక సంయుక్త వేదికల ఆధ్వర్యంలో ఆదివారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లోని పెన్షనర్ భవన్ సాహితీప్రియుల సందడితో కళకళలాడింది. కవి హృదయాల స్పందనలు, సాహితీ మిత్రుల ఆత్మీయ పలకరింపులు, మణిపూసల పరిమళాలతో ఆ ప్రాంగణం ఒక సాహిత్య నందనవనాన్ని తలపించింది.సాహితీ కళాభారతి అధ్యక్షులు హరీష్ శర్మ ఈ సభకు అధ్యక్షత వహించగా ప్రముఖ సాహితీవేత్తలు, కవులు, ఉపాధ్యాయులు, సాహితీప్రియులు విశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి వన్నె తెచ్చారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన శతావధాని ఐతగోని వెంకటేశ్వర్లు తన విలక్షణమైన పద్యధారతో సభికులను ఆకట్టుకున్నారు. తెలుగు సాహిత్యంలో మణిపూసల ప్రక్రియకు ఉన్న విశిష్టతను, నిర్మాణ సౌందర్యాన్ని, భావవ్యక్తీకరణలో ప్రత్యేకతను వివరించి సాహిత్యాభిమానులను అలరించారు. అనంతరం ఆవిష్కర్త వెల్దండ రామారావు అతిథులతో కలిసి "సాహితి మణిపూసలు" గ్రంథాన్ని ఆవిష్కరించారు. సాహిత్య ప్రయాణంలో ఇది ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. కోట్ల దయానందంని అభినందిస్తూ ఆయన సాహిత్య కృషి మరింత విస్తరించాలని ఆకాంక్షిస్తూ ఆశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథి విచ్చేసిన వంగూరి గంగిరెడ్డి మణిపూసల విశిష్టత వివరించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ఆశీర్వాదం మాట్లాడుతూ సాహితీ మణిపూసల రచయిత దయానందం ఇతర అతిథులను ప్రాముఖ్యతను వివరిస్తూ తన గానంతో అనంత సాహిత్య వేదిక మణిపూసల గానంతో రంజింపజేసారు. ప్రత్యేక అతిథి అష్టావధాని కమలేష్ మాట్లాడుతూ ఇంతింతై వటుడింతై అన్నట్లుగా సాగిన మణిపూసల విస్తృతి కళ్లకు కట్టారు. "మణిపూసల" సాహిత్య ప్రక్రియ రూపకర్త, ఆత్మీయ అతిథి వడిచర్ల సత్యం మాట్లాడుతూ మణిపూసల ప్రక్రియ సృష్టి నేపథ్యాన్ని సమగ్రంగా వివరించి మణిపూసల ప్రత్యేకతను విశ్లేషించారు. కోట్ల దయానందం రచనా వైవిధ్యం, అంత్యప్రాసల ఎంపికలోని నైపుణ్యం, భావవ్యక్తీకరణలోని సహజత్వం, సమాజం పట్ల ఆయనకున్న బాధ్యత, సాహిత్యం పట్ల ఆయనకున్న అంకితభావం వక్తల ప్రసంగాల్లో ప్రత్యేకంగా ప్రతిధ్వనించాయి. భావసౌందర్యానికి అద్దం పట్టిన గ్రంథ సమీక్షమరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ప్రముఖ పుస్తక సమీక్షకులు తెలుగు ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి "సాహితి మణిపూసలు" గ్రంథంలోని కవితలను లోతుగా పరిశీలిస్తూ, వాటిలోని భావసౌందర్యం, భాషా పటిమ, శిల్ప నైపుణ్యం, సామాజిక స్పృహ, నైతిక విలువలు వంటి అంశాలను సభికుల ముందుంచారు. కవి తన చుట్టూ ఉన్న సమాజాన్ని ఎంత సున్నితంగా పరిశీలించాడో, ఆ అనుభవాలను ఎంత సహజమైన భాషలో కవిత్వంగా మలిచాడో ఆయన విశ్లేషించారు. ఈ సాహిత్య వేడుకను విజయవంతంగా నిర్వహించడంలో కవి, రచయిత దత్తాత్రేయులు నిర్వాహకులుగా విశేష కృషి చేశారు. వారికి తోడుగా కృష్ణయ్య (ప్రధానోపాధ్యాయులు, చిల్కమర్రి), నర్సింహులు (విశ్రాంత ఉపాధ్యాయులు), అంజమ్మ (ఉపాధ్యాయురాలు) సహకరించి కార్యక్రమాన్ని సునాయాసంగా, సమర్థవంతంగా నిర్వహించారు.వారి సమన్వయం, ఆత్మీయత, సాహిత్యం పట్ల ఉన్న అభిమానం కార్యక్రమం విజయవంతం కావడానికి దోహదపడ్డాయి. షాద్‌నగర్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి తరలివచ్చిన కవులు, పండితులు, ఉపాధ్యాయులు, సాహితీప్రియులతో పెన్షనర్ భవన్ ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమం ముగింపులో గ్రంథకర్త కోట్ల దయానందం వారి కుటుంబ సభ్యులతో కలిసి సభకు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ముఖ్య అతిథులు, విశిష్ట అతిథులు, సాహితీవేత్తలు, కవులు, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, సాహితీప్రియులు, నిర్వాహకులు, సహాయకులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రచయిత, గ్రంథ రూపకర్త కోట్ల దయానందం ను పలువురు షాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా అతిథులను మెమంటో, షాలువాలతో సన్మానించిన అనంతరం సాహితీ మణిపూసలు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమం కౌన్సిలర్లు వెంకట్ రామ్ రెడ్డి, సుధీర్, దయానందం కుటుంబ సభ్యులు, అభిమానులు, మిత్రులు పాల్గొన్నారు.









RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## గోపగోని నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా గట్టు రామచంద్రం గౌడ్ జన్మదిన వేడుకలు



మానకొండూర్ ఆగస్టు 10 ప్రతినిధి గోపు మహిపాల్ రెడ్డి : మానకొండూర్ మండల కేంద్రంలో మానకొండూరు నియోజకవర్గం గౌడ సంఘం ఇంచార్జ్ గోపగోని నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో బీ ఆర్ఎస్ నాయకులు, గౌడ సంగం జాతీయ అధ్యక్షులు గట్టు రామచంద్రం గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా



నిర్వహించారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేసిస్వీట్లు పండ్లు పంచిపెట్టారు, రామచంద్రంగౌడ్ నిండు నూరేళు సుఖశాంతులతో ఉండాలని ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా నియోజకవర్గ గౌడ సంఘం ఇన్చార్జి గోపగోని నవీన్ గౌడ్ ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్యాల రాములు గౌడ్ గౌడ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నల్లగొండ తిరుపతి గౌడ్ మొగలి గౌడ్ రాహుల్ గౌడ్ రాంబాబు విజయ్ గౌడ్ రమ్య గౌడ్ తదితర గౌడ సంఘం నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## రూ.22 లక్షల దుర్వినియోగం కలకలం.. బాధ్యత ఎవరిది..?

" నాకు ఎలాంటి సంబంధం లేదు..

సమగ్ర విచారణ జరిపి నిజాలు తేల్చాలి" --- నెల్లిపాక పీఏసీఎస్ అధ్యక్షుడు..

మరోవైపు, సంఘం లావాదేవీల్లో ప్రతి రూపాయి అధ్యక్షుల

అనుమతితోనే జరిగిందని ఆరోపణలు సీఈఓ రామారావు చెబుతున్నాడు..




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ఆగష్టు 10 ప్రతినిధి మరోపక్క పిఏసిఎస్ వైస్ చైర్మన్ మరియు కొందరు సంఘ సభ్యులు ప్రెస్ మీట్ లు పెట్టి రైతుల సొమ్ము రికవరీ చేయాలని పట్టుబడుతున్నారు... అశ్వాపురం –నెల్లిపాక:నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నిధుల దుర్వినియోగం జరిగిందన్న ఆరోపణలు స్థానికంగా తీవ్ర కలకలం రేపుతున్నాయి. సుమారు రూ. 22 లక్షల మేర నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు వెలువడటంతో సంఘం వ్యవహారాలపై రైతుల్లో ఆందోళన నెలకొంది.ఈ వ్యవహారంపై పీఏసీఎస్ అధ్యక్షుడు స్పందిస్తూ.. "ఈ దుర్వినియోగంతో నాకు ఎలాంటి సంబంధం లేదు. సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలి" అని కోరుతున్నట్లు తెలిపారు. మరోవైపు, సంఘం లావాదేవీల్లో ప్రతి రూపాయి అధ్యక్షుల అనుమతితోనే జరిగిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఎవరికి వారు ప్రెస్‌మీట్లు.. రైతుల్లో అయోమయంమరోవైపు పీఏసీఎస్ వైస్ చైర్మన్‌తో పాటు కొందరు సంఘ సభ్యులు కూడా ప్రెస్‌మీట్లు నిర్వహిస్తూ రైతుల సొమ్మును రికవరీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే, ఒకవైపు "నాకు సంబంధం లేదు.. బాధ్యతంతా సీఈఓదే" అనే వాదన వినిపిస్తుండగా.. మరోవైపు "లావాదేవీలు అధ్యక్షుల అనుమతితోనే జరిగాయి" అనే ఆరోపణలు తెరపైకి రావడంతో అసలు బాధ్యత ఎవరిది అన్న ప్రశ్నకు సమాధానం లేకుండా పోతోంది. "నిజం బయటకు రావాలి.. బాధ్యులెవరో తేలాలి" ఈ వ్యవహారంపై ఎవరికి వారు తమ వాదనలను వినిపిస్తూ పత్రికల ముందుకు వస్తుండటంతో నెల్లిపాక సొసైటీ రైతులు మాత్రం అసలు ఏం జరుగుతుందో తెలియక అయోమయంలో ఉన్నారు."సొసైటీ సొమ్ము ఎవరి సొమ్మూ కాదు.. అది రైతుల నమ్మకం. ఆ నమ్మకానికి లెక్క చెప్పాల్సిందే."రైతుల సొమ్ముకు సంబంధించిన వ్యవహారం కావడంతో పూర్తిస్థాయి, పారదర్శక విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని రైతులు కోరుతున్నారు. నిధులు ఎక్కడికి వెళ్లాయి? ఎవరి అనుమతితో లావాదేవీలు జరిగాయి? అక్రమం జరిగితే బాధ్యులెవరు? అనే ప్రశ్నలకు విచారణ ద్వారా స్పష్టత రావాల్సి ఉంది."ప్రెస్‌మీట్లతో నిజం తేలదు.. రికార్డులతోనే నిజం బయటపడుతుంది."ప్రస్తుతం ఈ వ్యవహారం నెల్లిపాకలో చర్చనీయాంశంగా మారింది. ఆరోపణలు, ప్రత్యారోపణల మధ్య సహకార సంఘంలో అసలు కథ ఏమిటన్నది అధికారిక విచారణతోనే తేలాల్సి ఉంది. మరి ముందు ముందు రోజుల్లో ఈ వ్యవహారం ఎలాంటి మలుపులు తిరుగుతుందో.. రైతుల సొమ్ముపై జరుగుతున్న ఈ వివాదానికి తెర ఎప్పుడు పడుతుందో వేచి చూడాల్సిందే.

## దమ్మపేటలో ఘనంగా జైల్ భరో - కేంద్ర ప్రభుత్వ విధానాలపై రాస్తారోకో



అశ్వరావుపేట ఆర్సి / ఆగస్టు 10 :మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలకు నిరసనగా దమ్మపేటమండల కేంద్రంలో జైల్ భరో కార్యక్రమం విజయవంతమైంది.సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో స్థానిక జయలక్ష్మి థియేటర్ సెంటర్ వద్ద రాస్తారోకో నిర్వహించారు.సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు అధ్యక్షతన జరిగిన సభలో ఎస్ కే యం జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ లక్ష్మీనారాయణ, మాస్ లైన్ పందూరు వీరబాబు మాట్లాడారు. కేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, మతోన్మాద విధానాల వల్ల ప్రజా సమస్యలు రోజురోజుకు పెరిగి ప్రజలు భరించలేని పరిస్థితికి చేరుకున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తన విధానాలు మార్చుకోకపోతే కార్మిక, కర్షక, కష్టజీవులు ఐక్యమై మోడీని గద్దె దించడం ఖాయమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు మోరంపూడి శ్రీనివాసరావు, సిఐటియు మండల నాయకులు కవులూరి రామకృష్ణ, శారద, రజని, శ్రీలత, జ్యోతి, సత్యవతి, జయ, విజయలక్ష్మి, రామలక్ష్మి, వజ్రమ్మ, బత్తుల శ్రీను, రైతు సంఘం నాయకులు కేశవరావు, అప్పారావు, పిల్లి నాయుడు, శోభన్ బాబు, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.'

# అశ్వారావుపేటలో కాంగ్రెస్‌కు భారీ షాక్ - పలు కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక

అశ్వరావుపేట ఆర్సి / ఆగస్టు 10 : అశ్వరావుపేట మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. సాధారణంగా ఇతర పార్టీల నుంచి అధికార పార్టీలోకి చేరికలు ఉంటాయి. కానీ అశ్వారావుపేటలో దీనికి పూర్తి భిన్నంగా జరిగింది.అధికార పార్టీని వీడి కావడిగుండ్ల, కాలానికి చెందిన సుమారు పలు కుటుంబాలు అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ



శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోయామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే బాగున్నామని అన్నారు. మళ్లీ కెసిఆర్‌ను ముఖ్యమంత్రిగా, మెచ్చా నాగేశ్వరావును శాసనసభ్యులుగా చేసుకునేందుకు కష్టపడతామని తెలిపారు.మెచ్చా నాగేశ్వరావు మాట్లాడుతూ ఎప్పటికైనా పల్లెలు బాగుండాలంటే గులాబీ జెండానే ఎగరాలని అన్నారు. నమ్మించి మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది అయితే, తెలంగాణ ప్రజలను గుండెల్లో పెట్టుకున్న పార్టీ బిఆర్ఎస్ అని పేర్కొన్నారు. కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణను బంగారంలా తీర్చిదిద్దామని, నేడు కాంగ్రెస్ పరిపాలనలో అభివృద్ధి అటకెక్కిందని విమర్శించారు.



వారు కేవలం సంపాదించుకునే పనిలోనే ఉన్నారని, రెండు సంవత్సరాలు గడుస్తున్నా నియోజకవర్గంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని అన్నారు. తాను శాసనసభ్యులుగా ఉన్న సమయంలో తెచ్చిన పనులను సైతం పూర్తి చేయలేని దుస్థితిలో నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని తెలిపారు.పట్టణాల నుంచి పల్లెల దాకా ఒకటే మాట – మళ్లీ కెసిఆర్ రావాలని అంటున్నారని, ఉదాహరణకు నేడు మారుమూల ప్రాంతంలో ఒకేసారి అధికార పార్టీని కాదని బిఆర్ఎస్ పార్టీలో చేరడమేనని అన్నారు. పార్టీని మరింత బలంగా చేసుకునేందుకు అహర్నిశలు కృషి చేస్తానని, మిగిలిన రెండు సంవత్సరాలు ప్రతి బిఆర్ఎస్ కుటుంబ సభ్యుడిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే భవిష్యత్తులో బుద్ధి చెప్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోమాజీ జడ్పిటిసి జూపల్లి రమణారావు, మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, మోహన్ రెడ్డి, యుఎస్ ప్రకాశ్ రావు, సంక ప్రసాద్, కలపాల బాబురావు, ఉప సర్పంచ్ పాకనాటి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ నారం రాజ్ శేఖర్, సంకుల స్వరూప, శ్రీదేవి, ఏలేటి పార్వతి, కలపాల సురేష్, ఆసిఫ్, ఆరేపల్లి రాంబాబు, చిప్పనపల్లి శ్రీను, ధర్మా, లింగంకుంట కృష్ణ, బుజ్జి బాబు, అలా లింగేశ్వర రావు, ఆకుల శ్రీను, చిన్నంశెట్టి రాంబాబు, వార్డు మెంబర్ సురేష్, నారాయణ, జజ్జూరపు రాంబాబు, దుర్గా రావు, నార్లపాటి వెంకన్న బాబు, నందికొల్ల వెంకన్న బాబు, తుంపాటి రమేష్, నార్లపాటి వెంకటేశ్వరరావు, దిలీప్, అమీర్, నార్లపాటి బన్ను, నార్లపాటి ప్రదీప్, నాగు, ప్రేమ కుమారి తదితరులు పాల్గొన్నారు.





# పత్రికా స్వేచ్ఛని అణిచివేసే ప్రయత్నాలు సహించం.....

- కలం కదిలితే.. అవినీతి,అక్రమాలు జడవాల్సిందే..

- జర్నలిస్టుల గొంతు నొక్కొద్దు

- జర్నలిస్టులను టార్గెట్ చేస్తే ఊరుకునేది లేదు

- మండలంలోని జర్నలిస్టులంతా

ఐక్యంగా నిలబడి పత్రికా స్వేచ్ఛ కోసం పోరాడతాం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా రంగం నాలుగో స్తంభంగా ప్రజల తరపున ప్రశ్నించే కీలక బాధ్యతను నిర్వహిస్తోందని భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఏ) కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛ పరిధిలో పత్రికా స్వేచ్ఛ కి రక్షణ ఉందని అశ్వాపురం మండల జర్నలిస్టులు పేర్కొన్నారు.అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు నిర్వహించే విలేకరుల సమావేశాల్లో వారు వెల్లడించిన అభిప్రాయాలను ప్రజలకు చేరవేయడం జర్నలిస్టుల వృత్తి బాధ్యతలో భాగమన్నారు.విలేకరుల సమావేశంలో ఎవరు ఏం మాట్లాడారో వాస్తవాల ఆధారంగా వార్తగా రాయడమే తప్ప, జర్నలిస్టులు స్వతహాగా ఊహించుకుని వార్తలు సృష్టించరని స్పష్టం చేశారు.వార్తల్లో వాస్తవ దోషం ఉంటే వివరణ ఇవ్వాలి.....

### విలేకరులను ఒత్తిడికి గురి చేయటం సరికాదు...

వార్తలో వాస్తవ దోషం ఉంటే వివరణ ఇవ్వాలి.కానీ వార్త రాసిన జర్నలిస్టుపై ఒత్తిడి తీసుకురావడం సరికాదని అన్నారు.ప్రజా సమస్యలు, అవినీతి, అక్రమాలు, అధికారుల నిర్లక్ష్యం, బాధితుల గోడును వెలుగులోకి తీసుకురావడంలో మీడియా ఎన్నో సందర్భాల్లో కీలక పాత్ర పోషించిందన్నారు.కలం ప్రశ్నించినప్పుడు వ్యవస్థ సమాధానం చెప్పాలి.. కలాన్ని ప్రశ్నించడం ద్వారా సమస్య పరిష్కారం కాదని పేర్కొన్నారు.వార్తలపై అభ్యంతరాల పేరుతో జర్నలిస్టులపై ఫిర్యాదులు చేయడం, ఒత్తిళ్లు తీసుకురావడం పత్రికా స్వేచ్ఛ్యాన్ని హరించే చర్యలుగా భావిస్తున్నామని తెలిపారు.వార్త నచ్చకపోతే ఖండన ఇవ్వడానికి, తమ వాస్తవాలను ప్రజల ముందు ఉంచడానికి ప్రతి ఒక్కరికీ అవకాశం ఉందన్నారు.

### సమస్య వస్తే ఐక్యంగా పోరాడుతాం....

జర్నలిస్టుల గొంతు నొక్కడం కాదు.. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడమే పాలకుల బాధ్యత అని మండలంలోని ఏ జర్నలిస్టు కైనా ఏ సమస్య వచ్చినా ఐక్యంగా పోరాడతామని స్పష్టం చేశారు.ప్రజా ప్రయోజనాల కోసం నిజాలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా తమ వృత్తి ధర్మాన్ని కొనసాగిస్తారని తెలిపారు.ఒక జర్నలిస్టుపై అనవసర ఒత్తిడి వచ్చినా అశ్వాపురం మండలంలోని జర్నలిస్టులంతా ఐక్యంగా నిలబడి పత్రికా స్వేచ్ఛ్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తామని ప్రకటించారు.జర్నలిస్టును ఆపితే ఒక వార్త ఆగవచ్చు కానీ ప్రజల ప్రశ్నలను ఆపలేరు అని స్పష్టం చేశారు.పత్రికా స్వేచ్ఛ నీ గౌరవించడం అంటే కేవలం జర్నలిస్టుల హక్కును గౌరవించడం కాదని, ప్రజలకు నిజం తెలుసుకునే హక్కును గౌరవించడమేనన్నారు.కలం ఆగదు.ప్రశ్న ఆగదు.ప్రజల కోసం పత్రికా స్వరం కూడా ఆగదని అశ్వాపురం మండల వ్యాప్తంగా ఏ జర్నలిస్టు కైనా ఇబ్బందులు తలిపితే మండల వ్యాప్తంగా ఉన్న అన్ని క్లబ్ లోని జర్నలిస్టులు ఐక్యంగా పోరాడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు రాజేందర్ వెలమ, మహేష్ ,చలపతి రావు,కల్లూరు నరసింహారావు, ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.పత్రికా స్వేచ్ఛని అణిచివేసే ప్రయత్నాలు సహించం.....

# జెన్ జీ... యువశక్తి ఎనలేని శక్తి!

## యువతే దేశ భవిష్యత్తు..

## సృజనాత్మకతతో ప్రపంచానికి దిశానిర్దేశం

నేటి యువతే రేపటి భారతం. ఆలోచనలో వేగం.. ఆచరణలో చురుకుదనం.. సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు.. సరికొత్త ఆవిష్కరణలపై ఆసక్తి.. ఇవన్నీ కలగలిసిన తరం జెన్ జీ. అపారమైన యువశక్తి భారత్‌కు ఉన్న అతిపెద్ద బలం. ఈ శక్తిని సక్రమంగా వినియోగించుకోగలిగితే దేశాభివృద్ధి వేగం మరింత పెరగడం ఖాయం. భారత్ ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన దేశాల్లో అగ్రస్థానంలో ఉంది. 15 నుంచి 29 ఏళ్ల మధ్య వయసున్న యువత దేశ జనాభాలో సుమారు 27 శాతం. వీరి సంఖ్య 37.1 కోట్లకు పైగానే ఉంటుందని అంచనా. మరోవైపు 35 ఏళ్లలోపు వయసున్నవారు దేశ జనాభాలో దాదాపు 65-66 శాతం వరకు ఉన్నారు. అంటే భారత్ నేడు యువదేశం. దేశ సగటు వయసు కూడా కేవలం 28-29 ఏళ్ల మధ్యే ఉండటం విశేషం.

### యువతే అభివృద్ధికి చోదకశక్తి...

ఏ దేశానికైనా మానవ వనరులే అత్యంత విలువైన సంపద. ముఖ్యంగా విద్యావంతులైన యువత దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తుంది. విజ్ఞానం, సాంకేతికత, పరిశోధన, పారిశ్రామిక రంగం, సేవలు, వ్యవసాయం.. ఇలా ప్రతి రంగంలోనూ యువత కీలక పాత్ర పోషించగలదు. విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకున్న యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడటమే కాకుండా.. ఉద్యోగాలను సృష్టించే స్థాయికి ఎదగాలి. స్టార్టప్‌లు, నూతన ఆవిష్కరణలు, డిజిటల్ సేవలు, కృత్రిమ మేధ, అంతరిక్ష పరిశోధన వంటి ఆధునిక రంగాల్లో యువత ఇప్పటికే తమ ప్రతిభను చాటుతోంది.

### సంకల్పిస్తే సాధ్యం కానిది లేదు!

యువతలో ఉండే ఉత్సాహం, పట్టుదల, సాహసం, సృజనాత్మకతకు హద్దులు ఉండవు. ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని కోసం నిరంతరం శ్రమిస్తే సాధించలేనిది ఏదీ లేదనే నమ్మకం యువతలో ఉండాలి. అవకాశాలు లేవని నిరాశ చెందడం కంటే.. అవకాశాలను సృష్టించుకోవడమే నేటి తరం లక్ష్యంగా పెట్టుకోవాలి. సమస్యలను చూసి వెనక్కి తగ్గకుండా.. వాటికి పరిష్కారాలు చూపించే తరం ఎదగాలి. వ్యక్తిగత విజయంతో పాటు సమాజానికి, దేశానికి ఉపయోగపడే ఆలోచనా విధానం యువతలో పెంపొందాలి.

### గ్రామీణ యువతే మరో పెద్ద బలం...

భారత్‌లో యువ జనాభాలో గణనీయమైన భాగం గ్రామీణ ప్రాంతాల్లోనే నివసిస్తోంది. సుమారు 64 శాతం మంది యువత గ్రామీణ ప్రాంతాల్లో ఉండగా, దాదాపు 36 శాతం మంది పట్టణ ప్రాంతాల్లో ఉన్నారు. గ్రామీణ యువతకు నాణ్యమైన విద్య, నైపుణ్య శిక్షణ, డిజిటల్ సౌకర్యాలు, ఉపాధి అవకాశాలు అందితే దేశ అభివృద్ధిలో వారి భాగస్వామ్యం మరింత పెరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లోని యువత ప్రతిభకు సరైన వేదిక లభిస్తే.. వ్యవసాయం నుంచి సాంకేతిక రంగం వరకు అనేక కొత్త మార్గాలను చూపించగలరు. గ్రామీణ భారతాన్ని ఆధునిక భారతంగా మార్చడంలో యువశక్తి కీలకంగా మారుతుంది.

### జనాభా ప్రయోజనాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

యువ జనాభా అధికంగా ఉండటం భారత్‌కు ఒక గొప్ప అవకాశమే అయినా.. దాన్ని సద్వినియోగం చేసుకోవడం అత్యంత కీలకం. భవిష్యత్తులో 15-29 ఏళ్ల వయసు గల యువత వాటా క్రమంగా తగ్గుతూ 2036 నాటికి సుమారు 22.7 శాతానికి చేరుతుందని అంచనాలు సూచిస్తున్నాయి. అందువల్ల ప్రస్తుత యువ జనాభాను సమర్థవంతమైన మానవ వనరుగా తీర్చిదిద్దడం అత్యవసరం. నాణ్యమైన విద్య, ఉద్యోగావకాశాలు, నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక శిక్షణ, పరిశోధనలకు ప్రోత్సాహం, క్రీడా సౌకర్యాలు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

### ప్రపంచానికి దిశానిర్దేశం చేసే శక్తి యువతదే!

భారతీయ యువతలో ప్రతిభకు కొదవ లేదు. సరైన అవకాశాలు, మార్గదర్శకత్వం, ప్రోత్సాహం లభిస్తే ప్రపంచవ్యాప్తంగా భారత యువత తమదైన ముద్ర వేయగలదు. ఇప్పటికే అనేక అంతర్జాతీయ సంస్థల్లో భారతీయ యువ నిపుణులు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. విశ్వవ్యాప్తంగా అన్ని రంగాల్లో భారతీయులదే పైచేయిగా నిలుస్తుంది. దేశ యువత ఎంత శక్తిమంతంగా, నైపుణ్యవంతంగా ఎదిగితే అంతగా దేశ ఆర్థిక, సామాజిక, సాంకేతిక శక్తి పెరుగుతుంది. ప్రపంచ వేదికపై భారత ప్రతిష్ఠను మరింత ఇనుమడింపజేసే సామర్థ్యం యువతకు ఉంది.

### బాధ్యతతో యువత ముందడుగు వేయాలి...

యువశక్తి కేవలం ఉత్సాహం, ఆవేశం మాత్రమే కాదు.. అది బాధ్యత కూడా. దేశం పట్ల బాధ్యత, సమాజం పట్ల బాధ్యత, పర్యావరణం పట్ల బాధ్యత, భవిష్యత్ తరాల పట్ల బాధ్యత యువత గుర్తించాలి. మాదకద్రవ్యాలు, హింస, తప్పుడు సమాచార ప్రచారం, సైబర్ మోసాలు, సమయాన్ని వృథా చేసే అలవాట్లకు దూరంగా ఉంటూ విద్య, నైపుణ్యం, ఆరోగ్యం, సృజనాత్మకత వైపు అడుగులు వేయాలి. యువత ఆలోచన మారితే దేశ దిశ మారుతుంది. యువత అడుగు ముందుకు వేస్తే దేశం ముందుకు సాగుతుంది. యువత సంకల్పిస్తే అసాధ్యమనుకున్న లక్ష్యాలూ సుసాధ్యమే.జనాభా పరంగా భారత్‌కు లభించిన ఈ యువశక్తి.. అభివృద్ధి శక్తిగా మారిన రోజే భారతదేశం ప్రపంచ శక్తిగా మరింత బలంగా ఎదుగుతుంది. అందుకే.. "జెన్ జీ.. యువశక్తి ఎనలేని శక్తి.. ఇదే నేటి భారతానికి అసలైన బలం!"-సయ్యదా ఆలియా ఇస్మత్ సీనియర్ పాత్రికేయురాలు సెల్: 8639754985

# దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలకు ఎస్సీ హోదా కల్పించాలి

# 1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వులోని పేరా--3ను రద్దు చేయాలి




కుత్బుల్లాపూర్ ఆగస్టు 10 (లోకల్ గైడ్ ప్రతినిధి)సోమాజిగూడ ప్రెస్ క్లబ్ రౌండ్ టేబుల్ సమావేశంలో దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలకు షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) హోదాను విస్తరించాలని తెలంగాణ దళిత క్రైస్తవుల జాతీయ సమన్వయ కమిటీ ( ఎన్ సీ సి డి టి జి) డిమాండ్ చేసింది. మతం ఆధారంగా ఎస్సీ హోదాలో కొనసాగుతున్న వ్యత్యాసాలను తొలగించి, సామాజికంగా వెనుకబడిన అన్ని వర్గాలకు సమాన రాజ్యాంగ హక్కులు కల్పించాలని కోరింది.ఈ మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎన్‌సీసీడీసీ--తెలంగాణ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలకు ఎస్సీ హోదా కల్పించడంతో పాటు 1950 ఆగస్టు 10నాటి రాజ్యాంగ (షెడ్యూల్డ్ కులాలు) ఉత్తర్వులోని పేరా--3ను రద్దు చేయాలని ప్రధానంగా డిమాండ్ చేశారు.మతంతో సంబంధం లేకుండా ఎస్సీ హక్కులు కల్పించాలిసమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ.. 1950లో అమల్లోకి వచ్చిన రాజ్యాంగ (షెడ్యూల్డ్ కులాలు) ఉత్తర్వు కారణంగా దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలకు ఎస్సీ హక్కులు అందడం లేదని పేర్కొన్నారు. ప్రారంభంలో ఎస్సీ హోదాను హిందూ మతానికి చెందిన దళితులకు మాత్రమే పరిమితం చేశారని, అనంతరం సిక్కులు, బౌద్ధులకు కూడా ఈ హోదాను విస్తరించారని తెలిపారు.అయితే క్రైస్తవులు, ముస్లింలలోని దళితులకు మాత్రం ఈ హక్కులు వర్తించకపోవడం వల్ల మత ప్రాతిపదికన వివక్ష కొనసాగుతోందని నిర్వాహకులు ఆరోపించారు. భారత రాజ్యాంగంలోని లౌకిక, సమానత్వ సూత్రాలకు అనుగుణంగా ఎస్సీ హోదాను మతంతో సంబంధం లేకుండా సామాజిక వెనుకబాటుతనం ఆధారంగా నిర్ణయించాలని వారు కోరారు.సుప్రీంకోర్టులో పిటిషన్1950 నాటి ఉత్తర్వులోని పేరా--3 రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ, దానిని తొలగించాలని కోరుతూ సుప్రీంకోర్టులో సివిల్ రిట్ పిటిషన్ దాఖలైన విషయాన్ని సమావేశంలో ప్రస్తావించారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం నియమించిన జాతీయ మత, భాషా మైనారిటీల కమిషన్ (. ఎన్ సి ఆర్ ఎల్ ఎం) మాజీ ప్రధాన న్యాయమూర్తి రంగనాథ్ మిశ్రా నేతృత్వంలో అధ్యయనం చేసినట్లు తెలిపారు.నిర్వాహకుల వివరాల ప్రకారం.. కమిషన్ 2007 మేలో తన నివేదికను అప్పటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు సమర్పించింది. అనంతరం నివేదికనుపార్లమెంటులోప్రవేశపెట్టినప్పటికీ, దానిపై ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని వారు పేర్కొన్నారు.పేరా--3 తొలగింపునకు సిఫార్సురంగనాథ్ మిశ్రా కమిషన్ నివేదికలో 1950 నాటి రాజ్యాంగ (షెడ్యూల్డ్ కులాలు) ఉత్తర్వులోని పేరా--3ను పూర్తిగా తొలగించాలని సిఫార్సు చేసినట్లు ఎన్‌సీసీడీసీ--తెలంగాణ ప్రతినిధులు తెలిపారు. షెడ్యూల్డ్ కులాల హోదాను మతంతో ముడిపెట్టకుండా, షెడ్యూల్డ్ తెగల మాదిరిగా మత రహితంగా రూపొందించాల్సిన అవసరం ఉందని కమిషన్ అభిప్రాయపడినట్లు పేర్కొన్నారు.ముస్లింలు, క్రైస్తవులు, జైనులు, పార్సీలు తదితర మతాలకు చెందిన సామాజికంగా వెనుకబడిన వర్గాలు కూడా ఈ పరిధిలోకి వచ్చేలా చట్టపరమైన మార్పులు చేయాలని కమిషన్ సూచించినట్లు తెలిపారు.జాతీయ కమిషన్ల సిఫార్సులను అమలు చేయాలిజాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ ( ఎన్ సి ఎస్ సి), జాతీయ మైనారిటీల కమిషన్ కూడా దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలకు ఎస్సీ హోదా కల్పించే అంశంపై సానుకూలంగా స్పందించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.2010 ఏప్రిల్ 22న ఎస్సీ హోదా విస్తరణకు సంబంధించి పేరా--3ను తొలగించాలన్న సిఫార్సును జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ గుర్తించి ఆమోదించిందని తెలిపారు. జాతీయ మైనారిటీల కమిషన్ కూడా ఈ అంశంపై అధ్యయనం చేసి సానుకూల సిఫార్సులు చేసినట్లు వెల్లడించారు.అట్రాసిటీస్ చట్టం పరిధిలో రక్షణ కల్పించాలి2002లో ఏర్పాటు చేసిన రాజ్యాంగ పనితీరు సమీక్షా జాతీయ కమిషన్ ( ఎన్ సి ఆర్ డబ్ల్యు సి ) కూడా షెడ్యూల్డ్ కులాల నుంచి క్రైస్తవ మతంలోకి మారినవారు తమ హిందూ సహచరుల మాదిరిగానే కుల ఆధారిత నేరాలు, అఘాయిత్యాలకు గురయ్యే అవకాశం ఉన్నందున వారికి కూడా ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం, 1989 కింద రక్షణ కల్పించాలని సూచించినట్లు సమావేశంలో ప్రస్తావించారు.అలాగే 2011లో బెంగళూరులో జరిగిన బీజేపీ మైనారిటీ మోర్చా జాతీయ కార్యవర్గ సమావేశంలో దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలకు ఎస్సీ హోదా అంశంపై తీర్మానం చేసిన విషయాన్ని కూడా నాయకులు గుర్తుచేశారు.ప్రధాని మోదీపై ఆశాభావంప్రస్తుతం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ అంశంపై ప్రత్యేక చొరవ తీసుకుని దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలకు న్యాయం చేయాలని ఎన్‌సీసీడీసీ--తెలంగాణ ప్రతినిధులు కోరారు."రంగనాథ్ మిశ్రా కమిషన్ సిఫార్సులను తక్షణమే అమలు చేసి, 1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వులోని పేరా--3ను తొలగించాలి. మతంతో సంబంధం లేకుండా అర్హులైన దళితులకు సమానమైన రాజ్యాంగ హక్కులు కల్పించాలి" అని వారు డిమాండ్ చేశారు.దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సమస్యకు కేంద్ర ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలని, దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలకు సామాజిక న్యాయం, సమాన హక్కులు కల్పించేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.సమావేశంలో ఎం సి సి డి సి--తెలంగాణకు చెందిన ప్రతినిధులు, రెవ. అబ్రహం, విజయ్ మొరోకోర్, శ్రీమతి పోర్షుటాస్, ఎన్‌డీసీడబ్ల్యూ తదితర అనుబంధ సంస్థల ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. దళిత క్రైస్తవులు, దళిత ముస్లింల ఎస్సీ హోదా కోసం సమన్వయంతో ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. విజయ్ మోత్కూరి ఎన్సీడీసీ, మంజు సీఎంబిఎన్ డి సి డబ్ల్యు,రాబర్ట్ సూర్య ప్రకాష్, టి సి సి, ప్రొఫెసర్ ప్రభుదాస్ టిబి ఎస్ సి కమిషన్ హైదరాబాద్ అర్చిబిసెసె,రాజేందర్, తదితరులు పాల్గొని ప్రసంగించారు

# రైతుల సంక్షేమమే ధ్యేయం.. నిష్పక్షపాతంగా పనిచేస్తా



## --- పీఏసీఎస్ చైర్మన్ తుంపల్లి జితేందర్ రెడ్డి

షాద్‌నగర్ నియోజకవర్గం, ఆగస్టు 10 (లోకల్ గైడ్):షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఉమ్మడి కొందుర్గు మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తుంపల్లి జితేందర్ రెడ్డి రైతుల సంక్షేమమే తన ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా లోకల్ గైడ్ నిర్వహించిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన తన భవిష్యత్ కార్యాచరణ, రైతుల పట్ల తనకున్న అనుబంధం, డైరెక్టర్లతో కలిసి పనిచేసే విధానం తదితర అంశాలను వివరించారు.రైతులకు అన్ని విధాలా అండగా ఉంటానని , గతంలో పనిచేసిన అనుభవం నాకు ఉందన్నారు. ఆ అనుభవాన్ని ప్రస్తుత బాధ్యతలో పూర్తిస్థాయిలో వినియోగిస్తానని జితేందర్ రెడ్డి తెలిపారు. రైతులకు అవసరమైన సహకారం అందిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా అండగా నిలుస్తానన్నారు. రైతుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేయడమే తన లక్ష్యమన్నారు.ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకరన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు:తనకు ఈ బాధ్యతను అప్పగించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు జితేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే తనపై ఉంచిన నమ్మకాన్నివమ్ము చేయనన్నారు. తనకు దక్కిన ఈ పదవీ మరింత బాధ్యతను పెంచిందన్నారు. ఆయన ఆశీర్వాదంతో లభించిన ఈ పదవిని సద్వినియోగం చేసుకుని రైతులకు మెరుగైన సేవలు అందిస్తానని పేర్కొన్నారు.

### అనుభవమే తన బలం:

తన వయసు చిన్నదైనా, తనకు ఉన్న అనుభవం మాత్రం పెద్దదని జితేందర్ రెడ్డి తెలిపారు. రైతులతో తనకు ఎంతోకాలంగా అనుబంధం ఉందని, వారి సమస్యలు, అవసరాలను దగ్గరగా తెలుసుకునే అవకాశం తనకు ఉందన్నారు. ఈ అనుభవాన్ని పీఏసీఎస్ అభివృద్ధికి ఉపయోగిస్తానని చెప్పారు.12 మంది డైరెక్టర్లతో సమన్వయంతో ముందుకుపీఏసీఎస్‌కు సంబంధించిన 12 మంది డైరెక్టర్లతో సమన్వయంతో పనిచేస్తానని చైర్మన్ తెలిపారు. అందరినీ కలుపుకుని, సమకాలీన రీతిలో ముందుకు సాగుతూ రైతులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. డైరెక్టర్లందరి సహకారంతో పీఏసీఎస్‌ను మరింత బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.నామినేటెడ్ పదవి కావడంతో మరింత బాధ్యతతో పనిచేస్తానన్నారు. సాధారణంగా ప్రజల నుంచి ఎన్నికైన ప్రతినిధులను ప్రజలు ప్రశ్నిస్తారని, కానీ నామినేటెడ్ పదవిలో ప్రజలతో పాటు ప్రభుత్వం, అధికారులు, ఎమ్మెల్యే కూడా బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆశిస్తారని అన్నారు.

### అందరికీ అందుబాటులో ఉంటా

**రైతులు, ప్రజలు, నాయకులు, అధికారులు అందరితో సమన్వయంతో పనిచేస్తానని ఆయన చెప్పారు. పీఏసీఎస్ పరిధిలోని రైతులకు నిష్పక్షపాతంగా సేవలు అందిస్తానని స్పష్టం చేశారు. ఎలాంటి వివక్షకు తావులేకుండా అందరినీ సమానంగా చూస్తూ ముందుకు సాగుతానన్నారు.చివరగా తనకు శుభాకాంక్షలు తెలిపిన గ్రామ రైతులకు, ప్రజలకు, నాయకులకు జితేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా బాధ్యతాయుతంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.**

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\